

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**అసత్యాలను నమ్మొద్దు**

ఎక్స్ వేదికగా ప్రజలకు చంద్రబాబు పిలుపు

3

**మండవ వెంకటరామయ్య మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం**

3

# ప్రభుత్వ లక్ష్యం.. ఆరోగ్యాంధ్ర

- ప్రతి పేదవాడి ఇంటికీ ఆధునిక వైద్యం చేరాలి
- సంజీవని ప్రాజెక్టుతో హెల్త్ రికార్డుల సేకరణ
- సిజేరియన్ ఆపరేషన్ల నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- సౌకర్యాల్లో అంతర్జాతీయ ప్రమాణాలకంటే మెరుగ్గా ఉన్నాం
- హెల్త్ టెక్-మెడ్ టెక్ సమ్మిళితం చేస్తాం
- యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలులో తొలి రాష్ట్రం ఏపీ
- వైద్యారోగ్యంపై చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2



# ఇంకా.. దిగజారొద్దు!

- మెడికల్ కాలేజీలపై చౌకబారు రాజకీయాలా?
- అసత్య ప్రచారాలతో ఏం సాధిద్దామని?
- పేదలకు మేలు చేయడానికే పీపీపీ విధానం
- గతంకంటే కన్వీనర్ కోటాలో 110 సీట్లు పెంపు
- రెండేళ్లల్లో మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి
- పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదని గ్రహించండి
- ఫేక్ ప్రచారాలను ప్రజలు విశ్వసించరు..
- పరోక్షంగా వైసీపీకి హితవు పలికిన ముఖ్యమంత్రి
- మెడికల్ కాలేజీల నిర్మాణంపై చంద్రబాబు ప్రసంగం
- శాసనసభలో లెక్కలతో వివరించిన ముఖ్యమంత్రి

2



**రాజధానిలో రీజనల్ ఆఫీసులు**

2

## రాష్ట్ర ప్రాజెక్టుల్లోనూ భాగస్వాములుకండి

*- బ్యాంకుల చైర్మన్లు, ఎండీలకు ముఖ్యమంత్రి పిలుపు*

**ఉర్సాకు రూ.1కే భూమి ఇచ్చామని**

# నిరూపిస్తే రాజీనామా!

**- మండలిలో బొత్సకు మంత్రి లోకేష్ సవాల్**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై శాసనమండలిలో అధికార, ప్రతిపక్షాల మధ్య మంగళవారం వాడి వేడి చర్చ నడిచింది. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులు అంశంపై శాసనమండలిలో స్వల్పకాలిక చర్చ నడిచింది. పరిశ్రమలకు విలువైన భూములు ధారాదత్తం చేస్తున్నారంటూ వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ చేసిన దుష్ప్రచారాన్ని మంత్రి లోకేష్ సమర్థంగా తిప్పికొట్టారు. విశాఖలో ఉర్సా కంపెనీకి ఎకరా భూమి 1 రూపాయికి ఇవ్వడమేమిటని బొత్స ప్రశ్నించగా మంత్రి లోకేష్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. విశాఖలో ఉర్సా కంపెనీకి రూపాయికే ఎకరం భూమి కట్టబెట్టారని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. టీసీఎస్, కాగ్నిజెంట్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఒక్కో కంపెనీ 25వేల ఉద్యోగాలు కల్పిస్తుంది. రూ.15వేల కోట్ల ఎకనామిక్ యాక్టివిటీ క్రియేట్ అవుతుంది. ఈ రెండు కంపెనీలకు మాత్రమే ఎకరా రూపాయికి భూములు ఇచ్చాం. ఇక ఏ కంపెనీకి ఇవ్వలేదు. ఉర్సా కంపెనీకి ఎకరా రూపాయికి భూములు ఇచ్చారనటం అవాస్తవం. టీసీఎస్, కాగ్నిజెంట్ కంపెనీలకు భూములు ఇవ్వొచ్చా, ఇవ్వకూడదా అనే విషయంలో బొత్స సత్యనారాయణ స్పష్టత ఇవ్వాలన్నారు. తాము అధికారంలోకి వస్తే కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు కేటాయించిన భూములను రద్దు చేస్తామంటూ వైసీపీ బెదిరిస్తోందని, ఈ విషయం గురించి టీసీఎస్ అడుగుతోందని మంత్రి లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల దీనిపై బొత్స క్లారిటీ ఇవ్వాలన్నారు.

విశాఖ ఉక్కును కాపాడినందుకు..

**కేంద్రానికి శాసనమండలి ధన్యవాదాలు**

- తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం
- ప్రవేశపెట్టిన మంత్రి లోకేష్
- సంపూర్ణ మద్దతు తెలిపిన వైసీపీ

5

**బకాయిలు మీరు పెట్టి.. తప్పుడు మాటలా?**

- వైసీపీ హయాంలోనే రూ.4వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు
- విద్యారంగంపై చర్చకు ప్రభుత్వం సిద్ధం
- వైసీపీ దుష్ప్రచారంపై మండలిలో మంత్రి లోకేష్ కౌంటర్

6

వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ యూనివర్సిటీలో..

**అనుమతులు లేకుండానే అడ్మిషన్లు**

- వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో విద్యార్థులకు ఇబ్బందులు
- కూటమి ప్రభుత్వం వచ్చాక అనుమతులు తెచ్చాం
- మండలిలో మంత్రి లోకేష్

6

**పెట్టుబడుల ఆకర్షణకు**

# మెరుగైన పాలసీలు



- ఇతర రాష్ట్రాలతో పోటీపడే స్థితికి ఏపీ
- ఒక్క కంపెనీ తీసుకురావాలంటే దానివెనుక చాలా కష్టం ఉంటుంది
- కియా రాకతో మారిన అనంతపురం రూపురేఖలు
- 2014-19 మధ్య రాష్ట్రానికి అనేక పరిశ్రమలు
- వైసీపీ ప్రభుత్వంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచింది
- ప్రభుత్వ కొనసాగింపు జరగకపోవడంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి
- కూటమి హయాంలో ఇప్పటికి రూ.10.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు
- పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై మండలిలో స్వల్పకాలిక చర్చలో మంత్రి లోకేష్

4

9,600 ప్రాథమిక పాఠశాలల్లో..

**తరగతికో ఉపాధ్యాయుడు**

- ఇది కూటమి ప్రభుత్వం సాధించిన ఘనత
- ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దసంఖ్య లేదు
- విద్యార్థుల్లో నైతిక విలువల పెంపునకు చాగంటి కోటేశ్వరరావు కృషి
- ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోవడం లేదు, ఆయనకు అభినందనలు
- మండలిలో మంత్రి లోకేష్

6

ఆశావర్కర్లు, అంగన్ వాడీలకూ

**తల్లికి వందనం సాయం**

- కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- సాయం అందిన విద్యార్థులు 66.57 లక్షలు
- మండలిలో మంత్రి లోకేష్

6


**జగన్ పాలనలో శ్రీవారిని దోచుకున్నారు**

- పరకామణి నిందితుడికి అండగా నిలిచారు
- రూ.100 కోట్లు దోచేస్తే రాజీ చేసుకుంటారా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

7

# ఇంకా.. దిగజారొద్దు!

- మెడికల్ కాలేజీలపై చౌకబారు రాజకీయలా?
- అసత్య ప్రచారాలతో ఏం సాధిద్దామని?
- పేదలకు మేలు చేయడానికే పీపీపీ విధానం
- గతంకంటే కన్వీనర్ కోటాలో 110 సీట్లు పెంపు
- రెండేళ్లల్లో మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి
- పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదని గ్రహించండి
- ఫేక్ ప్రచారాలను ప్రజలు విశ్వసించరు..
- పరోక్షంగా వైసీపీకి హితవు పలికిన ముఖ్యమంత్రి
- మెడికల్ కాలేజీల నిర్మాణంపై చంద్రబాబు ప్రసంగం
- శాసనసభలో లెక్కలతో వివరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం రెండేళ్లల్లో పూర్తవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో మంగళవారం వైద్యారోగ్య శాఖపై చర్చ సందర్భంగా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణ అంశాన్ని సీఎం ప్రస్తావించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి సంబంధించిన వాస్తవాలను సభ ముందు ఉంచారు. వైసీపీ అసత్య ప్రచారాలను అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎండగట్టారు. కాలేజీల నిర్మాణం, సీట్ల సంఖ్య, పేదలకు వైద్య సదుపాయాలువంటి అంశాలను లెక్కలతో సహా వివరించారు. పీపీపీ మెడికల్ కాలేజీల నిర్మాణంపై సభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "చరిత్ర తెలియనివారు రాజకీయం కోసం మెడికల్ కాలేజీల నిర్మాణంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరగాలంటే పీపీపీ విధానం అవసరం. 1996లో నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఆరు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఉంది. జిల్లాకో మెడికల్ కాలేజీ ఉండాలనే విధానాన్ని అప్పట్లోనే మేం అమలు చేశాం. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తంగా 38 మెడికల్ కాలేజీలున్నాయి. ప్రభుత్వరంగంలో 18, ప్రైవేట్‌రంగంలో 18, ఎయిమ్స్ మెడికల్ కాలేజీ, గీతమ్స్ యూనివర్శిటీలో మరో మెడికల్ కాలేజీ ఉంది. ఫేక్ న్యూస్ ఫేక్ ప్రచారంతో మెడికల్ కాలేజీలపై ప్రజలను కొందరు మభ్యపెడుతున్నారు" అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మెడికల్ కాలేజీలపై వాస్తవాలివిగో...**

"విభజన జరిగాక.. ఏపీకి మా హయాంలో 1,819 మెడికల్ సీట్లు తెచ్చాం. 2014-19 మధ్యకాలంలో 1,212 సీట్లు వస్తే, 2024-25లో మరో 607 సీట్లు తీసుకొచ్చాం. గత పాలకులు 2019-2024 మధ్యన కేవలం 452 సీట్లు మాత్రమే తేగలిగారు. గత ప్రభుత్వం రూ.8480 కోట్లతో 17 మెడికల్ కాలేజీలను నిర్మిస్తామని చెప్పింది. ఐదేళ్లల్లో వాళ్లు పెట్టిన ఖర్చు కేవలం రూ.1,550 కోట్లు మాత్రమే. ఇది మొత్తం ఖర్చులో 18 శాతం. కూటమి అధికారంలోకి వచ్చాక.. 15 నెలల కాలంలోనే రూ.787 కోట్లు ఖర్చు పెట్టాం. ఇది మొత్తం ఖర్చులో 9 శాతం. 5 ఏళ్లలో 18 శాతం మాత్రమే ఖర్చుచేసిన వాళ్లు... ఏడాదిలోనే 9 శాతం ఖర్చుపెట్టిన మాపై నిందలేస్తున్నారు. గత పాలకుల తరహాలో కాలేజీల నిర్మాణం చేపడితే.. మరో 15 ఏళ్ల సమయం పడుతుంది. అప్పటివరకు కాలేజీలు ప్రారంభించవద్దా..? పేదలకు సేవలు అందించవద్దా..? పార్వతీపురం కాలేజీకి అసలు టెండర్లే పిలవలేదు. కానీ నిర్మించేశామని ప్రచారం చేసుకుంటున్నారు" అని చంద్రబాబు ఆక్షేపించారు.

**కన్వీనర్ కోటా పెంచాం**

"గత ప్రభుత్వ విధానం ప్రకారం కన్వీనర్ కోటాలో ప్రతి కాలేజ్‌లో 64 సీట్లు మాత్రమే ఉంటే... కూటమి ప్రభుత్వం 75 సీట్లు ఇస్తోంది. అంటే గత ప్రభుత్వానికంటే.. ప్రతి కాలేజీలో 11 సీట్లు ఎక్కువగా పేదలకు అందుబాటులోకి తెస్తున్నాం. మొత్తంగా పీపీపీ విధానంలో నిర్మించే 10 కాలేజీల్లో కన్వీనర్ కోటాలో అదనంగా 110 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. మా విధానం వల్ల కన్వీనర్ కోటా సీట్లు పెరిగాయి. ఇదీ పేదలపై కూటమి ప్రభుత్వానికున్న అభిమానం, చిత్తశుద్ధి. వాస్తవాలు ఇలావుంటే కొందరు చౌకబారు రాజకీయాలు చేస్తున్నారు.. దుష్ప్రచారం చేపడుతున్నారు. మేం ఆ స్థాయికి దిగజారలేం. విమర్శలు చేసేవాళ్లు పీపీపీ అంటే ఏంటో తెలుసుకోవాలి. 33ఏళ్ల కాలపరిమితి ముగియగానే ఆ ప్రాజెక్టు ప్రభుత్వానికి తిరిగి వస్తుంది. జేగురుపాడు విద్యుత్ ప్రాజెక్టు కాలపరిమితి ముగిశాక ఇప్పుడు ప్రభుత్వం చేతికి వచ్చేసింది. యూపీ, ఒడిషా, ఝార్ఖండ్ రాష్ట్రాలు పీపీపీ పద్ధతిలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నాయి. ఇవేకాకుండా ఐఐటీ చెన్నై, ఉదయ్‌పూర్, నాగపూర్‌వంటి ప్రతిష్టాత్మక సంస్థలు పీపీపీలోనే కొన్ని ప్రాజెక్టులు చేపట్టాయి. అంతమాత్రాన అవి ప్రైవేటీకరణ కాదు. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా పీపీపీ విధానం ప్రాచుర్యంలోకి వచ్చింది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

**పేదలకు ఉచితంగానే వైద్య సేవలు**

"మెడికల్ కాలేజీల నిర్మాణం పీపీపీ విధానంలో చేపట్టినా... వైద్య సేవలు ఉచితంగానే ఉంటాయి. ఔట్ పేషంట్ విభాగం సేవలు, మందులు, ఇతర ఆరోగ్య సేవలన్నీ ఉచితమే. ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్సలు, పీఎం ఆయుష్మాన్ భారత్ వైద్య సేవలు ఉచితంగానే అందుతాయి. పీపీపీ విధానం వల్ల మౌలిక సదుపాయాలు పెరుగుతాయి. నాణ్యమైన వైద్య సేవలు అందుతాయి. సామర్థ్యం పెరుగుతుంది. దీంతోపాటు ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు ఉంటుంది. ఇలాంటి వాస్తవాలను దాచిపెట్టి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. ప్రజారోగ్యం విషయంలో... వైద్యపరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఓ ప్రణాళిక ప్రకారం కూటమి ప్రభుత్వం వెళ్తోంది. మెడికల్ కాలేజీల విషయంలో కొందరు దుష్ప్రచారం చేస్తూ రచ్చ చేస్తున్నారు. ట్రైబల్ యూనివర్శిటీని సాలూరుకు మార్చినప్పుడు మేమేమీ అభ్యంతరం పెట్టలేదు. అక్కడే ఆ యూనివర్శిటీ నిర్మాణం పూర్తి చేస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### రాజధానిలో రీజనల్ ఆఫీసులు

# రాష్ట్ర ప్రాజెక్టుల్లోనూ భాగస్వాములుకండి

***బ్యాంకుల చైర్మన్లు, ఎండీలకు ముఖ్యమంత్రి పిలుపు***





అమరావతి (చైతన్య రథం): అమరావతిలో రీజనల్ ఆఫీసు ప్రారంభించాలని, అలాగే రాజధానిలో చేపట్టే వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ బ్యాంకుల చైర్మన్లు, ఎండీలను కోరారు. లోక్‌సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సమావేశంలో భాగంగా విజయవాడ వచ్చిన పలు బ్యాంకుల చైర్మన్‌లు, ఎండీలకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో సీఎం హై టీ విందు ఇచ్చారు. రాష్ట్రంలో చేపడుతున్న ప్రాజెక్టులు గురించి వారికి వివరించారు. అమరావతిని అంతర్జాతీయస్థాయి నగరంగా నిర్మిస్తున్నందున విస్తృత అవకాశాలు అందిపుచ్చుకోవాలని కోరారు. ఇప్పటికే వివిధ బ్యాంకులకు రాజధానిలో స్థలాలు కేటాయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. 15 నెలల కాలంలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, కేంద్ర సహకారంతో చేపట్టిన ప్రాజెక్టుల గురించి వారికి తెలిపిన ముఖ్యమంత్రి... పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లు, జాతీయ రహదారులు, క్వాంటం వ్యాలీ తదితర పనుల పురోగతిని వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, ప్రణాళికల గురించి వివరించారు. విద్యుత్, వ్యవసాయం, ఇరిగేషన్, విద్య, వైద్యరంగాల్లో, పౌరసేవల్లో టెక్నాలజీని విస్తృతంగా వినియోగిస్తున్నామన్నారు. సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, పి నారాయణ, ఎంపీ బాలశౌరి, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీనివాసులుశెట్టి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రామ సుబ్రమణ్యన్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎండీ దేవదత్త చంద్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎండీ అశోక్ చంద్ర, ఇండియన్ బ్యాంక్ ఎండీ బినోద్‌కుమార్, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ రజనీష్ కర్నాటక్, కెనరా బ్యాంక్ ఎండీ సత్యనారాయణ రాజు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ సీఎండీ పరమేందర్ చోప్రా, ఐఆర్‌డీఏఐ చైర్‌పర్సన్ అజయ్ సేత్, నేషనల్ ఇన్స్యూరెన్స్ చైర్మన్ రాజేశ్వరీ సింగ్ ముని, ఎల్ఐసీ ఎండీ సత్పాల్ భాను, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ సీఎండీ భూపేష్ సుశీల్ రాహుల్, ఓరియంటల్ ఇన్సూరెన్స్ సీఎండీ సంజయ్ జోషీ, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా ఈడీ సంజయ్ లాల్లా తదితరులు హై టీలో పాల్గొన్నారు.

## నవ్వులు పూయించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం):వైద్యారోగ్యశాఖపై చర్చకు సమాధానమిచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో నవ్వులు పూయించారు. "మనిషి సగటు వయసు 120 ఏళ్లు... కానీ, 40 ఏళ్లలో 120 ఏళ్లకు తినాల్సిన ఆహారాన్ని తినేస్తున్నాం. అది మీక్కూడా వర్తిస్తుంది అధ్యక్షా.." అంటూ ఉపసభాపతి రఘురామకృష్ణను ఉద్దేశించి చంద్రబాబు నవ్వుతూ వ్యాఖ్యానించారు. దీంతో ఎమ్మెల్యేలతోపాటు ఉపసభాపతి సైతం నవ్వులు చిందించారు. అనంతరం చంద్రబాబు ప్రజారోగ్యంపై కీలక ప్రసంగం చేశారు. 'ఆహారమే ఔషధం.. వంటశాలే ఫార్మసీ' అనేది ప్రతిఒక్కరూ పాటించాని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అనారోగ్య కారణాలతో ప్రధాని మోదీ, తాను ఎప్పుడూ సెలవు తీసుకోలేదని గుర్తు చేశారు. అవసరానికి మించి తినడం వల్లే సగం అనారోగ్య సమస్యలు ప్రాప్తిస్తున్నాయని చంద్రబాబు చమత్కరిస్తూనే.. ఆలోచన రేకెత్తించారు.

# ప్రభుత్వ లక్ష్యం.. ఆరోగ్యాంధ్ర

- ప్రతి పేదవాడి ఇంటికీ ఆధునిక వైద్యం చేరాలి
- సంజీవని ప్రాజెక్టుతో హెల్త్ రికార్డుల సేకరణ
- సిజేరియన్ ఆపరేషన్ల నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- సౌకర్యాల్లో అంతర్జాతీయ ప్రమాణాలకంటే మెరుగ్గా ఉన్నాం
- హెల్త్ టెక్-మెడ్ టెక్ సమ్మిళితం చేస్తాం
- యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలులో తొలి రాష్ట్రం ఏపీ
- అసెంబ్లీలో వైద్యారోగ్యపై చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు




అమరావతి (చైతన్య రథం): ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా ప్రభుత్వం సంకల్పం తీసుకుని పని చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం అసెంబ్లీలో వైద్యారోగ్య శాఖపై జరిగిన చర్చలో ఉపన్యసించారు. వైద్యారోగ్య రంగంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో అమలు చేయబోయే కార్యక్రమాలను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వివరించారు. "ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. దీనికి అనుగుణంగా ఆరోగ్యాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించుకున్నాం. ప్రతి అంశంలోనూ జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టు వైద్యసేవలు, ఆ రంగంలో మౌలిక సదుపాయాలుండేలా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో 10,031 విలేజ్ హెల్త్ సెంటర్లు, 1294 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 173 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 54 ఏరియా ఆస్పత్రులు, 9 జిల్లా ఆస్పత్రులు, 17 జీజీహెచ్‌లు, 38 మెడికల్ కాలేజీలు, 2 డెంటల్ కాలేజీలు, 13 నర్సింగ్ కాలేజీలు, 8 నర్సింగ్ స్కూళ్లు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో 1,15,499మంది వైద్యులు, 70,243మంది నర్సులు ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకంటే మెరుగ్గానే ఏపీలో ఆరోగ్య మౌలిక సదుపాయాలు ఉన్నాయి" అని చంద్రబాబు వివరించారు.

### సాధారణ ప్రసవాలకే ఆస్పత్రులు ప్రాధాన్యమివ్వాలి

"ఇటీవల కాలంలో డాక్టర్లు సీజేరియన్ కాన్పులు ఎక్కువగా చేస్తున్నారు. 90శాతం సీజేరియన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయి. ఇది తీవ్రమైన అంశం. నార్మల్ డెలివరి జరిగేలా డాక్టర్లు శ్రద్ధ తీసుకోవాలి. భగవంతుడు ఇచ్చిన శరీరానికి అనవసరంగా ఆపరేషన్లు చేయడం సరికాదు. తేదీలు చెప్పి మరీ సీజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారు. ముహూర్తాలు పెట్టుకుని సీజేరియన్ ఆపరేషన్లు చేసే పరిస్థితి వచ్చింది. సీజేరియన్ ఆపరేషన్లను తగ్గించేలా చూడాలని వైద్యారోగ్య శాఖ మంత్రిని కోరుతున్నాను. ఎన్టీఆర్ వైద్య సేవలో కూడా సీజేరియన్ ఆపరేషన్ల కోసం 4.2 శాతంమేర నిధులు ఖర్చవుతున్నాయి.. ఇది మారాలి. సీజేరియన్ ఆపరేషన్ల విషయంలో ప్రయివేట్ ఆస్పత్రులతో మాట్లాడతాం. అవసరమైతేనే ఆపరేషన్లు చేయాలని చెబుతాం. సీజేరియన్ ఆపరేషన్లల్లో మనం ఒకటోస్థానంలో ఉన్నాం. ఇది బాధాకరం. ఏపీలో గుండె జబ్బులు, డయాబెటిస్, శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. హైపర్ టెన్షన్, షుగర్ వ్యాధి ఉన్నవాళ్ల సంఖ్య 24.52 లక్షలుగా ఉంది. అంటు వ్యాధులు, కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయిస్తున్నాం. రాష్ట్రంలో మొత్తంగా 10 రకాల వ్యాధులు ఎక్కువగా ఉన్నాయి. ఏయే జిల్లాల్లో ఏయే రకమైన వ్యాధులున్నాయో గుర్తించాం. ఆ మేరకు జిల్లాలవారీగా ప్రణాళికలు వేసుకుని... ఆ దిశగా నివారణకు చర్యలు తీసుకుంటాం. దీని నిమిత్తం ఓ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### ఆరోగ్యాంధ్ర సాధనకు సంజీవని ప్రాజెక్ట్

"రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని ట్రాక్ చేసేలా సంజీవని ప్రాజెక్టు మొదలు పెట్టాం. ప్రస్తుతం కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు విజయవంతంగా నడుస్తోంది. త్వరలో చిత్తూరు జిల్లావ్యాప్తంగా.. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 2027నాటికి సంజీవని ప్రాజెక్టును అందుబాటులోకి తెస్తాం. టెక్నాలజీతో ప్రజారోగ్యాన్ని కాపాడేలా బిల్ గేట్స్, టాటా సంస్థలతో కలిసి ఈ ప్రాజెక్టు చేపట్టాం. ఈ పథకంలో హెల్త్ రికార్డులను డిజటలైజ్ చేయడంతో పాటు... టెక్నాలజీతో వైద్యసేవలు అందించేలా చూస్తాం. 41 రకాల టెస్టులను నిర్వహించి.. రియల్ టైంలో పర్యవేక్షిస్తాం. ప్రజలు అనారోగ్యం బారిన పడకముందే వారిలో అవగాహన కల్పిస్తాం. ఆస్పత్రికి వెళ్తే వైద్య చికిత్స కంటే రూమ్ రెంట్లే ఎక్కువగా ఉన్నాయి. అందుకే టెక్నాలజీ ద్వారా అనుసంధానించి.. అవసరమైనప్పుడే ఆస్పత్రికి వెళ్లేలా చూస్తాం. పేదవాడి ఇంటికి ఆధునిక వైద్యం చేరేలా సంజీవని ప్రాజెక్టును రూపొందించాం. దీని కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడతాం. హెల్త్ టెక్నాలజీతో మెడ్ టెక్నాలజీని అనుసంధానిస్తాం. రాబోయే ఐదేళ్లల్లో వైద్యారోగ్య రంగంలో గణనీయమైన మార్పులు చూస్తారు. ఉత్తమ వైద్య విధానాలను రాష్ట్రంలో అమలు చేస్తాం. ప్రతి పౌరుడి ఆరోగ్యాన్ని కాపాడేలా ప్రణాళికలు రూపొందిస్తాం. వైద్య చికిత్సల వ్యయాన్ని తగ్గించడం... ఆరోగ్యపరంగా మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. వైద్యారోగ్య సేవల్లో ప్రజల సంతృప్తే మాకు ముఖ్యం. విశాఖలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం కోసం భూమి ఇస్తాం. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ భవనం పాతదైంది. దాని నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. ప్రతి పౌరుడి ఆరోగ్యం కాపాడాలన్నదే ప్రభుత్వం లక్ష్యం" అని చంద్రబాబు వివరించారు.

### హెల్త్ పాలసీ పరిధిలోకి 1.63 కోట్ల కుటుంబాలు

"యూనివర్శల్ హెల్త్ పాలసీ ఓ విప్లవాత్మకమైన నిర్ణయం. దేశంలో మరే ఇతర రాష్ట్రం ఈ తరహా పాలసీని తీసుకురాలేదు. ఈ తరహా పాలసీ తెచ్చిన తొలి రాష్ట్రంగా ఏపీ నిలిచింది. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ రూ.2.5 లక్షల విలువైన ఆరోగ్య బీమాను ఉచితంగా అందిస్తుంది. పేదలకు రూ.2.5 లక్షలనుంచి రూ.25 లక్షల వరకు అయ్యే వైద్య ఖర్చులను ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ భరిస్తుంది. ఇందులో 3257 వైద్య చికిత్సలు నెట్ వర్క్ ఆస్పత్రుల ద్వారా అందరికీ అందుతాయి. ఆరు గంటల్లోనే ప్రీ-ఆథరైజేషన్ చేస్తాం. చికిత్స అందించేలా చూస్తాం. నిధుల కొరత రాదు. నగదురహిత వైద్య సేవలను అందించేలా యూనివర్శల్ హెల్త్ పాలసీని తెచ్చాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### ఆహారమే ఔషధం... వంటశాలే ఫార్మసి

"ప్రతి ఒక్కరూ జీవన విధానం మార్చుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. నూనె, పంచదార, ఉప్పు వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలి. ఆహారమే ఔషధం, వంటశాలే ఫార్మసీ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రశాంతంగా జీవించడం, 8 గంటలపాటు నిద్రపోవడం అందరికీ తప్పనిసరి. యోగాను అందరూ జీవన విధానంగా అలవర్చుకోవాలి. త్వరలోనే యోగాకు సంబంధించి ఓ యాక్షన్ ప్లాన్ ప్రకటిస్తాం. జంక్ ఫుడ్ తగ్గించుకోవాలి. లైఫ్ స్టైల్ మార్చుకోవాలి. అనారోగ్య కారణాలతో ప్రధాని మోదీ, నేను ఎప్పుడూ సెలవు తీసుకోలేదు" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## మండవ వెంకటరామయ్య మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం



అమరావతి (చైతన్య రథం): నూజివీడు సీడ్స్ లిమిటెడ్ వ్యవస్థాపకులు మండవ వెంకటరామయ్య మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. కొంతకాలంగా అస్వస్థతతో బాధపడుతున్న ఆయన ఏలూరు జిల్లా తుక్కులూరులోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయన కుటుంబీకులకు ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. వెంకటరామయ్య నూజివీడు సీడ్స్‌ను స్థాపించి ప్రయివేటు విత్తనరంగంలో, దేశంలోనే మేటి సంస్థగా నిలిపారని కొనియాడారు. రైతు బలం -దేశ బలం అని వ్యవసాయరంగానికి ఎంతో సేవ చేసిన ఆయన ఆత్మకు శాంతి కలగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు.

## 'సత్య' పనితీరు భేష్

### వైద్యారోగ్య మంత్రికి ముఖ్యమంత్రి ప్రశంస



అమరావతి (చైతన్య రథం): వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ తన శాఖ పనితీరును అద్భుతంగా మెరుగుపర్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా ప్రశంసలు అందించారు. మంగళవారం సాయంత్రం శాసనసభలో వైద్య ఆరోగ్య శాఖపై జరిగిన చర్చకు సమాధానమిచ్చారు. అందులో భాగంగా ఆ శాఖ నిర్వహిస్తోన్న సత్యకుమార్ యాదవ్‌ను ప్రశంసిస్తూ.. వైద్య ఆరోగ్య మంత్రి 'సత్య' బాగా పనిచేస్తున్నారు. చాలా కష్టపడుతున్నారు. తన శాఖను బాగా అవగతం చేసుకున్నారు. ఐయామ్ వెరీ హ్యాపీ" అంటూ ప్రశంసలు కురిపించారు.

## అసత్యాలను నమ్మొద్దు

### - ఎక్స్ వేదికగా ప్రజలకు చంద్రబాబు పిలుపు

అమరావతి (చైతన్య రథం): మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో చేపట్టడంపై వాస్తవాలు అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజలకు వివరించానని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరమంటూ సాగిస్తోన్న అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు. నిజానిజాలు అసెంబ్లీ సాక్షిగా బయటపడతాయనే భయంతోనే వైసీపీ బయట కూర్చుని తప్పుడు ప్రచారంతో బురద జల్లే విధానాన్ని ఎంచుకుంది. ఫేక్ ప్రచారంతో ఎల్లకాలం రాజకీయం చేయలేరు. ప్రజలకు మంచి చేసే విషయంలో ఎక్కడా రాజీ లేదు. వెనకడుగు అంతకంటే ఉండదు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# పెట్టుబడుల ఆకర్షణకు మెరుగైన పాలసీలు

- ఇతర రాష్ట్రాలతో పోటీపడే స్థితికి ఏపీ
- ఒక్క కంపెనీ తీసుకురావాలంటే దానివెనుక చాలా కష్టం ఉంటుంది
- కియా రాకతో మారిన అనంతపురం రూపురేఖలు
- 2014-19 మధ్య రాష్ట్రానికి అనేక పరిశ్రమలు
- వైసీపీ ప్రభుత్వంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచింది
- ప్రభుత్వ కొనసాగింపు జరగకపోవడంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి
- కూటమి హయాంలో ఇప్పటికి రూ.10.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు
- పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై మండలిలో స్వల్పకాలిక చర్చలో మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): పెట్టుబడుల ఆకర్షణ కోసం మెరుగైన పాలసీలతో ఇతర రాష్ట్రాలతో పోటీపడే స్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రస్తుత పరిస్థితిపై శాసనమండలిలో మంగళవారం స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పెట్టుబడుల విషయంలో 2014 నుంచి మనం చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. 2014లో ఏపీ విభజనను ఇక్కడి ప్రజలు కోరుకోలేదు. ఉమ్మడి రాష్ట్రంలో అందరూ 62 ఏళ్లు కష్టపడి, చెమటోడ్చి కలిసికట్టుగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాం. ఇప్పుడు మనది కాకుండా పోతోందనే బాధ, ఆవేదనను ఆరోజు అందరూ వ్యక్తం చేశారు. దానికి కారణం పెట్టుబడులన్నీ అక్కడే ఉన్నాయి, ఐటీ, పరిశ్రమలు అక్కడే ఉన్నాయి, ఎకో సిస్టమ్ ఏర్పడింది. మన పిల్లలు అక్కడే ఉన్నారు, వారి భవిష్యత్ ఏంటని ఆంధ్రులు ఆనాడు బాధపడ్డారు. ఆనాడు ఎన్నికలు జరిగినప్పుడు చంద్రబాబు తిరిగి సీఎం అయితేనే విభజిత ఆంధ్రప్రదేశ్‌ను సరైన దారిలో పెట్టగలగుతారు, పెట్టుబడులను ఆకర్షిస్తారని ప్రజలు ఆలోచించి మంచి మెజార్టీతో టీడీపీ, బీజేపీని గెలిపించి శాసనసభకు పంపారని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

**ఇతర రాష్ట్రాలతో పోటీపడే స్థితికి..**

ఆనాడు మనం ఐటీ, ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించి అద్భుతమైన పాలసీలు తీసుకువచ్చాం. మెరుగైన పాలసీలు తీసుకువచ్చి ఇతర రాష్ట్రాలతో పోటీపడే స్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చాం. ఒక్కొక్క కంపెనీ తీసుకురావాలంటే చాలా కష్టపడాలి. వారి దగ్గరకు వెళ్లి.. ఇక్కడి విధానాలు వివరించి ఒప్పించాలి. ఎందుకంటే ఇప్పుడు అన్ని రాష్ట్రాల మధ్య పోటీ పెరిగింది. ఎవరికి వారు ప్రోత్సాహకాలు ఇస్తున్నారు. మెరుగైన ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తున్నారు. ఎవరి దగ్గరకు వెళ్లినా ఒకే ప్రశ్న అడిగేవారు.. ఆంధ్రప్రదేశ్ కే ఎందుకు రావాలి అని. ఒక్క కంపెనీ తీసుకురావాలంటే దానివెనుక చాలా కష్టం ఉంటుంది. దానికి ఉదాహరణ కియా కంపెనీ. పంటలు కూడా పండని భూముల్లో ఏకంగా కార్లు తయారు చేసే కియా మోటార్స్‌ను తీసుకువచ్చాం. కియా కంపెనీ కోసం ఆనాడు తమిళనాడు మనతో పోటీపడింది. వారిని కాదని కియా మోటార్స్ వచ్చి అనంతపురంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టిందని మంత్రి లోకేష్ వివరించారు.

**కియాతో మారిన అనంతపురం రూపురేఖలు**

వాస్తవంగా చూడాలంటే ఎంవోయూపై కియా సంస్థ సంతకం చేసిన తర్వాత ట్రయల్ ప్రొడక్షన్‌కు 14 నెలల సమయం పట్టింది. 14 నెలల తర్వాత కారు బయటకు వచ్చింది. నీరు, కరెంట్, భూమి ఇచ్చాం కనుకనే పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయి. ఈ రోజు అనంతలో కియా ఫ్యాక్టరీ కాంట్రిబ్యూషన్ గ్లోబల్ ప్రొడక్షన్‌లో 9%. ఇక్కడ తయారుచేసే కార్లు ఇతర దేశాలకు వెళ్లే పరిస్థితిని మనం తీసుకువచ్చాం. చరిత్రలో మనం తీసుకున్న నిర్ణయాలు ఎలాంటి ప్రభావం చూపుతాయి అనేందుకు కియా ఒక ఉదాహరణ. కియాకు ముందు, తర్వాత అనంతపురం పరిస్థితి ఏమిటి అనేది చూడాలి. కియా రాక ముందు అనంతపురం జిల్లా తలసరి ఆదాయం సుమారు 70వేల రూపాయలు. కియా వచ్చిన తర్వాత అది రూ.2.30 లక్షలకు పెరిగింది. ఒక్క పరిశ్రమ మొత్తం జిల్లా రూపురేఖలు ఏ విధంగా మార్చింది అనేందుకు కియా ఒక ఉదాహరణ అని మంత్రి లోకేష్ తెలిపారు.

**వేల కుటుంబాల్లో మార్పు**

నేను అనంతపురంలో యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు కియా పరిశ్రమ ముందు సెల్ఫీ దిగాలని పార్టీ నేతలు సూచించారు. అక్కడికి వెళ్లాలంటే హైవే పైనే వెళ్లాలి. అక్కడ కియా యాన్సిలరీ యూనిట్స్ ఉంటాయి. ఆ రోజు నేను నడుస్తున్నప్పుడు దీప అనే చెల్లెమ్మ వచ్చి నాతో మాట్లాడారు. కియా అనుబంధ పరిశ్రమలో పనిచేస్తూ తాను నెలకు రూ.40వేలు సంపాదిస్తున్నాని ఆనందంతో ఆమె చెప్పారు. ఉద్యోగానికి ముందు ఏం చేసేవారని నేను ప్రశ్నించినప్పుడు ఇల్లు చూసుకుంటూ ఉన్నానని చెప్పారు. ఇప్పుడు ఇల్లు మొత్తం తానే నడిపిస్తున్నానని చెప్పారు. ఒక్క కియా ఫ్యాక్టరీ వల్ల వేల కుటుంబాల్లో మార్పు వచ్చింది అనేందుకు ఇదొక ఉదాహరణగా మంత్రి లోకేష్ తెలిపారు.

**గతంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకువచ్చాం**

టీసీఎల్ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద టీవీ ప్యానల్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ. ఆనాడు చైనాకు వెళ్లి యాజమాన్యంతో మాట్లాడాను. వారిని అక్కడే ఒప్పించి, ప్రోత్సాహకాలు అందిస్తామని చెప్పాను. రేణిగుంట విమానాశ్రయం వద్ద వారికి భూమి కూడా కేటాయించాం. వారు ఈ రోజు కమర్షియల్ ప్రొడక్షన్‌కు వచ్చారు. హెచ్‌సీఎల్ శివనాడార్ పర్సనల్‌గా తీసుకుని ఆంధ్ర రాష్ట్రానికి ఏదైనా చేయాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబుని కలిశారు. హెచ్‌సీఎల్ సంస్థను ఏర్పాటు చేస్తామని చెప్పారు. విజయవాడ గన్నవరం వద్ద ఏర్పాటుచేసిన హెచ్‌సీఎల్ లో ఇప్పుడు దాదాపు 2వేల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ విధంగా డిక్సన్, అపోలో టైర్స్, ఫాక్స్ కాన్, సుజ్లాన్, అశోక్ లేలాండ్, కాండ్యుయెంట్, మొండలిస్, పెప్సికో, ఫ్రాక్లింన్ టెంపుల్టన్, లులూ లాంటి పెద్ద పరిశ్రమలను ఆనాడు తీసుకువచ్చాం. మూడు పెట్టుబడుల సదస్సులను ఆనాడు నిర్వహించాం. అన్ని రంగాల్లో 1703 ఎంవోయూలు కుదుర్చుకున్నాం. రూ.19.7 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 43 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ఆనాడు ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి లోకేష్ వివరించారు.

**వైసీపీ ప్రభుత్వంలో ఆర్థిక ఉగ్రవాదం**

2019లో ప్రభుత్వం మారింది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆనాడు ఆర్థిక ఉగ్రవాదం నడిచింది. ఏకపక్షంగా పీపీఏలను రద్దు చేశారు. దీనివల్ల ఏపీలో ఆర్థిక అనిశ్చితి ఏర్పడింది. ఏపీ భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని ఇన్ఫోసిస్ ఫౌండర్ మోహన్‌దాస్ పాయ్ ఒక స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. మీది ఆర్థిక టెర్రరిజం అని జగన్‌ను ఆయన ప్రశ్నించారు. ఆంధ్రాకు బ్యాడ్ న్యూస్.. జగన్ ఒంటిచేత్తో నాశనం చేస్తున్నాడని కూడా అన్నారు. ఇన్వెస్టర్స్ సెంటిమెంట్ ఎలా వీక్ అయింది అనేందుకు ఇదొక ఉదాహరణ. దీనివల్ల లులూ వెనక్కి పోయింది. దేశంలో ఏపీలో తప్ప ఎక్కడైనా పెట్టుబడులు పెడతామని చెప్పారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అమర్ రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, రిలయన్స్ ఎలక్ట్రానిక్స్, కాండ్యుయెంట్, జాకీ లాంటి సంస్థలు ఏపీని వదిలేసి పక్క రాష్ట్రాలకు తరలిపోయే పరిస్థితి తెచ్చారని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

**అమర్ రాజా కంపెనీని వేధించారు**

అమర్ రాజా కంపెనీ గురించి మాట్లాడితే.. హయ్యస్ట్ ట్యాక్స్ పేయర్ ఇన్ ఏపీ. కార్పొరేట్ ట్యాక్స్ పేయర్లలో హయ్యస్ట్ ట్యాక్స్ పేయర్. వారికి కేటాయించిన భూమిని ఏకపక్షంగా రద్దు చేశారు. తర్వాత ఎక్కడో పొల్యూషన్ జరుగుతోందని చెప్పారు. అది మా ఊరు పక్కన చంద్రగిరి నియోజకవర్గం. ఏనాడు ఒక్కరు కూడా వచ్చి పొల్యూషన్ గురించి ఫిర్యాదు చేయలేదు. కావాలని ఆనాడు పొల్యూషన్ పేరుతో అధికారులను పంపి ఇబ్బంది పెట్టారు. హైకోర్టు కూడా స్టేటస్ కో ఇచ్చింది. ఈ ఒక్క నిర్ణయం వల్ల ఏపీ యువత ఎంత నష్టపోయిందో మనం ఆలోచించాలి. ఇక ఏపీలో తాము పెట్టుబడులు పెట్టబోమని అమర్ రాజా ప్రకటించి తెలంగాణకు వెళ్లింది. ఆనాడు తెలంగాణలో ఉన్న మంత్రి వారికి స్వయంగా రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించారు. దీంతో సుమారు రూ.10వేల కోట్ల పెట్టుబడితో పాటు పదివేల మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థ పక్క రాష్ట్రానికి వెళ్లిపోయింది. పీపీఏలు రద్దు చేసి వైసీపీ పాలకులు అరాచకానికి పాల్పడ్డారు. దీనివల్ల మా విద్యుత్ శాఖ మంత్రికి రూ.10వేల కోట్ల భారం పడింది. న్యాయపరంగా ఇప్పుడు చెల్లించాల్సిన పరిస్థితి. వేరే దారి లేదు. నేను ఎక్కడికి వెళ్లినా పెట్టుబడులు పెట్టాలని ఓవైపు కోరుతుంటే ముందు పీపీఏల సంగతి తేల్చాలని వారు అంటున్నారు. ఆనాడు ఏకపక్షంగా ఎందుకు రద్దు చేశారని ప్రశ్నిస్తున్నారని మంత్రి లోకేష్ తెలిపారు.

**ఫ్రాంక్లిన్ టెంపుల్టన్‌పైనా బురద..**

ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ విషయానికి వస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ మ్యూచువల్ ఫండ్స్‌లో జగన్ రెడ్డి సొంత డబ్బులు కూడా ఇన్వెస్ట్ చేశారు. ఆయన ఎలక్షన్ అఫిడవిట్‌లో కూడా ఈ విషయం ఉంది. వైసీపీ ఎంపీలు మాత్రం పార్లమెంట్‌లో ఆ కంపెనీపై అవినీతి ఆరోపణలు చేశారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో వారి పెట్టుబడులు ఉంటాయి. ఈ ఆరోపణల వల్ల వారు చాలా ఇబ్బంది పడ్డారు. ఛైర్మన్ కావాల్సిన వ్యక్తి ఆరు నెలలు ఇబ్బంది పడ్డారు. ఏపీ రాష్ట్రానికి ఇక రాబోమని వారు చెప్పారని మంత్రి లోకేష్ తెలిపారు.

**రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి**

సింగపూర్ ప్రభుత్వంతో కనీసం మాట్లాడకుండా వైసీపీ పాలకులు ఏకపక్షంగా ఒప్పందాలను రద్దు చేశారు. దీనివల్ల దేశం నష్టపోయింది. మన పరువు పోయింది. సింగపూర్ సివిల్ సర్వెంట్ పైన కేసు పెట్టారు. దీనిని నిరూపించలేకపోయారు. అతని కెరీర్‌ను ఫినిష్ చేశారు. కంపెనీలు తరిమేయడం చాలా తేలిక. ఇలా అనేక కంపెనీలను తరిమివేసి ఇబ్బంది పెట్టారు. ఆనాడు ప్రభుత్వ కొనసాగింపు జరగలేదు కనుకనే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఈ రోజు ఒక్క పరిశ్రమ తీసుకురావాలంటే ఎంత కష్టపడాలో మాకు తెలుసు. నేను యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మోహన అనే మహిళను కలిశాను. ఆమె రోడ్డుపై బజ్జీల కొట్టు నడుపుతోంది. ప్రభుత్వం నుంచి ఏమి ఆశిస్తున్నారని నేను అడిగినప్పుడు.. మద్యానికి బానిసై తన భర్త చనిపోయాడని, తన ఇద్దరు పిల్లలను కష్టపడి చదివిస్తున్నానని, వారికి ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఆమె చెప్పారు. యువతకు భారీ సంఖ్యలో ఉద్యోగాల కల్పించాలని ఆనాడే మేం నిర్ణయించుకున్నాం. అందుకే ఆంధ్ర రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని సూపర్ సిక్స్‌లో తొలి హామీ ఇచ్చామని మంత్రి లోకేష్ తెలిపారు.

**ఇప్పటికి రూ.10.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు**

గత ప్రభుత్వ ఆర్థిక ఉగ్రవాదం వల్లే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు 94శాతం సీట్లు ఇచ్చి కూటమిని గెలిపించారు. 2024 నుంచి పునర్ నిర్మాణ ప్రక్రియ ప్రారంభించాం. 25 వరల్డ్ క్లాస్ పాలసీలు తీసుకువచ్చాం. మేం కష్టపడి ఇప్పటికి రూ.10.4 లక్షల కోట్ల పెట్టుబడులకు 340 ఎంవోయూలు కుదుర్చుకున్నాం. మరో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు పైప్ లైన్‌లో ఉన్నాయి. ఇదంతా కేవలం గడిచిన 17 నెలల్లో మేం సాధించింది. ఆంధ్ర రాష్ట్రానికి తిరిగి రావాలంటే మీ వద్ద ఏం ఉందని అడుగుతున్నారు. ఇందుకు మూడు కారణాలు చెబుతున్నాను. మాకు ప్రూవెన్ ట్రాక్ రికార్డ్ ఉన్న నాయకుడు ఉన్నారు.. ఆంధ్ర, తెలంగాణను అభివృద్ధి చేసిన వ్యక్తి ఉన్నారు.. ఆనాడు హైదరాబాద్‌ను మేం అభివృద్ధి చేశాం. పరిశ్రమలు తీసుకువచ్చాం.. మాకు ట్రాక్ రికార్డ్ ఉందని చెప్పాం. అలాంటి అద్భుతమైన నాయకుడు ఉన్నారని చెప్పాం. రెండోది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఒక ప్రపోజల్ వస్తే మూడు రోజుల్లో క్లియర్ చేస్తున్నాం. ఇందుకు చాలా గర్వంగా ఉంది. ఏ ఒక్క కంపెనీ పక్క రాష్ట్రానికి వెళ్లకూడదనేలా పనిచేస్తున్నాం. మేం అందరం వాట్సాప్ గ్రూప్ పెట్టుకుని చర్చించుకుంటున్నాం. ఒక్కొక్క కంపెనీని సీరియస్‌గా తీసుకుంటున్నాం. మూడోది స్టేట్ విత్ స్టార్టప్ మెంటాలిటీ. మాది కొత్త రాష్ట్రం, కసి ఉంది, ఆకలి ఉంది, పెట్టుబడులు తీసుకురావాలని ఉంది..

తరువాయి 5లో..

## విశాఖ ఉక్కును కాపాడినందుకు..

# కేంద్రానికి శాసనమండలి ధన్యవాదాలు

- తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం
- ప్రవేశపెట్టిన మంత్రి లోకేష్
- సంపూర్ణ మద్దతు తెలిపిన వైసీపీ




అమరావతి (చైతన్యరథం): అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్వాదాలతో వాడివేడిగా సాగుతున్న శాసనమండలి సమావేశాల్లో మంగళవారం సంచలన పరిణామం చోటుచేసుకుంది. ప్రభుత్వ తీర్మానానికి వైసీపీ సంపూర్ణ మద్దతు పలికింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడినందుకు ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి కుమార స్వామిని అభినందించడంతో పాటు కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని సభ్యులను కోరారు. అయితే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వేగంగా అడుగులు పడుతున్నాయంటూ వైసీపీ సభ్యులు సభను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని, ఈ విషయం వందసార్లు చెప్పామని, అయినా వైసీపీ సభ్యులకు స్పష్టత లేదని నిలదీశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని వారే చెప్పి.. మళ్లీ సభను వారే తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని దాదాపు 80శాతానికి తీసుకువచ్చాం. స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు ఐదేళ్ల పాలనలో వైసీపీ చేసిందేమీ లేదు. వైసీపీ హయాంలో ఉత్పత్తి సామర్థ్యం 48శాతానికి పడిపోయింది. రూ.25వేల కోట్ల అప్పులు తేలాయి. మీరా మాట్లాడేది? కేంద్రాన్ని భయపెట్టాలని, మద్దతు ఉపసంహరించాలని అంటున్నారు. దేశ ప్రయోజనాల కోసం మేం ఎన్డీయేకు బేషరతుగా మద్దతు ఇస్తున్నాం. కేంద్రంతో గొడవ పెట్టుకోం, చర్చిస్తాం, మాట్లాడతాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తాను ప్రవేశపెట్టిన తీర్మానానికి వైసీపీ సభ్యులు ఆమోదం తెలుపుతున్నారా, లేదా వ్యతిరేకిస్తున్నారా అని మంత్రి లోకేష్ సూటిగా ప్రశ్నించారు.

### మద్దతు తెలిపిన వైసీపీ

మంత్రి లోకేష్ ప్రవేశపెట్టిన తీర్మానానికి వైసీపీ మద్దతు తెలిపింది. మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ఎవరు ఏ ప్రయత్నం చేసినా వైసీపీ సహకరిస్తుంది. సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు.

### వైసీపీ తీర్మానం అసందర్భంగా ఉంది

స్టీల్ ప్లాంట్‌పై తాము ప్రవేశపెట్టిన తీర్మానం గురించి వైసీపీ పక్షనేత బొత్స సత్యనారాయణ ప్రస్తావించారు. అయితే ఆ తీర్మానం అసందర్భంగా ఉందని, ఇప్పటికే మంత్రి లోకేష్ ఈ విషయంలో తాము ఏం చేస్తున్నామో స్పష్టంగా చెప్పారని అధికారపక్ష సభ్యులు అభిప్రాయపడ్డారు. మంత్రి లోకేష్ కలుగజేసుకుని.. అసలు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదనే లేదు, ఇక ఉపసంహరణ ఎక్కడ? స్టీల్ ప్లాంట్‌ను ఇప్పటికే రివైవ్ చేశాం. వైసీపీ తీసుకువచ్చిన తీర్మానం అసందర్భంగా ఉంది. ఆరు నెలల ముందు అయితే తీర్మానం రిలవెంట్‌గా ఉండేది. ఆరు నెలల ముందు రూపొందించిన కాపీని ఇప్పుడు తీసుకువచ్చారు. అందులో ఉన్నవన్నీ ఇప్పటికే మేం చేసేశామన్నారు. దీనిపై బొత్స స్పందిస్తూ.. తమ తీర్మానాన్ని కూడా ఆమోదించాలని, లేదంటే డివిజన్ కోరాలన్నారు. దీనిపై మంత్రి పయ్యావుల కేశవ్ స్పందిస్తూ.. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై తాము ఏం చేస్తున్నామో ఇప్పటికే మంత్రి లోకేష్ స్పష్టంగా చెప్పారని, వైసీపీ తీర్మానాన్ని ఉపసంహరించుకుంటారా లేదా అనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

# పెట్టుబడుల ఆకర్షణకు మెరుగైన పాలసీలు

4వ పేజీ తరువాయి..

ఏం కావాలన్నా ఇస్తాం.. పెట్టుబడులు పెట్టాలని చెబుతున్నాం. భారీ పరిశ్రమల్లో ఆర్సెల్లర్ మిట్టల్, బీపీసీఎల్, ఎన్టీపీసీ.. ఐటీ, ఎలక్ట్రానిక్స్‌లో టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, ఐబీఎం క్వాంటమ్ వ్యాలీ వంటివి వస్తున్నాయి. రెన్యూవబుల్ ఎనర్జీలో రెన్యూ, టాటా పవర్, ప్రీమియర్ ఎనర్జీ, వారీ వస్తున్నాయి. కేవలం పవర్ ప్రొడక్షన్ మాత్రమే కాకుండా మ్యానుఫ్యాక్చరింగ్ కూడా ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. హాస్పిటాలిటీలో తాజ్, ఐటీసీ మేఫేర్ వంటివి వస్తున్నాయి. ఇప్పటికి 6వేల రూమ్‌లు కట్టేందుకు రావాలని కోరాం. సీఎం చంద్రబాబు 50వేల రూమ్‌లు నిర్మించాలని లక్ష్యం విధించారు. రియల్ ఎస్టేట్ కంపెనీలను కూడా తీసుకువచ్చాం. నేను బెంగుళూరు వెళ్లి బతిమిలాడి తీసుకురావటంతో ఏఎన్ఎస్ఆర్, సత్వా గ్రూప్‌లు వచ్చాయి. పెద్దపెద్ద కంపెనీలు తీసుకువచ్చాం. కర్నూలులో డ్రోన్ సిటీ నిర్మిస్తున్నారు. రిలయన్స్ లార్జెస్ట్ ఫుడ్ పార్క్‌ను కర్నూలుకు తీసుకువచ్చాం. లులూ సంస్థ కూడా ఫుడ్ ప్రాసెస్ రంగంలో మల్లవల్లిలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించినట్లుగా మంత్రి లోకేష్ వివరించారు.

### నవంబర్‌లో ఆర్సెల్లర్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన

కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలో జూమ్ కాల్ ద్వారా ఆర్సెల్లర్ మిట్టల్ అధినేత ఆదిత్య మిట్టల్‌ని సంప్రదించి పెట్టుబడులు పెట్టాలని కోరా. ఆదిత్య మిట్టల్ నా బంధువు కాదనే విషయాన్ని గుర్తుచేస్తున్నా. ఆదిత్య మిట్టల్ ఫైల్‌ను సీఎం చంద్రబాబు స్వయంగా ప్రధాని వద్దకు తీసుకెళ్లి మూడుసార్లు మాట్లాడారు. వచ్చే నవంబర్‌లో అనకాపల్లి జిల్లాలో ఆర్సెల్లర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తాం. 2029 నాటికి ఫస్ట్ కమర్షియల్ ప్రొడక్షన్ కూడా జరగబోతోంది. ఒక్క జూమ్ కాల్‌తో ఇంత భారీ పరిశ్రమను తీసుకురాగలిగాం. గూగుల్ సంస్థ ప్రతినిధులు జులై, 2024లో విశాఖకు వచ్చారు. విషయం బయటకు రాకూడదని నేను విశాఖకు వేరే పనిమీద వెళ్లాను. నోవాటెల్‌లో కలిసి నేనే స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ వారిని తీసుకెళ్లి భూమి చూపించాను. అమెరికా తర్వాత అతిపెద్ద డేటా సెంటర్ ఇక్కడ పెట్టాలని విజ్ఞప్తి చేశాను. పన్ను రాయితీలు గురించి వారు అడిగారు. నేను స్వయంగా కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్‌తో, ఆశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడాను. విషయం ప్రధాని కార్యాలయం వరకు వెళ్లింది. ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉందని కనుకనే.. అవసరమైతే కేంద్ర చట్టాలను కూడా సవరించగలుగుతున్నాం. డేటా సెంటర్‌కు పన్ను రాయితీలను కూడా కేంద్రం ఇచ్చింది. దీనివల్ల విశాఖ డేటాసిటీలో పెద్దఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖర్‌ని సంప్రదించి టాటా పవర్, టీసీఎస్ తీసుకువచ్చాం. పట్టుదలతో, కసితో మేం పనిచేసి పెట్టుబడులు తీసుకువస్తున్నాం. కాగ్నిజెంట్ సంస్థను విశాఖకు తీసుకువచ్చాం. 25వేల మందికి కాగ్నిజెంట్ ఉద్యోగాలను కల్పించనుంది. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ సీబీజీ ప్రాజెక్ట్ తీసుకువచ్చాం. వారు 2.50 లక్షల ఉద్యోగాలు కల్పించనున్నారు. ఎవరి బాధ్యతను వారు నెరవేరుస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అశోక్ లేలాండ్ ప్లాంట్ ను తెరవనీయలేదు. నేను వారిని ఇంటికి పిలిచి మాట్లాడానని మంత్రి లోకేష్ తెలిపారు.

### విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యం

జగన్ మాట్లాడుతూ.. ఐటీ కంపెనీలకు రూపాయికి ఎందుకు భూములు ఇవ్వాలని మాట్లాడుతున్నారు. ప్రిజనరీ, విజనరీకి తేడా ఉంటుంది. టీసీఎస్ విశాఖలోనే ప్రత్యక్షంగా 25వేల ఉద్యోగాలు కల్పిస్తోంది. దీనివల్ల ఏడాదికి రూ.12 వేల కోట్ల నుంచి రూ.15వేల కోట్ల వరకు ఎకనమిక్ యాక్టివిటీ జరుగుతుంది. కాగ్నిజెంట్, గూగుల్.. ఇంకో నెల ఆగితే మరో కంపెనీ వస్తుంది. మా లక్ష్యం విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పన. ఆ కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నాం. అందుకే చంద్రబాబుని విజనరీ అంటారని మంత్రి లోకేష్ అన్నారు.

### డీఎస్సీ అంటే టీడీపీ.. టీడీపీ అంటేనే డీఎస్సీ

డీఎస్సీ అంటే టీడీపీ. టీడీపీ అంటేనే డీఎస్సీ. 90శాతం ఉపాధ్యాయులు తెలుగుదేశంలో నియమితులైన వారే. మెగా డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం. డీఎస్సీపై 106 కేసులు వేశారు. మేం ఎక్కడా బెదరలేదు. మేం సింగపూర్ వెళితే.. ఏపీలో త్వరలో ప్రభుత్వం మారిపోతోందని, పెట్టుబడులు పెట్టవద్దని వైసీపీ నేతలు ఈ-మెయిల్ పెట్టి అడ్డుకోవాలని చూశారు. గడిచిన నాలుగు నెలల్లో ఏపీ జీఎస్టీ గ్రోత్ రేట్ 20శాతం. ఎకనామిక్ యాక్టివిటీ పికప్ అయింది. మూమెంటమ్ స్టార్ట్ అయింది. పెట్టుబడులు వస్తున్నాయి. ఎకనామిక్ ఇంజన్‌ను మేం కష్టపడి రివైజ్ చేశాం. 20శాతంతో మేం ఆనందపడటం లేదు. ఇంకా చేయాలి. 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేయాలనేది మా లక్ష్యం. ఇందుకు 15శాతం వృద్ధిరేటు రావాలి. ఇందుకోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. జీఎస్టీ గ్రోత్ రేట్ లో తమిళనాడు నెం.1 స్థానంలో ఉంది. వారిని చూసి అసూయ పడుతున్నప్పటికీ అధిగమించేందుకు పట్టుదలతో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### గతంలో విశాఖ ఉక్కును కాపాడింది టీడీపీ, బీజేపీ

ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కనుకనే ఇవన్నీ చేయగలగుతున్నాం. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, ఏపీలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో జోడెద్దుల బండిలా ఈ రోజు కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నాం. చాలా అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయి. దీనికో ఉదాహరణ విశాఖ స్టీల్ ప్లాంట్. గతంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడింది టీడీపీ, బీజేపీ. 1998లోనే రూ.1350 కోట్లు కేటాయించి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగకుండా కాపాడుకున్నాం. ఇప్పుడు కూడా దానిని కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. అందరితో చర్చించాం. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కనుకనే ఏపీకి మినహాయింపు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి రూ.11,500 కోట్లు కేటాయించింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగకుండా కాపాడుకుంది టీడీపీ, బీజేపీ, జనసేన. ఈ విషయంలో సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో రాత్రి 12.38 గం.లకు భేటీ అయ్యారు. మా దగ్గర ఫోటో కూడా ఉంది. కావాలంటే మీకు పంపిస్తా. ఆ మీటింగ్ లో ప్రైవేటీకరణ జరగకూడదనే ఉద్దేశంతోనే రివైవల్ ప్యాకేజీ ప్రకటించారు. ప్రైవేటీకరణ జరగకూడదు, ఇది మా ఆంధ్రుల హక్కు అని, కాపాడాలని మేం విజ్ఞప్తి చేస్తే.. ఆ రోజు కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి, నిర్మలా సీతారామన్, ప్రధాని మోదీ.. ముగ్గురు కలిసి విశాఖ ఉక్కుకు పెద్దఎత్తున నిధులు కేటాయించి ఆదుకున్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### కేసుల మాఫీ కోసం ఢిల్లీ గడప తొక్కలేదు

మేం ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా ఆంధ్ర రాష్ట్రం గురించి అడిగామే తప్ప సొంత ప్రయోజనాలు, కేసులు మాఫీ చేయాలని కేంద్ర పెద్దలను అడగలేదు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం కేటాయించిన రూ.11,500 కోట్లలో ఇప్పటికి రూ.9,800 కోట్లు ఆర్ఐఎన్ఎల్ అకౌంట్‌లో డిపాజిట్ చేసిన ఘనత కూడా ఎన్డీయే ప్రభుత్వానిదే. కేవలం మాటలు కాదు.. జీవో ఇచ్చేసి చేతులు దులుపుకోలేదు. డబ్బులు ఇచ్చాం, రివైవ్ కూడా చేశాం. వైసీపీ హయాంలో ఒకే ఒక్క ఫర్నేస్ మాత్రమే నడిచేది. ప్రొడక్షన్ కెపాసిటీ ఆనాడు కేవలం 48శాతం. సుమారు రూ.25వేల కోట్లు అప్పు ఉండేది. ఇప్పుడు మేం మూడు ఫర్నేస్‌లను పనిచేయిస్తున్నాం. దాదాపు 80శాతం కెపాసిటీ యుటిలైజేషన్‌కు తీసుకువచ్చామని మంత్రి లోకేష్ వివరించారు.

### విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగదు

విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో నేను పాల్గొన్నా. చంద్రబాబు, పవనన్న, నేను ఒక్కటే చెప్పాం..విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగదు అని చెప్పాం. ప్రభుత్వ రంగంలోనే కొనసాగుతుందని ఆనాడు మేం హామీ ఇచ్చాం. ఆ హామీకి మూడు పార్టీలు కట్టుబడి ఉన్నాయని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

# బకాయిలు మీరు పెట్టి.. మాపై విమర్శలా

- వైసీపీ హయాంలోనే రూ.4వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు
- విద్యారంగంపై చర్చకు ప్రభుత్వం సిద్ధం
- గతంలో విద్యారంగంపై చర్చ సందర్భంగా వైసీపీ వాకౌట్ చేసిన పరిస్థితి
- వైసీపీ దుష్ప్రచారంపై మండలిలో మంత్రి లోకేష్ కౌంటర్

అమరావతి (చైతన్యరథం): వైసీపీ హయాంలోనే రూ.4వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి.. ఇప్పుడు తమను తప్పుబడుతూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆ పార్టీపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై శాసనమండలిలో మంగళవారం వైసీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టగా.. ఛైర్మన్ తిరస్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. బీఏసీలో ఈ అంశంపై చర్చను ఎందుకు కోరలేదని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వం దిగేనాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు రూ.4వేల కోట్లు బకాయిలు పెట్టారు. కోవిడ్ సమయంలో రూ.644 కోట్లు ఎగ్గొట్టారు. ఆర్టీఎఫ్ కింద 3వేల కోట్లు పెండింగ్ లో పెట్టారు. ఎంటీఎఫ్ కింద 895 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. 2024-25 ఏడాదికి వచ్చేసరికి కూటమి ప్రభుత్వంలో రూ.1,200 కోట్లు విడుదల చేశాం. పెండింగ్ లో ఉన్న రూ.1,400 కోట్లు వచ్చే మూడు నెలల్లో విడుదల చేస్తాం. వైసీపీ హయాంలో రూ.4వేల కోట్లు బకాయిలు పెట్టి ఇప్పుడు ఏ విధంగా మాట్లాడతారని కౌంటర్ ఇచ్చారు. దీనిపై మండలిలో వైసీపీ పక్షనేత బొత్స సత్యనారాయణ చర్చకు పట్టుబట్టగా.. బీఏసీలో ఈ అంశాన్ని ఎందుకు లేవనెత్తలేదని మంత్రి నిలదీశారు. కనీసం ఈ అంశంగ గురించి అడగలేదని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై చర్చకు సిద్ధమని, సభను వైసీపీ సభ్యులు తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ డొల్లతనం బయటపడుతుందనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని బీఏసీలో లేవనెత్తలేదని విమర్శించారు. విద్యారంగంపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. గతంలో విద్యారంగంపై చర్చ సందర్భంగా బొత్స సత్యనారాయణ, ఇతర వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. దీనిపై చర్చకు సిద్ధం. సరైన ఫార్మాట్‌లో రావాలని సూచించారు. బొత్స స్పందిస్తూ.. సభలో పరుషపదాలు వినియోగించరాదని చెప్పారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. పరుషపదాలు ఏం వినియోగించానో చెప్పాలని, ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదన్నారు. బొత్స గారు.. అంటూ తాను సంబోధించానని స్పష్టం చేశారు. అందరినీ తాను గౌరవిస్తానని చెప్పారు.



## ఆశావర్కర్లు, అంగన్ వాడీలకూ తల్లికి వందనం సాయం

- కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- సాయం అందిన విద్యార్థులు 66.57 లక్షలు
- అర్హులందరికీ పథకం అందిస్తాం
- వైసీపీ తీసుకువచ్చిన నిబంధనలనే అమలుచేశాం
- శాసనమండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో తల్లికి వందనం పథకం కింద 66,57,508 మంది విద్యార్థులకు సాయం అందించినట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో తల్లికి వందనం పథకం కింద లబ్ధిపొందిన విద్యార్థుల వివరాలపై శాసనమండలిలో మంగళవారం యల్లారెడ్డిగారి శివరామిరెడ్డి, రాజగొల్ల రమేష్ యాదవ్, బొమ్మి ఇజ్రాయేల్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రత, పాఠశాల నిర్వహణ, విద్య, పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు విద్యార్థులకు ఇవ్వాల్సిన మొత్తం నుంచి తగ్గించిన రూ.2వేలను వినియోగిస్తున్నాం. వైసీపీ సభ్యులు అమ్మఒడి అని మాట్లాడుతున్నారు. అది అమ్మఒడి కాదు.. తల్లికి వందనం. ఎంతమంది విద్యార్థులు తల్లికి వందనం కింద లబ్ధిపొందారో ముందు వైసీపీ సభ్యులు స్పష్టత తెచ్చుకోవాలి. ఒక్కో సభ్యుడు ఒక్కో సంఖ్య చెబుతున్నారు. ఒకటో తరగతి విద్యార్థులకు అపార్ ఐడీ మంజూరు చేసిన తర్వాత తల్లికి వందనం అందజేస్తామని చెప్పాం. ఇంటర్ మొదటి ఏడాదిలో చేరిన తర్వాత పరిశీలించి నిధులు విడుదల చేస్తామని చెప్పాం. ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నాం. సమస్యలు ఏమైనా ఉంటే వాట్సాప్ ద్వారా సంప్రదించాలని చెప్పామని మంత్రి లోకేష్ తెలిపారు.

**వైసీపీ తీసుకువచ్చిన నిబంధనలనే అమలుచేశాం**

తల్లికి వందనం నిబంధనలు విషయానికి వస్తే.. గతంలో వైసీపీ పెట్టిన నిబంధనలనే తాము అమలు చేశాం. 300 యూనిట్లు, ఆప్కాస్ ఉద్యోగుల నిబంధన, భూమి నిబంధనలు పెట్టింది వైసీపీ. అర్హులందరికీ తల్లికి వందనం అందజేశాం. ఎస్సీ విద్యార్థులకు కేంద్రం కూడా నగదు అందజేస్తోంది. రెండింటిని జోడించి నగదు జమచేస్తాం. ఇందుకు కొంత సమయం పడుతుంది. వైసీపీ హయాంలో ఏడాదికి రూ.13వేలు ఇచ్చారు. అది కూడా చివరి ఏడాదిలో రూ.500 తగ్గించారు. వైసీపీ హయాంలో ఇచ్చింది నాలుగేళ్లు మాత్రమే. అర్హులందరికీ తల్లికి వందనం కింద ప్రతి ఏడాది సాయం అందిస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత డిజిటల్ రేషన్ కార్డులు కూడా మంజూరు చేశాం. ఎవరైనా అర్హులు ఉంటే తల్లికి వందనం తప్పకుండా వర్తింపజేస్తాం. ఆశావర్కర్లు, అంగన్ వాడీలకు కూడా తల్లికి వందనం పథకం వర్తింపు విషయాన్ని పరిశీలిస్తున్నాం. కేబినెట్‌లో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాం. పారిశుద్ధ్య కార్మికులకు ఇప్పటికే మినహాయింపు ఇచ్చామని మంత్రి లోకేష్ తెలిపారు.

## 9,600 ప్రాథమిక పాఠశాలల్లో.. తరగతికో ఉపాధ్యాయుడు

- ఇది కూటమి ప్రభుత్వం సాధించిన ఘనత
- ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దసంఖ్య లేదు
- ప్రభుత్వ పాఠశాలల్లో గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్‌ను లక్ష్యంగా పెట్టుకున్నాం
- విద్యార్థుల్లో నైతిక విలువల పెంపునకు చాగంటి కోటేశ్వరరావు కృషి
- ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోవడం లేదు, ఆయనకు అభినందనలు
- శాసనమండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో 9,600 ప్రాథమిక పాఠశాలల్లో తరగతికో ఉపాధ్యాయుడిని నియమించామని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు లేరని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలను ఫీజు నియంత్రణ కమిటీ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోందా అని శాసన మండలిలో మంగళవారం కుడిపూడి సూర్యనారాయణ రావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ.. "రూరాజు=వీజ చట్టాన్ని 2019లో తీసుకువచ్చారన్నారు. ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వన్ క్లాస్- వన్ టీచర్ విధానాన్ని ప్రైమరీ స్కూళ్లలో అమలుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 117 జీవో వల్ల కేవలం 1200 పాఠశాలల్లో వన్ క్లాస్ -వన్ టీచర్ ఉంటే.. కూటమి ప్రభుత్వంలో సుమారు 9,600 ప్రాథమిక పాఠశాలల్లో ఈ విధానాన్ని అమలు చేశాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత సంఖ్యలో చేయలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ను లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకు తగ్గట్లుగా ఉపాధ్యాయులను మోటివేట్ చేస్తున్నాం. లెర్నింగ్ అవుట్ కమ్స్ పై శ్రద్ధ పెడుతున్నాం. విద్యార్థుల్లో నైతిక విలువల పెంపు కోసం చర్యలు చేపట్టాం. ఇందుకోసం చాగంటి కోటేశ్వరరావుని సలహాదారుగా నియమించాం. ఆయన రూపొందించిన పుస్తకాలను ప్రింట్ చేసి విద్యార్థులకు అందిజేస్తున్నాం. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావుని అభినందించాలి. ఆయన ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి తీసుకోవడం లేదు. ఇది నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కనీసం ప్రభుత్వం నుంచి ఫోన్ కూడా తీసుకోలేదు. వాటర్ బాటిల్ కూడా తీసుకోవడం లేదు. నిస్వార్థంగా పని చేస్తూ అద్భుతమైన పుస్తకాలను రూపొందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను తీసుకువస్తాం. న్యాస్ నివేదికను చాలా సీరియస్‌గా తీసుకుంటున్నాం. ప్రైవేటు పాఠశాలల్లో ఎస్సీ, బీసీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పెట్టారని ఎక్కడైనా సమాచారం ఉంటే సభ్యులు వివరాలు అందజేయాలి. ఈ వ్యవహారంపై కఠినంగా వ్యవహరిస్తాం. నాకున్న సమాచారం ప్రకారం ఆ విధంగా ఎక్కడా జరగడం లేదని మంత్రి లోకేష్ చెప్పారు.

## వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ యూనివర్సిటీలో.. అనుమతులు లేకుండానే అడ్మిషన్లు

- వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో విద్యార్థులకు ఇబ్బందులు
- కూటమి ప్రభుత్వం వచ్చాక అనుమతులు తెచ్చాం
- డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్నందునే గత ప్రభుత్వ ఇబ్బందికర నిర్ణయాలను సరిదిద్దగలుగుతున్నాం
- శాసనమండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కాబట్టే గత ప్రభుత్వ ఇబ్బందికర నిర్ణయాలను కూడా తాము సరిదిద్దగలుగుతున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కడప జిల్లాలోని డా.వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి అవసరమైన అన్ని అనుమతులు ఉన్నాయా అని శాసనమండలిలో మంగళవారం సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర, ఆలపాటి రాజేంద్రప్రసాద్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కడప జిల్లాలోని డా.వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి అవసరమైన అన్ని అనుమతులను, ఆమోదాలు 06.08.2025 నాటికి తీసుకున్నాం. యూనివర్సిటీలో మొదటి రెండు బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. వారి ఇబ్బందులను 06.08.2025 నాటికి పరిష్కరించాం. కడప జిల్లాలోని డా.వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ యూనివర్సిటీకి 2020-21 ఏడాదిలో ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లు ప్రారంభించారు. బాధిత విద్యార్థులు కమలాపురం పర్యటనలో నన్ను కలిసి వారి ఇబ్బందులు తెలిపారు. తొలి రెండు బ్యాచ్‌లకు ఎలాంటి పర్మిషన్లు తీసుకోకుండా, ఎలాంటి ప్రాసెస్ పాటించకుండా ఏవిధంగా యూనివర్సిటీని ప్రారంభించారో అర్థం కావడం లేదు. విద్యార్థులు నన్ను కలిసిన తర్వాత కేంద్రంతో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యను పరిష్కరించామని మంత్రి లోకేష్ తెలిపారు.

**డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్నందునే..**

ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కాబట్టే గత ప్రభుత్వ ఇబ్బందికర నిర్ణయాలను కూడా మేం సరిదిద్దగలుగుతున్నాం. ఈ రెండు బ్యాచ్‌లకు రావాల్సిన అనుమతులను మేం తీసుకువచ్చాం. ప్రొఫెసర్ల నియామకంలో గత ప్రభుత్వంలో ఆలస్యం జరిగింది. నోటిఫికేషన్ సరిగా ఇవ్వకపోవడంతో ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. న్యాయవివాదాలను పరిష్కరించి పోస్టులను పద్ధతి ప్రకారం భర్తీ చేస్తాం. యూనివర్సిటీ భవన నిర్మాణాలను పూర్తిచేసేందుకు త్వరలోనే కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

# టీడీపీలోకి కురుపాం వైసీపీ నాయకులు

**- టీడీపీ అధ్యక్షుడు పల్లా సమక్షంలో చేరిక**



తాడేపల్లి(చైతన్యరథం): కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సారథ్యంలో వైసీపీ నుంచి కార్యకర్తలు, నాయకులు మంగళవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సమక్షంలో పార్టీలో చేరారు. వారిని సాదరంలో పార్టీలోకి ఆహ్వానించారు. పల్లా మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవాలి. మంచి విత్తనాలు వేస్తే మంచి పంట వస్తుంది.. చెడ్డ విత్తనాలు వేస్తే చెడు పంట వచ్చినట్లుగా మంచి పార్టీ కార్యకర్తలు కూడా మంచిగా తయారవుతారు. ఎన్టీఆర్ సదుద్దేశంతో ఈ పార్టీని పెట్టా రు. స్వలాభాపేక్ష, స్థిరత్వం, పలుకుబడి రావాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండటం సహజం. అయితే ఎన్టీఆర్‌కు ఆరోజే కావలసి నంత డబ్బుండేది.. బయటికి వస్తే మెండుగా పలుకుబడి ఉండేది. అడుగులకు మడుగులొత్తే వారు ఎందరో ఉండేవారు. ఆయన ఫోన్ చేస్తే ఏ పనైనా సునాయాసంగా జరిగేది. ఆయనకు అన్నీ ఉన్నప్పటికీ ఆయన సమాజాన్ని ఉద్ధరించాలనే ధ్యేయంతో పనిచే శారు. సమసమాజ స్థాపన చేయాలనే ఆలోచనతో ముందుకెళ్లారు. ప్రతిఒక్కరికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట ఉండాలన్నదే ఆయన సిద్ధాంతం. ఆయన సిద్ధాంతాలను చంద్రబాబు ముందుకు తీసుకెళుతున్నారు. సిద్ధాంతపరమైన ఆలోచనలతోనే మంచి భవి ష్యత్తు ఉంటుంది. లోకేష్ యువనాయకత్వం మనకెంతగానో తోడ్పడుతోంది. నీతి, నిజాయితీతో కట్టిన పునాదులు ఈ పార్టీకి ఉన్నాయి.

వైసీపీ మూలాల్లోనే అవినీతి ఉంది. ఈ పార్టీ వారికి ధనాపేక్ష ఎక్కువ. వేల కోట్లు ఖర్చు పెట్టి వారి బొమ్మలు వేసుకు న్నారు. అనేక నిధులు దుర్వినియోగం చేశారు. నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలు హరించారు. రాష్ట్రాన్ని నాశనం చేశారు. సిద్ధాంతపరమైన ఆలోచనలు కలిగి ఉంటే వారికి గమ్యం కనిపిస్తుంది. సమ సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలి. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికంతటికి చాటాలి. ప్రతి ఒక్కరికి అవకాశాలు కల్పించాలి. కులమతాలకు అతీతంగా వ్యవహరించాలి. సమానత్వ సిద్ధాంతంతో ముందుకెళ్లాలి. ఇందుకు అనుక్షణం కష్టపడాలి. సిద్ధాంతపరంగా వెళ్లినప్పుడు కొన్ని కష్టాలు ఎదురవ్వక తప్పదు. అయినప్పటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి. తప్పక అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

# స్టాఫ్ నర్సుల భర్తీలో సీహెచ్‌వోలకు వెయిటేజ్

**- గ్రామాల్లో వారి సేవలు సంతృప్తికరం**
**- పీఎఫ్ కోసం కేంద్రానికి లేఖ రాశాం**
**- శాసనసభలో మంత్రి సత్యకుమార్ వెల్లడి**



అమరావతి (చైతన్యరథం): స్టాఫ్ నర్సుల నియమాకాల్లో సీహెచ్‌వో (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు)లకు వెయిటేజ్ ఇస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. శాసనసభలో మంగళవారం సభ్యులు జయనాగేశ్వరరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో 9,640 మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో పనిచేస్తున్నారు. వీరికి నెలకు వేతనం కింద రూ.25 వేలు చెల్లి స్తున్నాం. పనితీరు ప్రాతిపాదికన మరో రూ.15 వేల వరకు ప్రోత్సాహకంగా చెల్లింపులు జరుగుతున్నాయి. మిగిలిన రాష్ట్రా ల్లో కంటే ఏపీలోనే వీరికి చెల్లింపులు ఎక్కువగా జరుగుతున్నా మని మంత్రి వివరించారు. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో మినహా మే, 2025 వరకు ప్రోత్సాహకాల చెల్లింపులు జరిగా యి. గతంలో మాదిరిగా కాకుండా.. తక్కువ వ్యవధిలోనే వీరికి ప్రోత్సాహకాల మొత్తాన్ని అందచేస్తున్నాం. 2024 నుంచి వీరికి ప్రావిడెంట్ ఫండ్ చెల్లిం పునకు వీలుగా అవసరమైన నిధులు కేంద్రం నుంచి రాష్ట్రానికి రావడం లేదు. వీటిని మంజూరు చేయాలని ఈ ఏడాది జూన్ లో కేంద్రానికి లేఖ రాశాం. జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఒప్పంద విధానంలో వనిచేసే వీరి సేవలను క్రమబద్ధీకరించ లన్న నిబంధన ఏదీ లేదు. రాష్ట్ర ప్రభుత్వపరంగా శాశ్వత విధానంలో జరిగే స్టాఫ్‌నర్సుల నియా మకాలప్పుడు సీహెచ్‌వోలకు వెయిటేజ్ ఇస్తాం. గ్రామాల్లో వారు అందించే సేవలు సంతృప్తికరంగానే ఉన్నాయని వివరించారు.

# బ్రాహ్మణుల అభివృద్ధికి పాటుపడతా

**- మేనిఫెస్టోలో పెద్దపీట వేసింది టీడీపీనే**
**- బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్‌ప్రసాద్**
**- కార్పొరేషన్‌కు దేవాదాయ శాఖ సహకారం: ఆనం**



మంగళగిరి(చైతన్యరథం): గతంలో ఎన్నడూ లేని విధంగా బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తామని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కలపరుపు బుచ్చి రామ్‌ప్రసాద్ తెలిపారు. గొల్లపూడిలోని బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌లో మంగళవారం దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో చైర్మ న్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని, తమ ప్రభుత్వంలో తిరిగి అన్ని పథకాలతో పునరుద్ధరిస్తామని తెలిపారు. గతంలో ఎవరూ బ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకున్న వారు లేరని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాహ్మణు ల సంక్షేమం కోసం దేశంలోనే మొదటిసారిగా బ్రాహ్మణుల సంక్షేమాన్ని మేనిఫెస్టోలో పెట్టారని తెలిపారు. దేశంలోనే మొద టిసారిగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్య మంత్రికే దక్కుతుందని అన్నారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానన్నారు. దేవాలయాల్లో ఆగమ శాస్త్రం ప్రకారం కమిటీలు వేశామని అన్నారు. హిందువుల దేవాలయాలపై జరుగుతున్న దాడులపై కూడా కమిటీ వేయా లని చూస్తున్నామన్నారు. వెనుకబడిన తరగతుల కాలనీల్లో 1,000 హిందూ దేవాలయాలు కట్టించాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశించారని..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

**దేవాదాయ శాఖ సహకారం: ఆనం**

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీర్వాదంతో బుచ్చి రామ్ ప్రసాద్ చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు దేవాదాయ శాఖ సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం బ్రాహ్మణులకు చేయూత అందిస్తున్నదని, దేవాల యాల పాలకవర్గంలో బ్రాహ్మణులకు డైరెక్టర్‌లుగా అవకాశం కల్పించేందుకు నిబంధనలు కూడా మార్చామని తెలిపారు. వేద పండితుల ఆర్థిక ఇబ్బందులను గమనించి రాష్ట్ర ప్రభుత్వం రూ. 3 వేల నుంచి రూ.6 వేలకు సంభావనను అందించామన్నారు. అర్చక వృత్తిలో ఉన్న బ్రాహ్మణులకు గౌరవ వేతనం రూ.10 వేల నుంచి 15 వేలకు పెంచి అందిస్తున్నాం. ధూప దీప నైవేద్యం పథకం కింద రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకూ దేవాల యాలకు అందిస్తున్నాం. ఈ పథకం కింద గతంలో కన్నా కొత్తగా 380 ఆలయాలు నిర్మించేందుకు మంజూరు చేశా మని తెలిపారు. దేవాలయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు చిత్త శుద్ధి ఉందన్నారు. దేవాలయాల అభివృద్ధికి, నిర్వహణకు అవసరమైన నిధులు అవసరమైతే కేటాయించడా నికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. చైర్మన్‌ను అభినం దించిన వారిలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, ఏపీఎన్ఆర్ఐ చైర్మన్ వేమూరి రవి, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఎండీ ఎం.చిన్న బాబు, సీఈవో నాగసాయి, సీనియర్ మేనేజర్ హెచ్.ఆర్.ఎల్. శ్రీనివాస్, తదితర సిబ్బంది ఉన్నారు.

# జగన్ పాలనలో శ్రీవారిని దోచుకున్నారు

- పరకామణి నిందితుడికి అండగా నిలిచారు
- రూ.100 కోట్లు దోచేస్తే రాజీ చేసుకుంటారా?
- బోర్డు తీర్మానమా..భూమన వ్యక్తిగత నిర్ణయమా?
- కారకులపై హైకోర్టు విచారణ జరిపించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



మంగళగిరి (చైతన్యరథం): ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో అరాచక పాలన కొనసాగిందని పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడు తూ క్రైస్తవ మతానికి వాటికన్ సిటీ ఎంత ముఖ్యమో, హిందూ మతానికి తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం అంత ముఖ్యమ ని పేర్కొన్నారు. అలాంటి దేవస్థానంలో జగన్ ముఖ్యమంత్రి హయాంలో జరిగిన దోపిడీ దొంగలు ఊళ్లు పంచుకున్నంత దారు ణంగా ఉంది. అలాంటి పవిత్రమైన పుణ్యక్షేత్రాన్ని జగన్ ప్రభుత్వం దొంగల దోపిడీకి అడ్డాగా మార్చిందని విమర్శించారు. 2023లో పరాకామణిలో హుండీ లెక్కింపు సమయంలో పెద్ద జీఎం గారి మఠానికి చెందిన రవికుమార్ అనే వ్యక్తి సుమారు రూ.100 కోట్ల విలువైన డాలర్లు, బంగారం, నగదు దొంగలించాడు. ఈ విష యం బయటకు వచ్చిన తరువాత అప్పటి టీటీడీ ఈవో ధర్మారెడ్డి, చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఐపీసీ 381 కింద కేసు నమోదు చేసి సీఐ జగన్మోహన్ దర్యాప్తు చేశారు. అయితే ఈ దర్యాప్తు సరిగా చేయలేదని ఆరోపిం చారు. రవికుమార్ అరెస్టు అయిన తర్వాత అతని పేరు మీద, అతని భార్య పేరు మీద ఉన్న రూ.14 కోట్ల విలువైన ఆస్తులను (మార్కెట్ విలువ రూ.100 కోట్లకు పైగా ఉంటుందని అంచనా) టీటీడీకి రిజిస్టర్ చేయించారు. అయితే క్రైం ప్రాపర్టీని కోర్టు అను మతి లేకుండా రిజిస్టర్ చేయడం చట్ట విరుద్ధమని ఆయన ప్రశ్నిం చారు. ఈ కేసులో అత్యంత వేగంగా కేవలం నాలుగు నెలల్లోనే సెప్టెంబర్ 23, 2023న టీటీడీ బోర్డు నిందితుడు రవికుమార్‌తో లోక్ అదాలత్‌లో రాజీ పడటంతో కేసు కొట్టివేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ నిలదీశారు.

**లోక్ అదాలత్‌లో పెట్టమని ఒత్తిడి తెచ్చింది ఎవరు?**

రూ.100 కోట్ల దొంగతనం కేసును లోక్ అదాలత్‌లో ఎలా పెడతారని ఆయన తీవ్రంగా నిలదీశారు. లోక్ అదాలత్‌లో రాజీ పడటానికి టీటీడీ బోర్డు తీర్మానం చేసిందా, లేక అప్పటి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యక్తిగత నిర్ణయమా అని ప్రశ్నించారు. ఒకవేళ బోర్డు తీర్మానం చేస్తే అందరూ నేరస్తులేనని, వ్యక్తిగత నిర్ణయం అయితే భూమనే బాధ్యుడని అన్నారు. ఈ కేసును దర్యాప్తు చేసిన సీఐ, అప్పటి తిరుపతి ఎస్పీ, టీటీడీ విజిలెన్స్ అధికారులు తమ బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. అసలు జగన్‌రెడ్డి హయాంలో పోలీస్ వ్యవస్థ సరి గా పనిచేయలేదని అన్నారు. ఈ కేసును లోక్ అదాలత్‌లో పెట్టమని ఒత్తిడి తెచ్చింది ఎవరు? అప్పటి ముఖ్యమంత్రా.. హోంమంత్రా.. వైవీ సుబ్బారెడ్డా.. లేదా భూమన కరుణాకర్‌రెడ్డా అని నిలదీశారు. ఈ కేసు లోక్ అదాలత్ లో ఎలా తీసుకున్నారనే దానిపై హైకోర్టు చీఫ్ జస్టిస్ దర్యాప్తు చేయించాలని కోరారు. హైకోర్టు కూడా ఈ విషయంపై ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు.

**వారిపై విచారణ జరిపించాలి**

భూమన కరుణాకర్‌రెడ్డి హిందువు కాదని.. ఆయనకు స్వామి వారిపై విశ్వాసం లేదని ఆరోపించా రు. అందుకే రూ.100 కోట్ల దొంగతనంలో నిందితుడికి సహాయం చేయడానికి సిద్ధపడ్డారని పేర్కొన్నారు. మెడ నరుక్కుంటానని భూమన రెచ్చిపోతున్నారు. మీరు మెడ నరుక్కోవద్దు..దానికి సమాధానం చెప్పండని పేర్కొన్నా రు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే చర్యలు తీసుకోవా లని..మంచి అధికారులతో ఒక టీం ఏర్పాటు చేసి దర్యాప్తు జరి పించాలని కోరారు. ఇందులో భాగమైన అప్పటి ఎస్పీ, విజిలెన్స్ ఆఫీసర్, సీఐ, ఈవో ధర్మారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డిలపై విచా రణ జరిపించాలని డిమాండ్ చేశారు. జడ్జిపై ఒత్తిడి తెచ్చిన జడ్జిలు ఎవరు అనేది దానిపై కూడా హైకోర్టు విచారణ జరిపించాలని కోరారు.

# గత ప్రభుత్వంలో 3,116 తప్పుడు కేసులు

- త్వరలో వీటిపై నిర్ణయం తీసుకుంటాం
- కార్యాచరణకు సీఎంతో చర్చిస్తాం
- మండలిలో హోంమంత్రి వంగలపూడి అనిత



అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వంలో పెట్టిన తప్పుడు, అక్రమ కేసులపై శాసనమండలిలో మంగళవారం చర్చ జరిగిం ది. కొణిదెల నాగబాబు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సమాధానమిచ్చారు. గత ప్రభు త్వ కాలంలో అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడితే వందలాది మందిపై కేసులు పెట్టారని, తనపైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడంతో తాను కడప కోర్టుకు హాజరయ్యానని వివరించారు. గత ప్రభుత్వంలా చీకటి జీవోలు తెచ్చే సంస్కృతిని కూటమి ప్రభుత్వం కొనసాగించదని స్పష్టం చేశారు. అన్ని కేసులను లా ప్రకారం పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యమించిన టీచ ర్లపై నమోదైన కేసుల్లో 80 శాతం ఎత్తివేశామని, మిగిలిన కేసుల పరిష్కారానికి కూడా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం 2019 నుంచి 2024 మధ్యకాలంలో మొత్తం 3,116 తప్పుడు కేసులు పెట్టిందని వెల్లడించారు. ఈ కేసుల్లో రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు, సామాజిక మాధ్య మాల్లో ప్రభుత్వంపై అభిప్రాయాలు వ్యక్తం చేసిన సాధారణ ప్రజ లపై కూడా కేసులు పెట్టారని చెప్పారు. కేవలం ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు లేదా ఫార్వార్డ్ చేసినందుకే ప్రజలపై కేసులు పెట్టారు. అమరావతి రైతులు రాజధాని కోసం చేసిన ఉద్యమంలో వందలాది కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. ఈ కేసుల్లో కొన్ని విచారణ దశలో ఉండగా, మరికొన్ని ట్రయల్ పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని కేసులు కోర్టుల పరిధిలో విచారణలో ఉన్నాయని వివరించారు. వీటిపై త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తారని తెలిపారు. పోలీస్ శాఖ, న్యాయ శాఖలతో సమన్వయ సమావేశంలో కేసుల పరిష్కారంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అంతేకాకుండా ఇటీవల సాక్షి పత్రికలో ఎన్డీయే కూటమి సభ్యుల్లో 94 శాతం మం దిపై కేసులున్నాయన్న వార్తలపై స్పందిస్తూ.. మా నాయకులపై కోడి కత్తి కేసులు, గొడ్డలి వేటు కేసులు, తల్లి.. చెల్లెలు పేరుతో పెట్టిన పర్సనల్ కేసులు లేవు. ఇవన్నీ రాజకీయ కేసులే. గత ప్రభు త్వ తప్పుడు విధానాలను ఎత్తిచూపినందుకు మాత్రమే ఈ కేసులు నమోదయ్యాయని స్పష్టం చేశారు.

## మైనార్టీలు, బీసీలను మోసగించింది జగన్‌రెడ్డే

- బడ్జెట్ లేకుండా చేసింది మీ ప్రభుత్వమేగా
- మైనార్టీలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా?
- మండలిలో న్యాయ శాఖ మంత్రి ఫరూక్
- వైసీపీ ఎమ్మెల్సీల ప్రశ్నలకు ఘాటుగా చురకలు
- టీడీపీ హయాంలోనే సంక్షేమ పథకాలు
- ఇమాములు, మౌజన్‌లకు గౌరవ వేతనాలు
- వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు



అమరావతి(చైతన్యరథం): 'మైనారిటీలకు, బీసీలకు బడ్జెట్ లేకుండా చేసిందెవరు? బడ్జెట్ లేకుండా సంక్షేమ కార్యక్రమాల్లో కలిపేసింది జగన్‌రెడ్డి కాదా? బడ్జెట్‌ను నాశనం చేసింది వైసీపీ ప్రభుత్వం కాదా? అంటూ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మం త్రి ఎన్ఎండీ ఫరూక్ శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలకు తన దైన శైలిలో చురకలంటించారు. మంగళవారం జరిగిన శాసన మండలి సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మైనారిటీల కు సంబంధించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు, ఉర్దూ అకాడమీ తదితర అంశాలకు సంబంధించి ప్రశ్నలు లేవనె త్తారు. వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఫరూక్ ఘాటు గా సమాధానం ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో మైనారి టీలకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ చురకలంటించారు. మైనా రిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది టీడీపీ ప్రభుత్వమని, ఎన్టీఆర్, చంద్రబాబులతోనే మైనారిటీల సంక్షేమానికి పునాదులు పడ్డాయని వివరించారు. అప్పటివరకు మైనారిటీలకు ఒక్క రూపా యి ఏమైనా ఉన్నదా? బడ్జెట్ ఏమైనా కేటాయించారా? ఇమా ములు, మౌజన్లకు గౌరవ వేతనాలు ప్రవేశపెట్టిందే చంద్రబాబు.. మీరేమైనా పెట్టారా? అంటూ విరుచుకుపడ్డారు. మైనారిటీ ఫైనా న్స్ కార్పొరేషన్ ద్వారా 2014-19లో 86,332 మందికి రుణ సాయం అందించడం జరిగిందని, 2019-2024 మధ్య ఐదేళ్లలో మైనారిటీ లబ్ధిదారులకు రూపాయి కూడా ఇవ్వలేదని.. ఇది రికా ర్డెడ్..కావాలంటే మీకు పంపిస్తా చూడండి అంటూ వైసీపీ సభ్యుల కు అధికారిక లెక్కల పత్రాలను చూపిస్తూ చురకలాంటించారు. వక్ఫ్ బోర్డును వేయడం జరిగిందని, సెంట్రల్ యాక్ట్ వచ్చినా వక్ఫ్ బోర్డును చంద్రబాబు ధైర్యంగా వేశారని, దేశంలో ఎవరూ వేయ లేదని, వక్ఫ్ బోర్డును స్ట్రీమ్ లైన్ చేసిందే మేము.. ఇమాములు, మౌజన్లు, పాస్టర్లకు గౌరవ వేతనాలు ఇచ్చాం..ఇవన్నీ మేమే చేశాం.. మీరేమైనా చేశారా? వాస్తవాలను గుర్తించాలని హితవు పలికారు. ప్రస్తుత ఏడాదిలో 86 వేలకు పైగా దరఖాస్తులు రుణాల కోసం వచ్చాయని, 19,790 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించడం జరిగిందని, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి అంద రికీ రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

## రూ.5,500 కోట్లతో విద్యుత్ పనులు

- 14 ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణం
- పారిశ్రామిక అవసరాల కోసం కార్యాచరణ
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి (చైతన్యరథం): గృహ, పారిశ్రామిక, వ్యవసాయ అవసరాల భవిష్యత్ డిమాండ్ తీర్చడానికి ట్రాన్స్ కో పరిధిలోని 68 ప్రాంతాల్లో రూ.5,500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ సబ్‌స్టేషన్లకు సంబంధించి ఎమ్మెల్సీలు బీదా రవిచంద్ర యాదవ్, పేరాబత్తుల రాజశేఖర్, బీటీ నాయుడులు అడిగిన ప్రశ్నకు మంగళవారం శాసనమండలిలో మంత్రి సమాధానం చెప్పారు. ట్రాన్స్ కో చేపట్టే వివిధ పనులతో నెట్‌వర్క్ ఓవర్ లోడ్ తగ్గడంతో పాటు లో ఓల్టేజ్ సమస్యలను తగ్గించడానికి అవకాశం ఉందని తెలిపారు.

రాష్ట్రంలో 6 నుంచి 8 శాతం విద్యు త్ వినియోగం పెరుగుతుందన్నారు. పెరుగుతున్న విద్యుత్ విని యోగానికి అనుగుణంగా, భవిష్యత్ అవసరాల కోసం 14 ప్రాంతా ల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణాలను చేపడుతున్నామని స్పష్టం చేశారు. పనులన్నీ పూర్తయితే లో ఓల్టేజ్ సమస్య కూడా తగ్గుతుందని మంత్రి వెల్లడించారు.

### పరిశ్రమలకు పూర్తిస్థాయిలో విద్యుత్

ప్రస్తుతం రాష్ట్రంలో 400 కేవీ సబ్‌స్టేషన్లు 18, 220 కేవీ సబ్ స్టేషన్లు 113తో పాటు 132 కేవీ సబ్‌స్టేషన్లు 244 ఉన్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ డిమాండ్ అందుకోగలుగుతున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ, ఇండస్ట్రియల్ పాలసీలతో రాష్ట్రంలో పెద్దఎత్తున పరిశ్రమలు ఎంఓయూలు చేసుకుంటున్నాయన్నారు. పరిశ్రమల విద్యుత్ విని యోగానికి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ఐటీ, పరిశ్రమలు, విద్యుత్ శాఖ సంయుక్త కార్యాచరణతో పనిచేస్తున్నాయని తెలి పారు. భవిష్యత్ అవసరాల కోసం అవసరమైన చోట సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. 63 ప్రాంతాల్లో 33 కేవీ సబ్‌స్టేష న్ల నిర్మాణం చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు.

### విశాఖలో స్కాడా సెంటర్

విశాఖపట్నం వంటి పట్టణాలలో వర్షాలు పడేప్పుడు, ఇతర సమయాల్లోనూ విద్యుత్ అంతరాయాల సమస్యలను పరిష్కరించ డానికి స్కాడా సెంటర్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. స్కాడా సెంటర్ వేదికగా విశాఖ నగర పరిధిలోని సుమారు 110 సబ్ స్టేషన్ పనితీరు పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. స్కాడా సెం టర్ వేదికగా ఎక్కడ సమస్య ఉందో వెంటనే గుర్తించి పరిష్కారా నికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏ సమస్య అయినా ప్రభుత్వం దృష్టి కి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## క్యాన్సర్‌తో బాధపడుతున్న గురుకుల విద్యార్థిని, తల్లికి వైద్యం

- మంత్రి స్వామి చొరవతో చికిత్స
- కృతజ్ఞతలు తెలిపిన బాధితులు



అమరావతి(చైతన్యరథం): కాన్సర్ బారిన పడిన గురుకుల పాఠశాల విద్యార్థిని, ఆమె తల్లికి ప్రత్యేక చొరవతో వైద్యం అందించి మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మానవత్వం చాటుకున్నారు. కాకినాడ ఎస్.ఎం.నగర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన ఇంటర్ సెకండియర్ విద్యార్థిని మిడియం మంజుల 10 జూలై 2025న కాన్సర్ బారిన పడి ఆస్పత్రిలో చేరింది. విషయం తెలుసుకున్న మంత్రి డోలా బాల వీరాం జనేయస్వామి, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ సెక్రటరీ వి.ప్రసన్న వెంకటేష్ చొరవ తీసుకుని విద్యార్థినిని విశాఖలోని హోమీ బాబా కాన్సర్ ఆస్పత్రిలో చేర్పించి ప్రత్యేక వైద్యం అందించారు. విద్యార్థిని తల్లికి కూడా కాన్సర్ ఉన్నట్టు వైద్యులు గుర్తించటంతో ఆమెకు కూడా మంత్రి ప్రత్యేక చొరవతో వైద్యం అందించారు. చికిత్స అనంతరం పూర్తిగా కోలుకున్న విద్యార్థిని, ఆమె తల్లి వాణి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం వెలగపూడి శాసనసభ లాబీల్లో మంత్రిని కలిసి విద్యార్థిని, ఆమె తల్లి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థిని కాన్సర్ లక్షణాల్ని ప్రాథమిక దశలోనే గుర్తించి ఆస్పత్రిలో చేర్పించిన పాఠశాల సిబ్బందిని, విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్య వేక్షణ చేసిన ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ అధికారులు, డాక్టర్ రాజేష్‌ను అభినందించారు.

## రాష్ట్రంలో ఎయిర్‌క్రాఫ్ట్ ఉత్పత్తి యూనిట్

**- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని కలిసిన సంస్థ ప్రతినిధి**

**- పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలం**



అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ కార్యాలయంలో మంగళవారం పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని మనో ఎయిర్ క్రాఫ్ట్ సర్వీసెస్ ప్రతినిధి విఘ్నేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. 2 సీటర్, 3 సీటర్ ఎయిర్ క్రాఫ్ట్‌ల ఉత్పత్తిలో అనుభవం ఉన్న కోయంబత్తూర్‌కు చెందిన ఈ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేం దుకు ఆసక్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2 సీటర్ , 3 సీటర్ ఎయి ర్ క్రాఫ్ట్‌ల ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు తమ ఆసక్తి తెలిపారు. త్వరలో రాష్ట్రంలో ఎయిర్ క్రాఫ్ట్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు పూర్తి స్థాయి ప్రతిపాదనలతో ముందుకొస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పూర్తి స్థాయి ప్రతిపాదనలతో ముందుకు వస్తే ఆయా సంస్థలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారమందిస్తుందని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాబోయే రోజుల్లో ఏవియేషన్ హబ్‌గా మారుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ సంస్థలు ముందుకు రావడంపై సంతోషం వ్యక్తం చేశారు.

## జానపద కళలకు పూర్వవైభవం

**- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్**

విజయవాడ(చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకా రంతో రాష్ట్రంలో జానపద కళలు, సృజనాత్మకతకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం విజయవాడ బెరం పార్క్‌లోని హాలులో ఏపీ జానపద, సృజనాత్మక అకాడమీ చైర్మన్‌గా వంపూరు గంగులయ్యతో మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. కూటమి ప్రభుత్వం కళారంగానికి పెద్దపీట వేస్తుందని, కవులు, కళాకారులు, రచయితలకు సముచితస్థానం కల్పిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో జానపద కళలకు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. జానపద కళారూపాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. గడచిన ఐదేళ్లలో అనేక కళారూపాలు విస్మరణకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలే న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాను ఏపీకి కేటాయించాలని కోరానని, అందుకు సానుకూల స్పందన వచ్చిందన్నారు. కేంద్ర సహకారంతో కళాకా రుల పెన్షన్ పునరుద్ధరిస్తామన్నారు. గంగులయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా సమర్ధవంతంగా పనిచేస్తానని తెలిపారు. నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ జానపద కళల అభివృద్ధికి గంగులయ్య కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక సృజనాత్మక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషా దేవి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జున రావు, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డప్పల నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, జనసేన అధికార ప్రతినిధి రాయపాటి అరుణ పాల్గొన్నారు.

### త్వరలో రహదారుల అభివృద్ధికి కార్పొరేషన్

# వంతెనల నిర్మాణానికి రూ.1430 కోట్లు

**- 16వ ఆర్థిక సంఘ నిధులతో పనులకు చర్యలు**

**- అసెంబ్లీలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రోడ్లు – వంతెనలకు సంబంధించి సభ్యులు ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, బొలిశెట్టి శ్రీనివాస్, బోడే ప్రసాద్, బండారు సత్యనందరావు, పులపర్తి రామాంజనేయులు, కామినేని శ్రీనివాస్‌లు లేవనెత్తి సమస్యలపై అసెంబ్లీలో రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో వంతెనలు, రోడ్లపై ఎమ్మెల్యేలు ఆందోళన చెందుతున్న అంశం వాస్తవమేనన్న మంత్రి గతంలో టీడీపీ హయాంలో వేసిన రోడ్లు.. తప్ప కొత్తగా వైసీపీ హయాంలో ఆర్ అండ్ బీ రోడ్లు అభివృద్ధి చేయలేదని వివరించారు. వైసీపీ అనుభవరాహిత్యంతో గత ఐదేళ్లుగా వంతెనలు, రోడ్లు మెయింటెనెన్స్ చేయకపోవడంతో నేడు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తమ ప్రభు త్వం అధికారం చేపట్టిన వెంటనే రూ.1080 కోట్లతో ముఖ్య మంత్రి సూచన మేరకు గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాం. ఎన్‌డీబీ కింద గత ప్రభుత్వంలో వారు తీసుకున్న రుణాలు రూ.1980 కోట్లు కట్టలేకపోయారు. దీంతో ప్రతీ ఏడాది వేయాల్సి న దాదాపు 2500 కి.మీ రహదారులను అభివృద్ధి చేసే అవకాశం కోల్పోయాం. నాడు వైసీపీ చేసిన పాపాలు నేడు కూటమి ప్రభు త్వాన్ని వెంటాడుతున్నాయి. సీఎం సూచన మేరకు పాట్ హోల్స్ పూర్తి చేయడం మాత్రమే కాకుండా సింగిల్ లేయర్ల రహదారు లను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. వర్షాకాలం పూర్తయిన తర్వాత మిగిలిన రహదారులను అభివృద్ధి చేస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా 352 వంతెనలు పునర్ నిర్మాణం



కోసం దాదాపు రూ.1430 కోట్లు అవసరం. 16వ ఆర్థిక సంఘం నిధులతో ఆయా వంతెనలను పునర్ నిర్మించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. త్వరలోనే రహదారుల అభివృద్ధికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# వైసీపీ పాలనలో వ్యవస్థలు సర్వనాశనం

**- ఆరోగ్యరంగాన్ని భ్రష్టుపట్టించారని**

**- అసెంబ్లీలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

అమరావతి(చైతన్యరథం): వైసీపీ పాలనలో ఆరోగ్య రంగం పూర్తిగా నాశనం చేశారని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన ఆయన ముఖ్యమైన ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ నుంచి తప్పుకోవడం వైసీపీ పాలన దారుణానికి నిదర్శనమన్నారు. వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ సర్వనాశనమయ్యాయి. వ్యవసాయ శాఖ నుంచి ఇరిగేషన్, రోడ్లు, వైద్యశాఖ వరకు అన్నీ దిగజారాయని మండిపడ్డారు. నెల్లూరులోని అపోలో, కిమ్స్ వంటి కీలక ప్రైవేటు ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ పథకాన్ని వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విసిరివేశాయని ఆయన తెలిపారు. 2014-19లో ఆయా ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ తో భాగస్వామ్యం కొనసాగించగా, జగన్ ప్రభుత్వంలో రీయింబర్స్ మెంట్ బకాయిలు



పెరిగిపోయి ఆసుపత్రులు వెనక్కి తగ్గినట్లు పేర్కొన్నారు. కూటమి పాలనలో సీఎం సహాయనిధి ద్వారా లక్షలాది మందికి సాయం అందించాం. 15 నెలల పాలనలో మా సర్వేపల్లి నియోజకవర్గంలో 370 మందికి పైగా బాధితులకు రూ.4 కోట్ల వరకు సాయం అందించినట్లు తెలిపారు. సర్వేపల్లిలో డయాలసిస్ సెంటర్ అవసరం గురించి మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు చెప్పగానే వెంటనే స్పందించి మంజూరు చేశారని చెప్పారు. పొదలకూరులో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను ఏడు మండలాల ప్రజలు వినియోగిస్తున్నారు. ముత్తుకూరు మండ లంలో కృష్ణపట్నం పోర్టు, పామాయిల్ ఫ్యాక్టరీ, జెన్‌కో, పెన్నా సిమెంట్స్ వంటి సంస్థల్లో 10 వేల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్న నేపథ్యంలో అక్కడి పీహెచ్‌సీని సామాజిక ఆరోగ్య కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు సోమిరెడ్డి వెల్లడించారు. వైద్య కళాశాలలపై అసెంబ్లీలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇచ్చిన సమాధానం విశేషమైనదని, దానికి వైసీపీ తరపు న 11 మంది సభ్యుల్లో ఒక్కరు కూడా సమాధానం ఇవ్వలేకపో యారంటే వైసీపీ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# జగనన్న కాలనీల పేరిట అక్రమాలు

**- తన భూమిని అక్రమంగా తీసుకున్నారు**

**- కోర్టు స్టే ఇచ్చినా బెదిరిస్తున్నారు**

**- తహసీల్దారు, ఎస్ఐ, వీఆర్వోల దందా**

**- గత ప్రభుత్వ నిర్వాకంపై బాధితుడి ఫిర్యాదు**

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఏపీ కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ గండి బాబ్జి, మాజీ ఎమ్మెల్యే, ఏపీ మాదిగ వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి అర్జీలు స్వీకరిం చారు. వైఎస్ఆర్ జిల్లా సిద్దవటం మండలం మాధవరం -1 గ్రామానికి చెందిన వెంకటేష్ సమస్యను వివరిస్తూ సర్వే నెం985లో గతంలో ప్రభుత్వం తమకు భూమి కేటాయించగా గత ప్రభుత్వంలో దానిని జగనన్న కాలనీకి కేటాయించారు. కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చినా ఆ భూమి మీది కాదు అక్కడికి వెళ్లొద్దని బెదిరించారు. గత ప్రభుత్వంలో వీఆర్వో రజినీ, తహసీల్దార్ రమా కుమారి, ఎస్ఐ మధుసూదన్‌రెడ్డిలు తమను బెదిరించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించి స్టేషన్‌లో ఒకరోజు ఉంచి వార్నిం గ్ ఇచ్చి ఇంటికి పంపారు. అలాగే గతంలో కేటాయించిన జగనన్న ఇళ్ల పంపిణీల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయి. వాటిపై విచార ణ జరిపి వీఆర్వో, తహసీల్దార్, ఎస్ఐలపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు.

**డీకే పట్టా అక్రమ రిజిస్ట్రేషన్**



ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామానికి చెందిన సురేఖ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తాత పునుగోటి రామస్వామి పేరున ఉన్న డీకే పట్టా నెం.547లో సర్వే నం.715/2లో ఉన్న 2.82 సెంట్ల భూమిని అక్రమంగా దొంగ రిజిస్ట్రేషన్ చేసి తమ కుటుంబాన్ని న్యాయ బద్ధమైన హక్కుల నుండి దూరం చేశారు. తన తాత 2000లో మరణించిన తరువాత పునుగోటి శ్రీను అనే వ్యక్తి ఆ భూమిని ఆన్‌లైన్ రికార్డుల్లో వారి పేరుపైకి మార్చుకున్నాడు. వీఆర్వో డబ్బు లు తీసుకుని పేరు మార్చాడు. ఈ విషయమై తాము కోర్టును ఆశ్ర యించగా కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయిన ప్పటికీ కోర్టు ఉత్తర్వులను వీఆర్వో, తహసీల్దారు, స్థానిక పోలీసులు అమలు చేయకుండా తిరిగి పునుగోటి శ్రీను కుటుంబం పక్షాన వ్యవహరిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

***భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించాలి***

పల్నాడు జిల్లా అచ్చంపేట కోనూరు గ్రామానికి చెందిన మార్కండేయులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ పరిధిలోని సర్వే నెం.65-ఎలో 1.09 సెంట్ల వ్యవసాయ భూమి తమ పూర్వికుల వారసత్వంగా తనకు సంక్రమించింది. అందులో ఒక ఎకరం భూమి మాత్రమే ఆన్‌లైన్ రికార్డుల్లో ఎక్కించబడింది. ఆ భూమిని తన కుమార్తె మత్యా రాజలక్ష్మి పేరుతో గిఫ్ట్ డీడ్ రూపం లో ఇచ్చాము. మిగిలిన 0.09 సెంట్ల భూమిని కూడా తమ కుమా ర్తె పేరుతో ఆన్‌లైన్ చేయాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సమస్యను పరిష్కరించాలని కోరారు.

***భూకబ్జా యత్నం..దాడి***

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన కీర్తి ప్రసన్న గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. విజయవాడలోని భవానిపురం లక్ష్మీ నగర్ లో స్థలం కొన్నాను. చెంచు నరసింహారావు అనే వ్యక్తి ఆ స్థలం నాదని 20 మంది కుర్రోళ్లను తీసుకొచ్చి దౌర్జన్యంగా దాడి చేసి అందులో ఉన్న సామగ్రి దొంగిలించి బెదిరిస్తున్నాడు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

# పీపీపీ విధానంపై..
# చర్చకు రమ్మంటే తోకముడిచిన జగన్

- యాజమాన్య హక్కులు ప్రభుత్వం వద్దే
- టెండర్ల రద్దు బెదిరింపులు హాస్యాస్పదం
- ఆయనకు తిరిగి అధికారం కల మాత్రమే
- చంద్రబాబు హయాంలో 17 వైద్య కళాశాలలు
- 38,595 మంది విద్యార్థులు చదివారు
- వైద్య విద్యను వ్యాపారం చేసింది జగన్ రెడ్డి కాదా?
- వైద్యకళాశాలలను మొండిగోడల్లో వదిలేసిన జగన్ ప్రభుత్వం
- ఫొటోలు చూపించి వైసీపీ అసత్య ప్రచారంపై శాసనసభలో మంత్రి సత్యకుమార్ నిప్పులు



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కలిపి రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు వచ్చాయి.. ఈ కళాశాలల్లో ఇప్పటి వరకు 38,575 మంది విద్యార్థులు చదువుకున్నారు.. ఇందులో కన్వీనర్ కోటాలో చదివిన విద్యార్థులు 22,575 మంది ఉన్నారు.. జగన్ పత్రికలో చంద్రబాబు హయాంలో ఒక్క వైద్య కళాశాల కూడా రాలేదని నిస్సిగ్గుగా రాశారు.. జగన్ హయాంలో కేవలం 750 సీట్లతో 5 కళాశాలలు మాత్రమే వచ్చాయి.. వైద్య కళాశాలల కోసం జగన్ ప్రభుత్వం రూపాయి కూడా ఖర్చుపెట్టలేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర శాసనసభలో మంగళవారం సాయంత్రం ఆరోగ్యంపై లఘు చర్చలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ పీపీపీ విధానంలో కళాశాలలను నడపాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయంపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు, ఆరోపణలను తిప్పికొట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ వైద్య కళాశాలల పీపీపీ టెండర్లను రద్దుచేస్తామని జగన్ బెదిరిస్తున్నారు. ఊకదంపుడు, తాటాకు చప్పుళ్లకు బెదిరే వారు ఎవరూ లేరు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా? పాలెగాళ్ల రాజ్యంలో ఉన్నామా? రాష్ట్రాన్ని ఆయన తన జాగీరు అనుకుంటున్నారా? సీఎంగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడతారా? ఆయన నాలుగేళ్లకు కాదు కదా! మరో 40 ఏళ్ల తర్వాత కూడా అధికారంలోకి రారు. ప్రైవేటీకరణ.. పీపీపీ విధానం మధ్య ఉన్న తేడా గురించి తెలియకుండా వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు.

జగన్ జమానాలో మొదలెట్టి అరకొర నిర్మాణాలతో నిలిచిపోయిన కళాశాలల ఫొటోలను సభలో చూపిస్తూ వైసీపీ వైఖరిని ఎండగట్టారు. వైద్య విద్య ప్రమాణాలు పెంపు, పేద విద్యార్థుల విస్తృత ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు నడపాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రానున్న రెండేళ్లలో కొత్త కళాశాలల్లో ప్రవేశాలు ప్రారంభమవుతాయి. ప్రస్తుతం 4 కళాశాలలకు టెండర్లు పిలిచాం. త్వరలో మిగిలిన కళాశాలలకు టెండర్లు పిలుస్తాం. పీపీపీ విధానంలో యాజమాన్య హక్కులు ప్రభుత్వం వద్దనే ఉంటాయి. వాటిపై ప్రభుత్వ అజమాయిషీ ఉంటుంది. 33 ఏళ్ల లీజుతో పారదర్శకంగా టెండర్ల ఎంపిక జరుగుతుంది. వైసీపీకి చెందిన వారు కూడా టెండర్లు దాఖలు చేయొచ్చు. కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నిర్వహించడంపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించినా జగన్ ముందుకు రావడంలేదు. పీపీపీ విధానం అమలుచేయడం కొత్తేమీ కాదు. ఎయిర్‌పోర్టులు, రోడ్ల నిర్వహణలో ఈ విధానం అమల్లో ఉంది. గుజరాత్, ఒడిశా రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో కళాశాలలు నడుస్తున్నాయని మంత్రి తెలిపారు.

### ఆ కళాశాలల వద్ద సెల్ఫీలు తీసుకోరా?

కేంద్ర ప్రభుత్వం అనుమతి మేరకు 17 వైద్య కళాశాలలకు గత వైసీపీ పాలనలో రూ.8,480 కోట్ల వ్యయంతో అంచనాలు తయారుచేసి, ఏడాదికి కేవలం రూ.387 కోట్ల చొప్పున రూ.1,550.39 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. ఈ నిధులు కూడా సీఎస్ఎస్, సెషల్ అసిస్టెన్స్ ఫ్రమ్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా, నాబార్డు ద్వారా వచ్చాయి. నాటి వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం తరపున నిధులు కేటాయించలేదు. కూటమి ప్రభుత్వం పెండింగు బిల్లుల చెల్లింపు నిమిత్తం రూ.786 కోట్లు ఖర్చుపెట్టింది. పులివెందులలోని కళాశాల నిర్మాణానికి నాటి ప్రభుత్వంలో రూ.396 కోట్ల వరకు ఖర్చుపెట్టారు. దీనిపై.. జగన్ పులివెందులకేనా.. రాష్ట్రం మొత్తానికి సీఎంగా ఉన్నారా అని ఒకరు నన్ను ప్రశ్నించారు. నిస్సిగ్గుగా ఆ కళాశాల భవనాలవద్ద సెల్ఫీలు తీసుకుంటున్నారు. నాబార్డు ద్వారా 11 వైద్య కళాశాలలకు రూ.742.07 కోట్లు ఖర్చుపెట్టగా, అందులో పులివెందుల కళాశాలకే రూ.396,16 (53.38%) ఖర్చుపెట్టారు... అని మంత్రి ధ్వజమెత్తారు. మదనపల్లి, ఆదోని, నర్సీపట్నం, బాపట్ల, పాలకొల్లు, పెనుకొండ, ఇతర కళాశాలల నిర్మాణాలను జగన్ రెడ్డి నిర్లక్ష్యం చేశారు. పులివెందుల కళాశాలలో బోధకుల కొరత (47.5%), మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉన్నట్లు ఎన్ఎంసీ గుర్తించింది. పార్వతీపురం కళాశాలకు భూసేకరణ కూడా జరగలేదు. టెండర్లు పిలువలేదు. గిరిజన ప్రాంతంపై ప్రేమంటే ఇంతేనా? వైసీపీ నాయకులు కొత్త వైద్య కళాశాలల భవనాల వద్దకు వెళ్లి సెల్ఫీలు తీసుకుంటున్నారు. అసంపూర్తిగా ఉన్న పెనుకొండ, బాపట్ల, నర్సీపట్నం కళాశాలలవద్ద ఎవరూ సెల్ఫీలు తీసుకోవడంలేదు. పులివెందుల కళాశాలకే నిధుల్లో సింహభాగం మళ్లించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాల వారు ఉన్న ప్రాంతాల్లోని కళాశాలల నిర్మాణాలను పట్టించుకోలేదని మంత్రి తప్పుబట్టారు.

### వైద్య విద్యను వ్యాపారం చేసిందెవరు?

ప్రభుత్వ రంగంలో వైద్య విద్యను వ్యాపారం చేసింది వైసీపీనే. సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో కళాశాలల నిర్వహణపై 2021లో జీఓ133 తెచ్చారు. 2023లో 108 నెంబర్‌తో మరో జీఓ తెచ్చి కన్వీనర్, యాజమాన్య(రూ.12 లక్షలు) ఎన్నారై (రూ.20 లక్షలు) కోటాలను సృష్టించి ఫీజులు ఖరారు చేశారు. దీని కోసం ఏపీమెర్క్ సంస్థను స్థాపించిందెవరు? సీట్లు అమ్మాలన్న ఆలోచన చేసింది వైసీపీ ప్రభుత్వమే. ప్రభుత్వ సీట్లను యాజమాన్య, ఎన్నారై కోటాలో అమ్మడం ప్రారంభిందెవరు? పీపీపీ విధానంలో నడవబోయే కళాశాలల్లో జాతీయ కోటా కింద ప్రత్యేకంగా సీట్ల కేటాయింపు ఉండదు. 50% సీట్లు పూర్తిగా కన్వీనర్ కోటాలో ఉచితంగా విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుత సెల్ఫ్‌ఫైనాన్స్ కళాశాలల్లో జాతీయ కోటా సీట్లను మినహాయించాల్సి ఉంది. పీపీపీ విధానంలో ఇదేమీ ఉండదు. పులివెందుల, ఆదోని, మదనపల్లి, మార్కాపురం కళాశాలలు పీపీపీ విధానంలో 2026-27లో ప్రారంభమవుతాయి. వీటిలో 625 చొప్పున పడకలు ఉంటాయి. 2027-28లో మిగిలిన కళాశాలల్లో ప్రవేశాలు జరుగుతాయి. వీటిల్లో ఓపీ సేవలు ఉచితం. ఐపీ కింద 70% పడకలు ఉచితంగా కేటాయిస్తాం. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కింద రోగులకు ఉచితంగా సేవలందుతాయని మంత్రి సత్యకుమార్ వివరించారు.

### వైద్య కళాశాలల నిర్మాణాల వివరాలు

మార్కాపురం, మదనపల్లి, ఆదోని, అమలాపురం, పెనుకొండ కళాశాలలకు రూ.475 కోట్లు చొప్పున, బాపట్ల కళాశాలకు రూ.505 కోట్ల ఖర్చుకు గత ప్రభుత్వ హయాంలో పరిపాలనాపరమైన ఆమోద ఉత్తర్వులు వెలువడ్డాయి. మార్కాపురం కళాశాలకు నాటి వైసీపీ సర్కారు రూ.27.83 కోట్లు ఖర్చుపెట్టింది. కూటమి ప్రభుత్వం రూ.44.07 కోట్లు మంజూరు చేసింది. 13.35 లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణం జరగాల్సి ఉండగా 3.61 లక్షల చదరపు అడుగుల్లో మాత్రమే నిర్మాణం జరిగింది. మదనపల్లి కళాశాలకు నాటి వైసీపీ ప్రభుత్వం రూ.5.46 కోట్లు ఖర్చుపెట్టింది. కూటమి ప్రభుత్వం ఏడాది వ్యవధిలో రూ.66.97 కోట్లు ఖర్చుపెట్టింది. 14.37 లక్షల చదరపు అడుగులకుగాను కేవలం 2.23 లక్షల చదరపు అడుగుల్లో మాత్రమే నిర్మాణాలు జరిగాయి. ఆదోని కళాశాలకు నాటి ప్రభుత్వం రూ.24.38 కోట్లు ఖర్చుపెట్టింది. కూటమి ప్రభుత్వం ఏడాదిలో రూ.53.95 కోట్లు వ్యయం చేసింది. 13.71 లక్షల చదరపు అడుగుల్లో జరగాల్సిన నిర్మాణాలకు 2.97 లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణం జరిపారు. అమలాపురం కళాశాలకు గత వైసీపీ సర్కారు రూ.60.59 కోట్లు వ్యయం చేసింది. కూటమి ప్రభుత్వం ఏడాది వ్యవధిలో రూ.62.79 కోట్లు ఖర్చుపెట్టింది. 11.98 లక్షల చదరపు అడుగుల మేర నిర్మాణం జరగాల్సి ఉండగా కేవలం 2.52 లక్షల చదరపు అడుగుల మాత్రమే నిర్మాణం జరిగింది. పెనుకొండ కళాశాల నిర్మాణాలకు రూ.18.79 కోట్లు మాత్రమే గత వైసీపీ ప్రభుత్వం ఖర్చుపెటింది. 13.58 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు జరగాల్సి ఉంటే 1.65 లక్షల చదరపు అడుగుల్లో మాత్రమే నిర్మాణం జరిగింది. నర్సీపట్నం కళాశాలకు రూ.500 కోట్లకు పరిపాలనాపరమైన అనుమతినివ్వగా గత ప్రభుత్వం రూ.13.65 కోట్లు ఖర్చుపెట్టింది. 12.19 లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణం జరగాల్సి ఉంటే కేవలం 0.89 లక్షల చదరపు అడుగుల మాత్రమే నిర్మాణం జరిగింది. బాపట్ల కళాశాలకు నాటి వైసీపీ ప్రభుత్వం రూ.22.09 కోట్లు ఖర్చుపెట్టింది. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే రూ.67.09 కోట్లు ఖర్చుపెట్టింది. 10.02 లక్షల చదరపు అడుగుల్లో జరగాల్సిన నిర్మాణాలు పునాదుల దశలో ఉన్నాయి. పాలకొల్లు కళాశాల నిర్మాణం పునాదుల్లోనే ఆగింది. పార్వతీపురం కళాశాలకు భూ సేకరణ జరగలేదని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ





తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు మంగళ వారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు. అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలలోని పలు ప్రాంతాలను విద్యుద్దీపాలంకరణలతో కళ్లుమిరిమిట్లు గొలిపేలా తీర్చిదిద్దారు.

# సీహెచ్‌సీలో సౌకర్యాలకు రూ.550 కోట్లు

- కేంద్ర ఆర్థిక శాఖకు లేఖ రాశాం
- ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాం
- ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- అభా కార్డులలో ఏపీ ప్రథమస్థానం
- శాసనసభలో వైద్య మంత్రి సత్యకుమార్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెం టర్లు(సీహెచ్‌సీ)లలో మౌలిక సదుపాయాల కల్పనపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని, 16వ ఆర్థిక సంఘం నుంచి సుమారు రూ.550 కోట్ల మేర నిధులు వచ్చే అవకాశముందని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఆర్థిక శాఖకు లేఖ రాశామని చెప్పారు. మంగళవారం శాసనసభ లో లఘు చర్చలో భాగంగా పలువురు సభ్యులు లేవనెత్తిన అంశా లపై మంత్రి స్పందించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తీసు కొస్తున్న యూనివర్సల్ హెల్త్ పాలసీని సభ్యులు స్వాగతించడం పట్ల మంత్రి ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే అభా కార్డుల జనరేషన్‌లో ఏపీ ప్రథమ స్థానంలో నిలిచిందని, ముందస్తు రోగ నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి పదేపదే చెబు తున్న నేపథ్యంలో ఆరోగ్యం మీద ప్రజలు తమ జేబు నుంచి చేసే ఖర్చును తగ్గించడం కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామ న్నారు. రాష్ట్ర జనాభాలో మొత్తం 98 శాతం మందికి ఆభా ఐడీలు, 74 శాతం మేర ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను జనరేట్ చేశామని మంత్రి తెలిపారు. గతంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో డాక్టర్ల కొరత తీవ్రంగా ఉందని, కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక పెద్దఎత్తున నియామకాలు చేపట్టిందన్నారు. దాదాపు 2,600 సిబ్బందిని నియమించడంతో ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చిందని, సెకండరీ హెల్త్‌లో కూడా 250 నియామకాలు చేపట్టామని, ఇన్ సర్వీస్ కోటా కింద నవంబరులో మరో 240 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు రానున్నారని మంత్రి తెలిపారు. అవసరమైన మేరకు ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.

**రూ.600 కోట్లతో 24 క్రిటికల్ కేర్ బ్లాకులు**

కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద దాదాపు రూ.600 కోట్లతో 24 క్రిటి కల్ కేర్ బ్లాకులను రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్నామని, 14 దాకా పూర్తిగా కావొచ్చాయని, మరో 10 శంకుస్థాపన చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆ క్రిటికల్ కేర్ బ్లాకుల్లో ట్రామా కేర్ సర్వీసులు కూడా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. యాక్సిడెం ట్ జోన్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్తగా ట్రామా కేర్ సెంట ర్లను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. వైజాగ్‌లోని విశాఖ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(వీఐఎంఎస్)ను సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ లాగా అభివృద్ధి చేయడానికి అన్ని అర్హతలూ ఉన్నాయని, ముఖ్యమంత్రి దీనిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. రాష్ట్రం లో ప్రధానమంత్రి ఆయుష్మాన్ ఆరోగ్య యోజన కింద 61 లక్షల కుటుంబాలు అర్హత కలిగి ఉన్నాయన్నారు. వీరికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల వరకు సహకారం అందుతుందన్నారు.

**రాష్ట్రంలో 650 డయాలసిస్ మిషన్లు**

ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం కింద రాష్ట్ర వ్యాప్తంగా 650 డయాలిసిస్ మిషన్లు అందుబాటులో ఉన్నాయన్నా రు. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 90,000 డయాలిసిస్ సెషన్లను అదనంగా చేయగలిగామన్నారు. డిసీజ్ బర్డెన్ ఎక్కువగా ఉన్న చోట డయాలిసిస్ సెంటర్లను మంజూరు చేశామన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రాథమిక బాధ్యతగా తీసుకుని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నాయకత్వం లో చిత్తశుద్ధితో పనిచేస్తుందని స్పష్టం చేశారు.

# పట్టిసీమ.. దశాబ్ద విజయం!

**పదేళ్లనాడు..**

గోదావరీ కృష్ణలను అనుసంధానిస్తూ నిర్మించిన పట్టిసీమ ఎత్తిపోతల పథకం పదేళ్లు పూర్తి చేసుకుంది. దశాబ్దం క్రితం తెలుగుదేశం ప్రభుత్వం పట్టుపట్టి నిర్మించిన పట్టిసీమే –ఆపత్కాలంలో డెల్టా రైతాంగాన్ని ఆదుకున్నది. నదీ అనుసంధానంతో గోదావరి నీటిని పట్టిసీమ ద్వారా కృష్ణా ఆయకట్టుకు మళ్లించి.. శ్రీశైలంనుంచి కృష్ణా జలాలను రాయలసీమకు తరలించేందుకు దక్షిణ భారతదేశంలో రెండు జీవనదులను అనుసంధానం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కింది. ఆనాటి ప్రతిపక్ష నాయకుడు పట్టిసీమ ఎత్తిపోతల పథకంపై ఎన్నో విమర్శలు, వెటకారాలు చేసి ఇష్టానుసారం నోరుపారేసుకొన్నారు. రాజకీయ లబ్ధికోసం ఎన్నో అడ్డగోలు విమర్శలకు దిగారు. పట్టిసీమ కాదు ఒట్టిసీమ అంటూ కథనాలు రాయించారు. గోదావరి నీటిని విమానంలో తెచ్చి ప్రకాశం బ్యారేజీలో పోస్తారా? అని వెటకారం చేశారు. అవినీతి జరిగిందని, పట్టిసీమ ప్రాజెక్టుపై విషంగక్కిన పాపిష్టి చరిత్ర జగన్ రెడ్డిది. అయినా అప్పటి సీఎం చంద్రబాబు వెనుతిరగలేదు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా రికార్డు సమయంలో పట్టిసీమను పూర్తిచేసి కరవుప్రాంతాలను, రైతులను ఆదుకోవడమే లక్ష్యమని రికార్డు సమయంలో పట్టిసీమ నిర్మాణం చేపట్టి పదేళ్లు పూర్తవుతుంది. ఈ పథకం ఎన్నో విమర్శలు ఎదురొన్నా విజయవంతమై డెల్టా రైతులకు వరప్రదాయినిగా నిలిచింది. రోజుకు 8500 క్యూసెక్కుల గోదావరి వరద జలాలు మళ్లించేలా నిర్మాణం చేపట్టారు. పట్టిసీమ 2015లో పాక్షికంగా నిర్మాణం జరగగా.. 2016నుంచి పూర్తి స్థాయిలో వినియోగంలోకి వచ్చింది. పట్టిసీమనుంచి పదేళ్లలో 439 టీఎంసీ జలాలను కృష్ణా డెల్టాకు తరలించడం జరిగింది. దాదాపు 44 లక్షల ఎకరాల్లో వరి సాగు సాధ్యమైంది. ఈ పథకానికి ఖర్చు రూ.2,700 కోట్లు. కాగా, పంట ఉత్పత్తి ఎకరానికి సగటున 30 బస్తాల దిగుబడి చూసుకున్నా.. సగటు ధర ప్రకారం వచ్చిన ఫలితం రూ.18 వేల కోట్లపైనే. ఏకంగా 13.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు పట్టిసీమ ఆయువుపట్టుగా నిలిచింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టి రూ.1400 కోట్లు ఖర్చుపెట్టినా.. ఇంత పెద్ద ప్రాజెక్టు 173 రోజుల్లో (రికార్డు సమయంలో) పూర్తి చేసిన ప్రాజెక్టు పట్టిసీమ. దీని ఆవశ్యకతను, సామర్థ్యాన్ని గుర్తించి 2017లో పట్టిసీమ ప్రాజెక్టుకు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కల్పించారు. అది రాష్ట్రానికి ఎంతో గర్వకారణం.

రాష్ట్ర విభజన అనంతరం.. కృష్ణాడెల్టాకు, దుర్భిక్షం తాండవిస్తున్న సీమకు అన్నం పోయడానికి గోదావరి నదిపై పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఏడాదిలోపు పూర్తిచేయడం అసాధారణ విషయమే. ఒకపక్కన కరవు, మరోపక్కన నాగార్జున సాగర్‌నుండి దిగువకు చుక్క నీరురాని పరిస్థితుల్లో.. కరవుతో అల్లాడుతున్న రైతాంగాన్ని ఏవిధంగా ఆదుకోవాలన్న కోణంలో.. చంద్రబాబు ఆలోచనలనుంచి పుట్టుకొచ్చిందే పట్టిసీమ. పోలవరం ప్రాజెక్టులో అంతర్భాగంగావున్న పట్టిసీమ పథకానికి రూపకల్పన చేసి 2015 మార్చి 29న శంకుస్థాపన చేశారు అప్పటి సీఎం చంద్రబాబు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నప్పటికీ రూ.1400 కోట్లతో పట్టిసీమ ఎత్తిపోతల పథకం చేపట్టడం, అతి తక్కువకాలంలో పూర్తిచేయడం సామాన్యమైన విషయం కాదు. ఇంత పెద్ద ప్రాజెక్టును పూర్తి చేయడం అసాధ్యమని రాజకీయ నాయకులు, చీఫ్ ఇంజనీర్లు హెచ్చరించినా.. అచంచెల విశ్వాసంతో ప్రాజెక్టును అనుకున్న సమయంలో పూర్తిచేశారు. పనులు అందరూ చేస్తారు. కానీ గీత గీసిన టైమ్‌కి కార్యసాధకులు మాత్రమే పర్తి చేయగలుగుతారు. సంకల్పం బలంగా ఉంటే.. గడ్డిపరక కూడా గడ్డపార అవుతుందని పెద్దలంటారు. ఇలాంటి ఘట్టాలు చూసే!



పట్టిసీమవద్ద పంపుహౌజ్ నిర్మించి 4 కి.మీ దూరంలోని పోలవరం కుడికాలువలోకి పైపులు ద్వారా జలాలు ఎత్తిపోసి.. కృష్ణా నదికి తరలించాలి. గోదావరి నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు కుడికాలువ పొడవు 177.7కి.మీ. దీని నీటి ప్రవాహ సామర్థ్యం 17.500 క్యూసెక్కులు. పట్టిసీమ నిర్మాణం చేపట్టాలనుకున్న సమయానికి కుడి కాలువ దాదాపు 48 కి.మీమేర తవ్వాల్సి వుంది. 2015 సెప్టెంబర్‌లో నీరు విడుదల చేయాలంటే కుడి కాలువ నిర్మాణం పూర్తికావాల్సి వుంది. కానీ పెండింగులో వున్న 48 కి.మీ కాలువలో 31కి.మీ దూరం కోర్టు కేసుల కారణంగా ఆగిపోయింది. దీని వల్ల దాదాపు 1822 ఎకరాల భూసేకరణ నిలిచిపోయింది. ఈ భూసేకరణ కోసం ప్రభుత్వం రైతులతో మాట్లాడి పరిహారం కింద ఏకరాకు రూ.25లక్షల నుంచి రూ.42లక్షల వరకు చెల్లించి రైతులతో కేసులు ఉపసంహరింపజేశారు. ఇందుకోసం రూ.700కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చింది. అంతేగాకుండా కుడికాలువపై రామిలేరు, తమ్మిలేరు వాగులపై పెద్ద అక్విడక్టులతోపాటు 150 కట్టడాలను నిర్మించాల్సి వచ్చింది. 24 పంపులు, ఒక్కొక్క పంపు ఎత్తిపోసే నీటి పరిమాణం 250 క్యూసెక్కులు. ఒక్కో మోటారు సామర్థ్యం 4.10 మెగావాట్లు. ఒక్కో పంపు సామర్థ్యం 4,611 హార్స్ పవర్. ఈ ప్రాజెక్టు ఆసియాలోనే అతిపెద్ద ఎత్తిపోతలగా గుర్తింపుపొందింది. ఇంత పెద్ద ప్రాజెక్టును రూ.1400కోట్లు ఖర్చుపెట్టి ఏడాదిలోపు పూర్తిచేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌కి ఎక్కడం రాష్ట్రానికే గర్వకారణం!

పట్టిసీమ పథకం ద్వారా గోదావరి జలాలను కృష్ణాకు తరలించి శ్రీశైలంనుంచి కృష్ణా నది దిగువకు రావాల్సిన నీటిని శ్రీశైలంలో నిల్వ చేసి ఆ జలాలను రాయలసీమలోని హంద్రీ-నీవా, గాలేరు-నగరి ద్వారా కరవుసీమకు సాగు, త్రాగునీరు అందించే అవకాశం ఏర్పడింది. రాష్ట్ర విభజన తరువాత ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయమని చెప్పాలి. ప్రాజెక్టులు పూర్తిచేయాలన్న పట్టుదల, రైతులపట్ల చిత్తశుద్ధివుంటే ప్రాజెక్టులు పూర్తి చెయ్యడానికి దశాబ్దాల జాప్యం అవసరంలేదని చెప్పడానికి పట్టిసీమ ఎత్తిపోతల పథకమే నిలువెత్తు సాక్ష్యం. పట్టిసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం చంద్రబాబు మహోన్నత ఆశయానికి నిదర్శనం. ఇబ్రహీంపట్నం ఫెర్రీ సమీపంలో కృష్ణానది ఒడ్డున గోదావరి–కృష్ణా నదుల అనుసంధానం విజయవంతమైంది. నదుల అనుసంధానంలో రాజకీయ దక్షత, చిత్తశుద్ధిని ప్రదర్శించి.. పట్టిసీమమీద చేసిన కువిమర్శకుల నోరు మూయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం సాధించిన ఘన విజయాన్ని రైతాంగం కలకాలం చెప్పుకునే ఘనకార్యమిది. ఒక అద్భుత ఆలోచన డెల్టా, రాయలసీమలో జలశోభను సంతరించుకొన్నది. కృష్ణమ్మ ఒడిలో గోదావరి వరద ఉరకలెత్తుతుందని ఎవరూ ఊహించలేదు. కరవు కరాళ నృత్యం చేసే రాయలసీమ బీడు భూముల్లో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుందని, సాగునీరు లేక ఒట్టిపోయిన డెల్టాలో పట్టిసీమ విరగ పండిస్తుందని ఎవరూ పూహించ లేదు.

గతంలో రాయలసీమలో కాలువలు ఉన్నాయి తప్ప కాలువల్లో నీరు వుండేది కాదు. పట్టిసీమ పూర్తిచేసి కృష్ణా డెల్టాకు వున్న కేటాయింపులను పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు మళ్లించిన తరువాతనే.. ఆ కాలువల్లో నీరుపారింది. అనంతపురంలో బుక్కపట్నం చెరువు, కర్నూలు ముచ్చుమర్రి, గోరకల్లు, అవుకు సొరంగం వరకు గండికోట చిత్రావతి ఎత్తిపోతల పథకం ద్వారా పులివెందులకు నీరివ్వడం జరిగింది. కృష్ణా నీటిని శ్రీశైలం నుండి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా అనంతపురం, కడప, చిత్తూరు ప్రాంతాలకు హంద్రీ-నీవా, గాలేరు నగరి కాల్వలకు నీటిని తరలించి రాయలసీమ రైతాంగాన్ని ఆదుకొన్నది తెలుగుదేశం ప్రభుత్వం. గొల్లపల్లి, జీడిపల్లి, మారాల, చెర్లోపల్లి జలాశయాలకు నీటిని తరలించడం జరిగింది. ధర్మవరం చెరువు, కొత్త చెరువు, రాప్తాడు పెద్ద చెరువులను నీటితో నింపింది టీడీపీ ప్రభుత్వం. వందల కిలోమీటర్లమేర కాలువల్లో నీరు ప్రవహించింది. ఏళ్ల తరబడి సాగుకు దూరమైన సీమ పొలాల్లో సిరులు పండాయి. పనులు లేక వలసపోయిన రైతులు సొంతవూళ్లకు తిరిగివచ్చి పొలాలు సాగు చేసుకొన్నారు. పట్టిసీమను ఆవిష్కరించి.. బహుళ ప్రయోజనాత్మక సన్నివేశాన్ని ఆవిష్కరించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కింది. మోక్షగుండం విశ్వేశ్వరయ్య నుంచి డాక్టర్ కేఎల్ రావ్ వరకు ఎందరో గొప్ప ఇంజనీర్లు కన్న వందేళ్ల కల నదుల అనుసంధానం నెరవేరింది.

- నీరుకొండ ప్రసాద్

## అత్యంత వైభవంగా ప్రారంభమైన శ్రీ శ్రీ శ్రీ కొత్తమ్మ తల్లి శతాబ్ది ఉత్సవాలు



టెక్కలి (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి శ్రీ కొత్తమ్మ తల్లి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన ఈ వేడుకలను లాంచనంగా ప్రారంభించడం సంతోషంగా ఉందని నేతలు తెలిపారు. ఉత్సవాల వేళ ఆలయ పండితులు, అధికారులు మంత్రులు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడులకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరగాలని వారు అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్‌డి కింజరాజు ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఆర్డీవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కిడారి సర్వేశ్వరరావు ఆశయ సాధనకు కృషి

- సర్వేశ్వరరావుకు నివాళులర్పించిన జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్



పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కిడారి ఘట్ వద్ద రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 7వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌కు ఘననివాళులర్పించారు. అనంతరం ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... గిరిజన ప్రాంతంలో ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకుడు కిడారి సర్వేశ్వరరావు అని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలో ఆయన చేసిన అభివృద్ధి మరువలేనిదని, మారుమూల గ్రామంలో రోడ్డు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, మంచినీటి సదుపాయాలు కల్పించిన ఘనత సర్వేశ్వరరావుదేనని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎనలేని కృషి చేశారని అన్నారు. కిడారి సర్వేశ్వరరావు ఆశయాలు అమలు చేసేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, బీజేపీ సీనియర్ నాయకుడు పాంగి రాజారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణరాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, మండల అధ్యక్షులు కిల్లో ఆనంద్, శతక బొంజుబాబు, సర్పంచులు పాంగి పాండురంగ స్వామి, పేటెలి దాసుబాబు, తామర్ల సత్యనారాయణ, వనుము లక్ష్మణ్, శివశంకర్, బొంజన్న దొర, కృష్ణారావు,లకే పార్వతమ్మ, ఉషారాణి,అంబిడి జ్ఞాన ప్రకాష్,ఎంపీటీసీ కొమ్మ రమ, మాజీ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు,శెట్టి బాబురావు, అంటిపర్తి బుజ్జిబాబు, కిల్లో బలరాం, టీడీపీ సీనియర్ నాయకుడు గడ్డంగి రాంమూర్తి, మండల ప్రధాన కార్యదర్శులు సిర్గం సూర్యకాంతం, తేదాబారికి ఆనంద్, కొంతేరి జగన్నాథ్, బొద్ద శ్యామ్, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, పిఏసిఎస్ చైర్మన్లు నరంజి ప్రసాద్, సామల బాబూజీ, పాంగి సుబ్బారావు మాజీ ఎంపీటీసీ అంబిడి రాంబాబు టీడీపీ నాయకులు మంద్యాగురు స్వామి, పెల్లమల రామలింగం త్రినాథ్, మజ్జి చిన్ని, రామారావు, రవి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో ట్రాఫిక్ మళ్లింపు

విజయవాడలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి! ట్రాఫిక్ కష్టాలు లేకుండా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్, విశాఖపట్నం వైపు నుండి వచ్చే వాహనాలకు దారి మళ్లింపులు ఉంటాయి. పార్కింగ్ కోసం ప్రత్యేక యాప్ కూడా అందుబాటులో ఉంది. ఈ పండుగ సీజన్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే వాహనాలు నల్లకుంట దగ్గర దారి మార్చుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఈ మళ్లింపులు సోమవారం నుండి అక్టోబరు 2 వరకు అమల్లో ఉంటాయి. భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ చర్యలు తీసుకుంటున్నారు.

## ఉత్తరాంధ్రకు వాయుగుండం ముప్పు... మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం



ఉత్తర ఒడిశా, వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి సగటున 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఈ అల్పపీడనం ప్రభావంతో ఇప్పటికే వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మరోవైపు గురువారం నాటికి తూర్పు మధ్య, ఉత్తర బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.

**వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం:** ఈ అల్పపీడనం పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ శుక్రవారం నాటికి దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. ఇది ఈ నెల 27వ తేదీన దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఆదివారం వరకు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా శుక్ర, శనివారాల్లో కోస్తా జిల్లాల్లో అతిభారీ వర్షాలు, రాయలసీమలో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు.

**పిడుగులు, గాలివానలతో జాగ్రత్తలు తప్పనిసరి:** పిడుగులతో కూడిన వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. మత్స్యకారులు గురువారం నుంచి ఆదివారం వరకు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీసే అవకాశం ఉందని, చెట్ల కింద ఉండొద్దని ప్రజలను హెచ్చరించారు.

**పలు జిల్లాలకు అలెర్ట్‌లు:** రాష్ట్రంలోని పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరికలు జారీ అయ్యాయి. ఏపీలోని జిల్లాలకు విపత్తు నిర్వహణ సంస్థ ప్రత్యేక అలెర్ట్‌లు జారీ చేసింది. విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ జిల్లాలకు రెడ్ అలెర్ట్, శ్రీకాకుళం, కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, తిరుపతి, కర్నూలు, నంద్యాల జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ప్రకటించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాలు, వాయుగుండాల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే కొన్ని రోజులు వర్షాలు, గాలివానలు కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

**శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న వరద:** మరోవైపు వరదల కారణంగా శ్రీశైలం జలాశయానికి పెద్దఎత్తున నీరు చేరుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద కొనసాగుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టులో 3,98,815 క్యూసెక్కులు చేరుతుండగా, 4,45,102 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,167 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. అలాగే 10 స్పిల్‌వే గేట్లను 14 అడుగుల ఎత్తు వరకు ఎత్తి 3,49,620 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.90 అడుగుల వద్ద కొనసాగుతోంది. నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు ఉండగా, ప్రస్తుతం 203.89 టీఎంసీలు నిల్వగా ఉన్నాయి.

## ఘనంగా కోటదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు



పాలకొండ (చైతన్యరథం): ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం పాలకొండ కోటదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 12 రోజుల పాటు తెరవాటున ఉన్న అమ్మవారు సోమవారం నిజరూపంతో భక్తులకు దర్శనమిచ్చింది. ఏడాదికి ఒక్కసారి మాత్రమే ఈ దర్శన భాగ్యం ఉండడంతో ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు తెలంగాణ, ఒడిశా నుంచి వేలాది మంది తరలివచ్చారు. ముందుగా కటకం కటుంబ సభ్యులు ఉత్సవాల ముహూర్తపు రాట వేశారు. ఉదయం 8 గంటలకు కలశ స్థాపన చేశారు. ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద శర్మ, ఆలయ ఈవో వీవీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ దంపతులు పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం 8.30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అమ్మవారు నిజరూపంలో దర్శనమిచ్చింది. ఆతర్వాత కోటదుర్గమ్మ బాలా త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. మహిళలు సామూహిక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఇదిలా ఉండగా శరన్న వరాత్రి ఉత్సవాల సందర్భంగా దాదాపు 200 మంది పైగా భక్తులు భవానీ దీక్షలు చేపట్టారు. ప్రధాన అర్చకుడు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మాలాధారణ చేశారు. నవగాం గ్రామానికి చెందిన ఎల్.ఉమామహేశ్వరరావు స్వయంగా చిత్రీకరించిన అమ్మవారి పాటను ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేశారు. అమ్మవారిని దర్శించడానికి వచ్చిన భక్తులకు భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. అమ్మవారిని శ్రీకాకుళం జిల్లా అడిషనల్ న్యాయాధికారి నాగమణి, మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ ఎమ్మెల్యే వి.కళావతి తదితరులు దర్శించుకున్నారు.

**క్యూలైన్లు కిటకిట**

ఉదయం ఐదు గంటల నుంచే భక్తులు క్యూ లైన్లలో బారులుదీరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది శీఘ్ర, వీవీఐపీ, రూ.వంద, రూ.30తో పాటు ఉచిత దర్శనం ఏర్పాటు చేశారు. ఆయా క్యూలైన్లలో భక్తులు వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. సుమారు 50 వేల మంది రాగా.. వారికి తాగునీరు, మజ్జిగతో పాటు చిన్నారులకు అవసరమైన పాలను అందించారు. దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ రాజారావుతో పాటు ఆలయ అధికారులు, సిబ్బందితో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, వలంటీర్లు సేవలు అందించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ ఎం.రాంబాబు ఆధ్వర్యంలో సుమారు 150 మంది పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

## భారీ వర్షాలకు అధ్వానంగా రహదారులు



చింతలపూడి: ఇటీవల కురుస్తున్న వర్షాలతో చింతలపూడిలోని పలు రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. లింగపాలెం మండలంలోని ధర్మాజీగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా పెద్ద గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. వర్షం కురిస్తే రెండు రోజుల పాటు గుంతలు మొత్తం జలమయమవుతున్నాయని స్థానికులు తెలిపారు. ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం వెలగలపల్లి అటవీ ప్రాంతంలో వర్షానికి భారీ వృక్షం నేలకొరిగింది. దాని కొమ్మలు ప్రధాన రహదారిపై పడ్డాయి. ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# "విజయవాడ ఉత్సవ్" విజయవంతంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఉత్సవ్ వేదికలపై జరుగుతున్న కార్యక్రమాలను భక్తులతోపాటు నగరవాసులు ఆహ్వానిస్తున్నారని, సాయంత్రం 6 గంటల తర్వాత నగర వాసులు ఉత్సవ్ లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదిస్తున్నారన్నారు. రేపు రాష్ట్రపతి సీకే రాధకృష్ణన్ రానున్న నేపధ్యంలో మంగళవారం పున్నమి ఘాట్ లో ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎంపీ కేశినేని శివనాథ్ అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... విజయవాడ ఉత్సవ్ విజయవంతంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ ఉత్సవం ఘనంగా ప్రారంభించుకోవడం జరిగిందని, ఈ ఉత్సవాలకు పలువురు గవర్నర్లు, కేంద్ర మంత్రులు హాజరవుతారని తెలిపారు. 28న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, 29న కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు పాల్గొంటారని తెలిపారు.

**స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ..** దసరా ఉత్సవాల సందర్భంగా నగర ప్రముఖులందరూ ఒక సొసైటీగా ఏర్పడి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు విజయవాడకు మరింత శోభ తీసుకొచ్చాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కళాబృందాలు, సంగీత విధ్వంసులను, వివిధ రంగాలకు చెందిన కళాకారులను ఆహ్వానించడం జరిగిందన్నారు.

**మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న వెంకన్న మాట్లాడుతూ...** భవిష్యత్ తరాలు చర్చించుకునేలా విజయవాడ ఉత్సవ్‌కు స్వీకారం చుట్టి, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఘనత ఎంపీ కేశినేని శివనాథ్‌కే దక్కుతుందన్నారు. ఉత్సవంతో నగరం ఖ్యాతి నలు దిశలా వ్యాపించిందని, చక్కని కార్యక్రమాన్ని చేపట్టిన ఎంపీని ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు.

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ..** విజయవాడ ఉత్సవ్‌ను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారతదేశంలోని మొదటిసారిగా ఇలాంటి ఉత్సవం విజయవాడలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

ఈకార్యక్రమంలో నగరాల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తిరుమలేష్, నగరాల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, శాప్ డైరెక్టర్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, బొడ్డుపల్లి శ్రీను, సురభి బాలు, కుంచం దుర్గరావు, హజీజ్, జాహీద్, ఈగల సాంబ, ఎ.కొండ తదితరులు పాల్గొన్నారు.

# వీక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తున్న పలు ప్రదర్శనలు

## •విజయవాడ ఉత్సవ్... తుమ్మలపల్లిలో 2వ రోజు ఘనంగా వేడుకలు




విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగర ఖ్యాతినీ దశదిశలా చాటేలా విజయవాడ ఉత్సవ్ కొనసాగుతోంది.. వీక్షకులను ఆనంద సాగరంలో ఓలలాడిస్తుంది.. కృష్ణమ్మ పరవళ్ళు తొక్కినట్లు సంగీత సరాగాల తన్మయత్వంతో బిగ్గెస్ట్ ఫెస్టీవ్ కార్నివల్ "విజయవాడ ఉత్సవ్" సరికొత్త అనుభూతిని కలిగిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో "సొసైటీ ఫర్ వైబ్రేంట్ విజయవాడ" సారధ్యంలో వరల్డ్స్ బిగ్గెస్ట్ ఫెస్టీవ్ కార్నివల్ "విజయవాడ ఉత్సవ్" నగరంలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు 2వ రోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల పండువగా సాగింది. ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు... ఏపీ రాష్ట్ర సృజనాత్మకత,సాంస్కృతిక కమిషన్ చైర్మన్ తేజస్వి పొడపాటి, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, హరికృష్ణ, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ, గద్దె క్రాంతి,కేశినేని జానకి లక్ష్మీ, శ్రీదేవి, మాజీ నగర మేయర్ కోనేరు శ్రీధర్,,వేముల హాజరత్తయ్య గుప్తా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివ రావు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాటక రంగానికి కూటమి ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్‌తో పాటు కూటమి నాయకులు నాటక రంగ అభివృధి కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో నాటక రంగం,కళాకారులు కనుమరుగయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.మైసూరు తరహాలో విజయవాడలో దసరా ఉత్సవాలను నిర్వహించాలని, విజయవాడ ఖ్యాతిని పెంచాలని ఈ విజయవాడ ఉత్సవ్‌కు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) శ్రీకారం చుట్టారనీ అన్నారు.

విజయవాడ వైభవాన్ని చాటి చెప్పేలా అంతరించి పోతున్న కళలను వెలికి తీసే విధంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని ఆధ్వర్యంలో శ్రేయాస్ మీడియా సహకారంతో విజయవాడ ఉత్సవ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కళలకు ప్రోత్సాహం అందించే విధంగా ప్రతి ఒక్కరూ విజయవాడ ఉత్సవ్‌కు తరలి రావాలని విజయవాడ ఉత్సవ్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో తోలుబొమ్మలాట ప్రదర్శించిన కళాకారులకు అనురాధ 5వేల రూపాయలు, గుమ్మడి గోపాలకృష్ణ వెయ్యి రూపాయలు, హాజరత్తయ్య గుప్తా వెయ్యి రూపాయల చిరుకానుక నందించారు.

**తమ్ములపల్లి కళాక్షేత్రం వేదికగా జరిగిన కార్యక్రమ వివరాలు**

సాయంత్రం 6 గంటలకు తుషార పూర్ణ వల్లి శిష్య బృందంతో ఏర్పాటు చేసిన సంగీత వాయిద్య ప్రదర్శన సరగాల తన్మయత్వంతో ఓల లాడించింది.వీక్షకులను ఆనంద సాగరంలో ముంచెత్తింది. సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు అనూష నాయుడు బృందంతో ప్రదర్శించిన నృత్య ప్రదర్శన కన్నుల విందు చేసింది.. శ్రీ నాట్య తరంగిణి నృత్య కళాశాల 31 మంది సభ్యులతో జరిగిన నృత్య ప్రదర్శన అబ్బురపరిచింది. జయ జయహే మహిషాసుర మర్దిని, నవ దుర్గాలు, పలుకే బంగారమాయెన గేయాలకు భారత నాట్య ప్రదర్శన చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. రాత్రి 7 గంటలకు అనంతపురంకు చెందిన సి.రాముతో ప్రదర్శించిన ఉరుములు ప్రదర్శన మేరుమిట్లు గొలిపింది... ఉరుముల చియ్యేడు రాము 36 సంవత్సరాలుగా ఉరుముల వృత్తిలో కొనసాగుతున్నారు. తాత ముత్తాతల కాలం నుంచి ఇదే వృత్తిలో కొనసాగుతున్నారు. వారి నుంచే ఈ కళను రాము అందిపుచుకున్నారు. ఉరుముల వాయిద్యం ఒకేసారి ఏకధాటిగా వాయిస్తే కారుమేయిళ్ళు ఉరుములతో పయనిస్తున్నట్లు భ్రమ వ్యక్తం అవుతుంది. అందుకే ఆ వాయిద్యానికి ఉరుము అని పేరు పెట్టారేమో ననిపిస్తుంది. ఈ నేపథ్యంలో ఆయన ప్రదర్శించిన ఉరుములు ప్రదర్శన ఆద్యంతం ఆకర్షణీయంగా సాగింది. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు కాకినాడ మధవపట్నంకు చెందిన సి.తోట బాలకృష్ణ ప్రదర్శించిన కిరాత అధ్యయనం తోలు బొమ్మలాట వీక్షకులను కట్టిపడేసింది.అర్జునుడు ఇంద్రకీలాద్రి పర్వతంపై తపస్సు చేయడంతో శివుడు ప్రత్యక్షమై పాశుపతాస్త్రం అందించాడు. దీనివలన ఈ ప్రాంతానికి విజయవాడ అని పేరు వచ్చింది. ఆ కథా సారాంశాన్నే తోలుబొమ్మలాట రూపంలో ప్రదర్శించారు. రాత్రి 8:00 గంటలకు ఉషోదయ నాట్యమండలి వారిచే ప్రదర్శించ బడిన భూకైలస్ పౌరాణిక నాటక ప్రదర్శన వీక్షకులను మంత్ర ముగ్ధలను చేసింది.



# ప్రైవేటీకరణకు... పీపీపీకి మధ్య తేడా తెలియని స్థితిలో వైసీపీ

- రాజమండ్రి మెడికల్ కళాశాలకు వారు ఖర్చు చేసింది రూ.10 కోట్లే
- మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ చెడు మాత్రం చేయొద్దు
- అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గత కొన్ని రోజులుగా వైఎస్సార్‌సీపీ నాయకులు మెడికల్ కళాశాలల ప్రస్తావన తీసుకువచ్చి ప్రైవేటీకరణ అంటూ రాద్ధాంతం చేస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే అన్నారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. ప్రైవేటీకరణకు... పీపీపీకి మధ్య తేడా తెలియని స్థితిలో వైకాపా వారు ఉన్నారని, అటువంటి వ్యక్తులు ప్రతిపక్ష హెూదా అడగడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు ఈ పీపీపీ విధానం ఏదో మన ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రయోగాత్మకంగా చేస్తున్నట్లు వారు మాట్లాడుతున్నారు కానీ... ఇప్పటికే కస్తూరిభా మెడికల్ కళాశాల (బెంగుళూర్) ఇది పీపీపీ మోడ్‌లో నడుస్తోందన్నారు. దానితో పాటు శాంతి నికేతన్ మెడికల్ కళాశాల (పశ్చిమ బెంగాల్) పీపీపీ మోడ్‌లో నడుస్తోందని, త్రిపుర మెడికల్ కళాశాల త్రిపుర, అలాగే కర్ణాటకలో 11 మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో నిర్మించి అతి త్వరలోనే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. గతంలో వైకాపా వారు చేసిన తప్పులు... తీసుకున్న అప్పులు తీసుకువచ్చి తిరిగి చెల్లించకపోవడం వల్ల మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలోకి తీసుకురావాల్సి వచ్చిందన్నారు. రాజమహేంద్రవరంలోని మెడికల్ కళాశాల విషయానికి వస్తే వైకాపా అధికారంలో ఉన్న సమయంలో దాని కోసం వారు రెండేళ్లల్లో ఖర్చు చేసింది కేవలం రూ.10 కోట్లు అయితే కూటమి ప్రభుత్వం ఈ 15 నెలల్లోనే ఖర్చు చేసింది రూ.32 కోట్లని వివరించారు. ప్రస్తుతం 3వ ఏడాది విద్యార్థులు వచ్చారని... వారు వచ్చే సమయానికి అక్కడ జి ప్లస్ 5 కింద బాయ్స్ అండ్ గాల్స్ ఏద్కెతే వసతి గృహాలు ఉన్నాయో బ్లాక్స్ నిర్మాణం చేయని స్థితిలో ఉన్నాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు రూ. 20 కోట్లతో నిర్మాణాలు చేసుకుని విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. వైకాపా వారు కళాశాలకు శాశ్వత నిర్మాణాలు చేపట్టలేకపోయారు కానీ... ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న మెడికల్ కళాశాలకు, తాత్కాళిక మెడికల్ కళాశాలకు కూత వేటు దూరంలో ఉన్న ఆర్ అండ్ బి అతిధి గృహం వద్ద ఆర్ అండ్ బి స్థలంలో వైకాపా వారు రాజ్ మహాల్‌ను తలపించేలా పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకోవడం, దాని వెనుక నుంచి హెలీప్యాడ్‌కు దారి నిర్మించుకోవడం కూడా జరిగిందని ఎద్దేవా చేశారు. అలాగే వైకాపా వారి నిర్లక్ష్యం కారణంగా మరుగునపడిపోయిన అల్లు రామలింగయ్య హెూమియో కళాశాలకు చెందిన 23 పీజి సీట్లను మంత్రి సత్య యాదవ్‌తో మాట్లాడి కళాశాల యాజమన్యంతో ఢల్లీలోని సంబంధిత శాఖామాత్యుల వారికి ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి వారి సహకారంతో వినతి పత్రం ద్వారా తెలియచేసి ఆ సీట్లను సాధించుకోగలిగామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాము ఇలా చేయడం వల్ల గుడివాడ, కడప హెూమియో కళాశాలల్లో కూడా పీజీ సీట్ల పునరుద్ధరణ జరిగింద్నారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి రోజుకు 500 నుంచి 600 ఓపీ ఉండగా మనం అధికారంలోకి వచ్చిన తరువాత రోజుకు సుమారు 1800లకు పెరిగిందన్నారు. అయితే ఆసుపత్రికి సూపర్ స్పెషాలిటీ సర్వీసులు అవసరం ఉన్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.

# ఎల్టీపీల సమస్యలు పరిష్కరిస్తాం : నుడా చైర్మన్ కోటంరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): ఎల్టీపీలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వ్యాఖ్యానించారు. నుడా కార్యాలయంలో ఎల్టీపీలు, బిల్డర్స్‌తో అయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ మీద వారికి అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకునేలా ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఎల్టీపీల ఫీజులు తగ్గించేలా కృషి చేసానని హామీ ఇచ్చారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో మాట్లాడి ఎల్టీపీలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఉన్నన్ని రోజులు నికచ్చిగానే ఉంటానని.. లేదంటే ఇంటికి వెళ్ళిపోతాను తప్ప.. రాజీపడే తత్త్వం తనది కాదన్నారు. ఎల్ఆర్ఎస్‌ను ప్రతి లేవుట్స్ ఓనర్స్ ఉపయోగించుకోవాలన్నారు. చాలా మంది నిర్లక్ష్యంగా ఉన్నారని, అలాంటి వారికీ భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అక్రమార్కులకు సహకరిస్తున్న వారిని గుర్తించి వారి మీద కూడా చర్యలు తీసుకుంటామన్నారు. కష్టపడి పనిచేసి నుడా అభివృద్ధిని కోరుకునే వారికీ అండగా ఉంటామన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమానికి మరింత కృషి చేయాలి

● బుచ్చిరామ్ ప్రసాద్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా కె. బుచ్చిరామ్ ప్రసాద్ మంగళవారం ఘనంగా పదవీస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు."బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా సమాజ అభివృద్ధి, విద్యార్థులకు ఉపకార వేతనాలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పన వంటి అనేక కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయి. కొత్త చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బుచ్చిరామ్ ప్రసాద్ నాయకత్వంలో బ్రాహ్మణ సంక్షేమానికి మరింత కృషి చేయాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ సభ్యులు, బ్రాహ్మణ సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయవాడ ఉత్సవాల్లో టీడీపీ మహిళా నేతల హెలికాప్టర్ రైడ్

●నగరాన్ని కళా, సాంస్కృతిక వైభవంతో అలరిస్తున్న విజయవాడ ఉత్సవ్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్ నగర వాసులతో పర్యాటకులకు విశేష ఆకర్షణగా మారింది. మంగళవారం ఉదయం టీడీపీ మహిళా నేతలు కేశినేని జానకి లక్ష్మీ, కేశినేని శ్రీదేవి, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ, సాంస్కృతిక సంఘం చైర్మన్ బోడపాటి తేజస్విని, బోండా సుజాత, కొమ్మారెడ్డి చందన తదితరులు హెలికాప్టర్ రైడ్‌లో పాల్గొన్నారు. వీరంతా బోర్డింగ్ పాస్‌లు తీసుకొని రైడ్‌లో పాల్గొని నగర సోయగాలను వీక్షించారు. అమ్మవారి దసరా ఉత్సవాలకు మరింత శోభ తెచ్చే విధంగా విజయవాడ కళా, సాంస్కృతిక వైభవంతో భక్తులను, పర్యాటకులను, నగరవాసులను విజయవాడ ఉత్సవ్ ఆకర్షిస్తుంది. ఈ ఉత్సవాల సందర్భంగా ముస్తాబైన నగరాన్ని హెలికాప్టర్ రైడ్ వీక్షించటం కొత్త అనుభూతిని ఇచ్చిందని, విజయవాడ చాలా అందంగా కనిపించిందని ఎంపీకేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకీ లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. దసరా ఉత్సవాలతోపాటు విజయవాడ ఉత్సవం నగరానికి ప్రత్యేక శోభను తీసుకువస్తోందన్నారు. నగర ప్రజలతో పాటు రాష్ట్రం, దేశం నలుమూలల నుంచి వచ్చే సందర్శకులకు ఈ వేడుకలు ఆనందాన్ని పంచుతున్నాయని అన్నారు. ఎంపీ కేశినేని చిన్ని నేతృత్వంలో, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉత్సవాలు అద్భుతంగా కొనసాగుతున్నాయని గద్దె అనురాధ అభిప్రాయపడ్డారు. కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విజయవాడ ఉత్సవ్ వేడుకలు మరపురాని అనుభూతిని కలిగిస్తున్నాయని తెలిపారు. హెలికాప్టర్ రైడ్ ద్వారా దసరా ఉత్సవాల వేడుకలు, విజయవాడ అందాలు, కృష్ణమ్మ పరవళ్ళు ఆకాశం నుంచి వీక్షించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నగరాన్ని ఆకాశం నుంచి చూసే అవకాశం పౌరులకు, సందర్శకులకు సరికొత్త అనుభూతిని ఇస్తోందన్నారు. విజయవాడ ఉత్సవాల వలన పర్యాటక రంగానికి మంచి ప్రోత్సాహం లభిస్తోందని, ఈ తరహా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశ ఆర్థిక అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకం

●లోక్‌సభ సబార్డినేట్ లెజిస్లేటివ్ కమిటీ సమావేశంలో కీలక సూచనలు చేసిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): నగరంలోని నోవాటెల్ హోటల్‌లో లోక్‌సభ సబార్డినేట్ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్ వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. సమావేశానికి దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ బ్యాంకుల ఉన్నతాధికారులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. బ్యాంకింగ్ రంగ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, రుణాల మంజూరు విధానాలు మరియు పారదర్శకత వంటి ప్రధాన అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే రుణాలు అందించడంలో బ్యాంకులు మరింత ముందుండాలని, ముఖ్యంగా చిన్న వ్యాపారులు, రైతులు, మహిళా సంఘాలు మరియు స్టార్టప్‌లు వంటి వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రుణాల మంజూరు ప్రక్రియలో పారదర్శకత తప్పనిసరి అని, ఎలాంటి ఆలస్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు వేగంగా రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. డిజిటల్ బ్యాంకింగ్ వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించి, ప్రజలు సులభంగా లావాదేవీలు జరుపుకునే వాతావరణం కల్పించాలని తెలిపారు. బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలు సమర్థవంతంగా అమలైతేనే ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాల్లో కూడా బ్యాంకింగ్ సేవలు సులభంగా చేరుకునేలా ప్రత్యేక కార్యాచరణ అవసరమని గుర్తుచేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆర్థిక సేవలు అందించడం ప్రతి బ్యాంక్ యొక్క ప్రధాన బాధ్యత. దేశ ఆర్థిక అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకం. అదే సమయంలో, సామాజిక బాధ్యతలను నిర్వర్తించడంలో కూడా బ్యాంకులు ముందుండాలి" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రజలకు చేరువైన ఆర్థిక సేవలను అందించే కొత్త మార్గదర్శకాలు రూపొందించాలని నిర్ణయించారు.

## ప్రజారోగ్యాన్ని, వైద్యరంగాన్ని విస్మరించిన వారు నేడు ఉనికికోసం రాద్ధాంతం చేయడం దారుణం : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలు.. ముఖ్యంగా మహిళల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా ప్రవేశపెట్టిన 'స్వస్థ్ నారీ – స్వశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం ఎంతో విశిష్టమైనదని, 15 రోజులు నిర్వహిస్తున్నఈ కార్యక్రమం నిజంగా పేదలకు వరమని, ప్రతిఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలో 'స్వస్థ్ నారీ – స్వశక్త్ పరివార్ అభియాన్' పథకాన్ని ప్రత్తిపాటి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరం పరిశీలించి ఆసుపత్రిలోని వైద్యసేవలపై రోగుల్ని ప్రశ్నించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత పాలకులు వైద్యరంగంలోని వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే మెడికల్ కాలేజీలపై రాద్ధాంతం చేస్తున్నారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని పూర్తిగా విస్మరించిందని, చివరకు ఎన్టీఆర్ వైద్యసేవ బకాయిలు కూడా చెల్లించకుండా నెట్ వర్క్ ఆసుపత్రులకు బకాయిలు పెట్టిందని, చివరకు సీఎం.ఆర్.ఎఫ్ సాయాన్ని కూడా నిలిపివేసిందని ప్రత్తిపాటి చెప్పారు. అలాంటి వారు మెడికల్ కాలేజీలు కట్టామని చెప్పుకుంటూ, వైద్యరంగంలో తాము చేసిన అవినీతి.. వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ఉనికి కాపాడుకోవడానికే నేడు రాద్ధాంతం చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. గత పాలకుల హయాంలో చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రి, ప్రజల ఆరోగ్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి సహకారంతో ఆసుపత్రి అభివృద్ధికి రూ.10కోట్లు కేటాయించి, ప్రహరీ నిర్మాణంతో పాటు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించామని ప్రత్తిపాటి తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది మెరుగైన వైద్యసేవలు అందించి, ప్రజలకు ఇబ్బందిలేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. పక్క నియోజకవర్గాలకు కూడా ఉపయోగపడే 100 పడకల ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యసేవలు అందితేనే ప్రజలు సంతోషిస్తారన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి ఐఏఎస్ అధికారి కృష్ణతేజ బాగా సహకరించారని ప్రత్తిపాటి చెప్పారు.

**త్వరలోనే స్విమ్స్ ఆసుపత్రి సహకారంతో చిలకలూరిపేటలో మోకాలి మార్పిడి చికిత్సల ఉచిత వైద్యశిబిరం..**

గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో అందించే ఉచిత వైద్యసేవల్ని ఇక్కడి వైద్యసిబ్బంది వినియోగించుకోవాలని, అత్యవసరమైన చికిత్సలకోసం వచ్చేవారిని, ముఖ్యంగా క్యాన్సర్ రోగుల్ని గుంటూరు నాట్కో వైద్యకేంద్రానికి రిఫర్ చేయాలన్నారు. అక్కడ క్యాన్సర్ చికిత్సను ఉచితంగా అందిస్తున్నారని, ఆ సేవలు పేదలకు దక్కేలా చూడాలని స్థానిక వైద్యసిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. నాట్కో వైద్య విభాగం డైరెక్టర్ అయిన సదాశివరావు, తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి వారి సహకారంతో త్వరలోనే చిలకలూరిపేటలో మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలకు సంబంధించి ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ ఉత్సవ్‌లో సందడి చేసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



విజయవాడ (చైతన్యరథం): శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు మరింత శోభను తీసుకువచ్చేలా విజయవాడలో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్‌లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సందడి చేశారు. సహచర పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌తో కలిసి ఉత్సవ్‌లో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రాము.. గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. తనకు అత్యంత ఆప్తుడైన విజయవాడ ఎంపీ కేశినేని చిన్నితో.... కొద్దిసేపు సరదాగా ముచ్చటించిన ఎమ్మెల్యే రాము.... విజయవాడ ఉత్సవ్‌లో కళాకారుల ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. తెలుగు వైభవాన్ని, విజయవాడ ఖ్యాతిని చాటి చెప్పేలా ఉత్సవ్ వేడుకలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఇంత గొప్ప వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. మైసూర్ దసరా ఉత్సవాలు దేశంలో ఎంత ఖ్యాతిని గడించాయో, రాబోవు కాలంలో విజయవాడ ఉత్సవ్ అంతకుమించి ఖ్యాతిని గడించాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ఇంత గొప్ప వేడుకల్లో భాగస్వామ్యం చేసిన కమిటీ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. 11 రోజులపాటు జరిగే ఉత్సవాలు అశేష ప్రజల రాకతో దిగ్విజయంగా జరగాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. వేడుకల్లో పాల్గొన్న కూటమి నేతలు, ప్రజా ప్రతినిధులు,రాష్ట్ర ప్రముఖులను ఎమ్మెల్యే రాము స్నేహపూర్వకంగా పలకరించారు.

## చిలకలూరిపేటలో స్వచ్ఛతాహి సేవా ర్యాలీ



చిలకలూరిపేట (చైతన్యరథం): చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 'స్వచ్ఛతాహి సేవా' కార్యక్రమంలో భాగంగా మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పురపాలక కమిషనర్ శ్రీహరిబాబు, డిపో మేనేజర్ రాంబాబు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి బస్టాండ్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం బస్టాండ్ ఆవరణలోని క్యాంటీన్ను వెళ్లి ఆహార పదార్థాలు, శుభ్రతను తనిఖీ చేశారు. పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. లేకపోతే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పారిశుద్ధ్య అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ సంస్థను నిలబెట్టడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- మంత్రి నారా లోకేష్ చొరవతో ఆర్డీటీ రెన్యూవల్ సాధిస్తాం
- టీడీపీ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు



వెలగపూడి (చైతన్యరథం): రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) సంస్థకు అన్ని విధాలా అండగా నిలబడి, ఆ సంస్థను నిలబెట్టడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద ఉమ్మడి అనంతపురంజిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.... ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఒక వరం. దాదాపు 4వేల గ్రామాల్లో సేవలు అందిస్తోంది. 70వేల ఇళ్లు పేదలకు నిర్మించి ఇచ్చింది. అనంతపురంజిల్లాను హార్టీకల్చర్ హబ్‌గా మార్చిన ఘనత ఆర్డీటీ సంస్థది. పేదవారి పిల్లలను దేశవిదేశాలు, ఇతర రాష్ట్రాల్లో చదివిస్తోంది. 600పడకల ఆసుపత్రిని పెట్టి బత్తలపల్లి, కనేకల్లు, కళ్యాణదుర్గం, అనంతపురం, రాయలసీమలోని ఇతర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలను ఉచితంగా అందిస్తోంది. ఎఫ్.సీ.ఆర్.ఐ రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకుంటే గత ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం చేసింది. నేడు ఆ నెపాన్ని కూటమి ప్రభుత్వంపై నెట్టేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. ఆర్డీటీకి ఎఫ్.సీ.ఆర్.ఐ రెన్యూవల్ సాధించి ఆ సంస్థను నిలబెట్టేవరకు మేం ప్రభుత్వం నుండి కృషి చేస్తాం. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆర్డీటీకి ఎఫ్.సీ.ఆర్.ఐ రెన్యూవల్ చేపిస్తాం. ఈ విషయాన్ని మంత్రి లోకేష్ ప్రధాని దృష్టికి కూడా తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం. రెన్యూవల్ వచ్చే వరకు మేం ఆర్డీటీకి అండగా నిలుస్తాం. అనంతపురంజిల్లా ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు... మేం ఆర్డీటీ సంస్థను నిలబెట్టడం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నాం. ఆర్డీటీని నిలబెట్టడం కూటమి ప్రభుత్వం బాధ్యత అని మంత్రి నారా లోకేష్ జిల్లా ప్రజలకు చెప్పాలని చెప్పారు. ఖచ్చితంగా ఆర్డీటీ సంస్థను కాపాడుకుంటాం.

## మహిళల ఆరోగ్యం కోసమే స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



మడకశిర (చైతన్యరథం): మహిళల ఆరోగ్యం కోసమే స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గుండుమల తిప్పేస్వామి వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని బుల్ల సముద్రం గ్రామంలో స్వస్థనారి సశక్త్ పరివర్ అభినయ్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం కోసమే ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. స్త్రీలు వారి ఆరోగ్య విషయం పట్ల జాగ్రత్తలు వహించాలని ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామాలలోని వైద్యులు బీపీ, షుగర్, రక్త పరీక్ష, దీర్ఘకాలిక రోగాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా స్త్రీలకు చిన్నపిల్లలకు పౌష్టికాహారాలు పంపిణీ చేయడం జరుగుతుంది. అంగన్వాడీ సెంటర్ వారు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమం మరియు చిన్న పిల్లలకు అన్నప్రాసన, కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగరాజు, జైపాల్, రవీంద్రారెడ్డి నరసేగౌడ్ ,బిజెపి నాయకులు చంద్రశేఖర్ పురుషోత్తం ముదరాజు నాయకులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబానికి శ్రీరామరక్ష

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుందని వైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలోని విలేజీ క్లినిక్‌లో స్వస్త నారీ స్వశక్తి పరివార్ అబియన వైద్యశిబిరాన్ని సర్పంచ రమాదేవి, డాక్టర్ శ్రీనివాసులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టరు మాట్లాడుతూ... క్యాన్సర్‌కు భయపడాల్సిన అవసరం లేదని, ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో సీహెచవో చంద్రారెడ్డి, సూపర్‌వైజరు వెంకటమ్మ, వైద్యసిబ్బంది జనార్ధనరావు, రాధా, శాంతి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి, స్థానిక సర్పంచ జయమ్మ పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి మాటగా మేము చెబుతున్నాం

- ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ జరుగుతుందని మంత్రి లోకేష్ హామీ
- ఈ విషయంలో ఆందోళన అవసరం లేదన్న మంత్రి సవిత, ఎమ్మెల్యేలు సునీత, కాలువ



అమరావతి / అనంతపురం (చైతన్యరథం): అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలకు ఎటువంటి ఆటంకం ఉండబోదని.. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటగా మేము చెబుతున్నామని.. అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ ను జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా కలిశారు. మంత్రి సవిత, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, దగ్గుపాటి ప్రసాద్, సురేంద్ర బాబు, ఎంఎస్ రాజు, గుమ్మనూరు జయరాంలు లోకేష్‌తో భేటి అయ్యారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కాకపోవడం వలన తలెత్తుతున్న ఇబ్బందులు గురించి మంత్రి లోకేష్‌కు వివరించారు. అలాగే దీనిపై ప్రజల్లో ఆందోళనగా ఉందని.. చాలా మంది రోడ్డెక్కి నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. ఆర్డీటీని కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిపై కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుగుతున్నాయని.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు లోకేష్ వెల్లడించారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా మంత్రి సవిత, కాలువ మాట్లాడుతూ... ఆర్డీటీ సమస్య పరిష్కారానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ సంస్థకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ జిల్లాకు ఆర్డీటీ అందిస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవన్నారు. ఆ సంస్థ ద్వారా కొన్ని లక్షల మంది బ్రతుకుతున్నారన్నారు. అందుకే ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం కూడా సీరియస్ తీసుకుందన్నారు. ఆర్డీటీ సమస్యపై ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాటగా మేము మాట ఇస్తున్నామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ... ఆర్డీటీ సంస్థని అడ్డం పెట్టుకుని వైసీపీ రాజకీయాలు చేస్తోందని.. వారు చేస్తున్న ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని ప్రజలను కోరారు. వైసీపీ నాయకులు ప్రజల్ని రెచ్చగొడుతూ రోడ్లపై వచ్చేలా చేయాలని చూస్తున్నారన్నారు. పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ... సేవ్ అనంతపురం సేవ్ ఆర్డీటీ నినాదంతో జిల్లా ఎమ్మెల్యేలు అంతా ఏకతాటిపై ఉన్నామన్నారు. ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయించే బాధ్యత కూడా తమపై ఉందన్నారు. ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్‌లు ఇప్పటికే కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నారని.. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన సానుకూలమైన నిర్ణయం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నట్టు చెప్పారు. వైసీపీ నేతలు రాజకీయ ఉనికి కోసం ఆర్డీటీ అంశాన్ని వాడుకుంటున్నారని విమర్శలు చేశారు.

## వైసీపీ ప్రభుత్వ కక్షపూరిత చర్యలు ప్రజలకు శాపంగా మారాయి

- అసెంబ్లీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- రేషన్ కార్డులు, హౌస్ మ్యాపింగ్ సమస్యల్ని వినిపించిన ఎమ్మెల్యే సునీత
- అర్హులైన అందరికీ పథకాలు అందేలా చూడాలని విజ్ఞప్తి



అనంతపురం (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో వ్యవహరించిన కక్షపూరిత చర్యలు.. నేటికీ ప్రజల్ని వెంటాడుతూనే ఉన్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ వేదికగా విమర్శలు చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో జీరో అవర్ లో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న రేషన్ కార్డుల స్థానంలో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను ఇవ్వడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో కక్షపూరితంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల రేషన్ కార్డులు, పెన్షన్లు తొలగించారన్నారు. దీని వలన ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు అందుకోలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు మంజూరవుతున్నాయని.. అయితే ఇంకా అర్హులకు రేషన్ కార్డులు రావాల్సి ఉందన్నారు. పథకాలన్నింటికీ రేషన్ కార్డులు ప్రామాణికం కావడం వలన చాలా మందికి పథకాలు అందడం లేదన్నారు. హౌస్ మ్యాపింగ్ సమస్య వలన పథకాలకు దూరమవుతున్నారన్నారు. హౌస్ మ్యాపింగ్ వియంలో గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులు, గ్రామ వాలంటీర్లు చేసిన లోపాల వల్ల సమస్యలు వచ్చాయన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు సరిగ్గా నమోదు కాకపోవడం, ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారు తల్లిదండ్రులతో కాకుండా వేరుగా ఉన్నా అవి నమోదు చేయకపోవడం, విద్యుత్ బిల్లులు ఎక్కువగా చూపి వాటిని సరిచేయకపోవడం వంటివి ఉన్నాయన్నారు. అందుకే అధ్యక్షా హౌస్ మ్యాపింగ్ తక్షణమే చేయాల్సిన అవసరం ఉందన్నారు. పౌరసరఫరాలశాఖ మంత్రి దీనిపై స్పందించి.. హౌస్ మ్యాపింగ్ చేయడానికి చర్యలు తీసుకొని తద్వారా కొత్త పింఛన్లు రావడానికి మార్గం సుగమం చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతోత్సవాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి : పల్లె సింధూరరెడ్డి

పుట్టపర్తి (చైతన్యరథం) : కోట్లాది మంది ప్రజల ఆరాధ్య దైవమైన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదిన వేడుకలు నవంబర్ మాసంలో ప్రారంభమవుతాయని, అందుకు తగిన ఏర్పాట్లకు ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ఇప్పటికే భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వందవా జయంతి వేడుకలను రాష్ట్ర పండుగ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రికి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడలో జరుగుతున్న శాసన సభ సమావేశాల సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రశ్నోత్తరాల సమయంలో మంగళవారం అసెంబ్లీలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జన్మదిన వేడుకల సందర్భంగా నిధుల మంజూరు, అభివృద్ధి పనులు, వసతి ఏర్పాట్లపై ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతోత్సవాలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీతో పాటు దేశ విదేశాల నుంచి వివిఐపీలు వీఐపీలు పలు దేశాలకు చెందిన అధినేతలు, గవర్నర్లు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు విచ్చేస్తున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమని ఈ ప్రాంతానికి ప్రపంచ దేశాల నుంచి సత్యసాయి బాబా 100 జన్మదిన వేడుకలకు సుమారు 10 లక్షలకు పైగా బాబా భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందుకు పుట్టపర్తిలో పలు అభివృద్ధి పనులు రోడ్లు, డ్రైనేజీ త్రాగునీరు, వైద్యం, విద్యుత్, పుట్టపర్తి చిత్రావతి సుందరీకరణ పనులకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి రూ.105 కోట్లతో డీపీఆర్ ప్రాజెక్టు పంపడం జరిగిందని వెల్లడించారు.

# జీఎస్టీతో 2.0తో ఇంటింటా పొదుపు పండుగ

**-ఈసారి దసరాకు సంస్కరణల జోష్**
**-దేశ ప్రజలకు 2.5 లక్షల కోట్ల లబ్ధి**
**-జీఎస్టీ బచత్ ఉత్సవ్ పేరిట ప్రధాని లేఖ**




న్యూఢిల్లీ: జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రతి ఇంటా పొదుపు పెరిగి, వ్యాపారాలకు ఊతం లభించనుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి రాష్ట్రం ప్రగతిలో పరుగులు పెడుతుందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు సోమవారం నుంచి దేశమంతా అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' పేరిట దేశ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. నవరాత్రుల తొలిరోజు బచత్ ఉత్సవ్‌లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇటానగర్‌లోని ఇందిరాగాంధీ పార్కు ప్రాంతంలో తాను వ్యాపారులతో జరిపిన సంభాషణ ఫొటోలను 'ఎక్స్'లో ఆయన పంచుకున్నరు. "నవరాత్రులు మొదలయ్యాయి. ప్రతి కుటుంబానికీ ఈ సందర్భంగా మంచి జరగాలని కోరుకుంటున్నాను. దసరా ఈసారి మీ ఇంటికి రెట్టింపు ఆనందాలను తీసుకురానుంది. జీఎస్టీ 2.0 అమలులోకి రావడమే ఇందుకు కారణం. ప్రతి కుటుంబంలో పొదుపు పండుగ మొదలైంది. రైతులు, మహిళలు, యువత, పేదల నుంచి మధ్యతరగతి, వ్యాపారులు, చిన్న వర్తకుల (ఎంఎస్ఎంఈ)ల వరకు.. సమాజంలోని ప్రతి వర్గమూ ఈ సంస్కరణలతో ప్రత్యక్షంగానూ, పరోక్షంగా లబ్ధి పొందనుంది. ప్రతి ఒక్కరికీ వికాసం.. మదుపులో గొప్ప వృద్ధి....ప్రతి రాష్ట్రమూ, ప్రాంత అభివృద్ధి వేగవంతం అవుతుంద న్నారు. నాలుగు శ్లాబులుగా ఉన్న జీఎస్టీ రేట్లను రెండు శ్లాబులకు కుదించడం వల్ల సామాన్యులు వినియోగించే నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయి" అని తెలిపారు. ఆహార ఉత్పత్తులు, ఔషధాలు, సబ్బులు, టూత్‌పేస్టులు, బీమా ఇంకా మరికొన్ని వస్తువులు, సేవలపై జీరో జీఎస్టీ లేదా ఐదుశాతం నామమాత్రం పన్ను మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. వంటింటి ఖర్చులు తగ్గడం మహిళలకు ఊరటని ఇస్తోందన్నారు. గత ఐదేళ్లలో 25 కోట్లమంది దారిద్ర్యరేఖ నుంచి బయటకు వచ్చారని ప్రధాని తెలిపారు.

ఆదాయ పన్నుల్లో మినహాయింపుల వల్ల 12 లక్షల వార్షికాదాయంపై పన్ను చెల్లించాల్సిన పనిలేదని, దీనివల్ల మధ్యతరగతి బలోపేతమైందని తెలిపారు. "ఆదాయ పన్నుల్లో మినహాయింపులు, జీఎస్టీ సంస్కరణల లబ్ధిని కూడా కలుపుకొంటే దేశప్రజలకు 2.5 లక్షల కోట్ల లబ్ధి చేకూరనుంది. ఇంటి ఖర్చుల తగ్గి, పొదుపు పెరగడం వల్ల సొంతిల్లు ఏర్పాటు చేసుకోవచ్చు. కొత్త వాహనాలు, వివిధ రకాల ఉపకర ణాలు కొనుగోలు చేయవచ్చు. సరదాగా కుటుంబంతో బయటకు వెళ్లి ఇష్టమైన ఆహారం తీసుకోవచ్చు. విహార యాత్రలకు ప్రణాళికలు రచించవచని తెలిపా రు. జీఎస్టీ ప్రయాణం 2017లో మొదలయిం దన్న ఆయన, సాలెగూడులా తయారైన బహు పన్నుల చెల్లింపు చిక్కుల నుంచి వ్యాపారాలకు, పౌరులకు దీనివల్ల ఊరట అందించిందన్నారు. ఇదంతా 'వికసిత్ భారత్-2047' లక్ష్యసాధనలో భాగంగా ఆత్మనిర్భర్ భారత్‌కు బాటలు వేస్తూ స్థానిక ఉత్పత్తి రంగానికి జీఎస్టీ ఊతం ఇవ్వనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మేడిన్ ఇండియా ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలను కోరారు. "మేడిన్ ఇండియా ఉత్పత్తులనే విక్రయించాలని దుకాణదారులను, వ్యాపారులను కోరుతున్నాను. కొనేదీ, అమ్మేదీ స్వదేశీయే కావాలి. స్థానిక ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.



విమానం ల్యాండింగ్ గేర్‌లో దాక్కుని

## భారత్‌కు అప్ఘాన్ బాలుడు

కామ్ ఎయిర్ ప్లేన్‌లోని ల్యాండింగ్ గేర్ కంపార్ట్‌మెంట్‌లో ఆ బాలుడు అప్ఘానిస్థాన్ నుంచి ఇక్కడకు వచ్చాడు. అతడిని కుందుజ్ ప్రాంతానికి చెందిన వాడిగా అధికారులు గుర్తించారు. టిక్కెట్, ఇతర అనుమతులేవీ లేకుండా అక్రమంగా భారత్‌కు వచ్చాడని అన్నారు. ఉదయం 11.10 గంటల సమయంలో విమానం ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండ్ య్యాక అధికారులు బాలుడిని గుర్తించారు. విమానానికి సమీపంలో తచ్చాడుతూ తిరుగుతున్న అతడు సిబ్బంది కంట పడ్డాడు. అతడిని చూడగానే ఒకింత ఆశ్చర్యపోయిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత కామ్ ఎయిర్ సిబ్బంది కూడా విమానంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ల్యాండింగ్ గేర్ కంపార్ట్‌మెంట్‌లో చిన్న ఆడియో స్పీకర్ కనిపించింది. ప్రయాణ సమయంలో తాను ఈ కంపార్ట్‌మెంట్‌లోనే దాక్కున్నట్టు బాలుడు సెక్యూరిటీకి చెప్పారు. ల్యాండింగ్ గేర్‌లో అత్యంత కఠిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని అధికారులు తెలిపారు. జర్నీ సమయంలో అక్కడ గాలి పీడనం, ఉష్ణోగ్రతల్లో తీవ్ర మార్పులు ఉంటాయని, వీటిని తట్టుకుని బాలుడు ప్రాణాలతో ఉన్నాడంటే అద్భుతమేనని కామెంట్ చేశారు. అతడిని ప్రశ్నించిన అనంతరం అధికారులు మరో విమానంలో వెనక్కు పంపించేశారు. కామ్ ఎయిర్‌కు చెందిన ఆర్‌క్యూ-4402 విమానంలో అతడు తిరుగు ప్రయాణమయ్యాడు.

## విగ్రహాలకు ప్రజల డబ్బు వాడొద్దు..

**డీఎంకే ప్రభుత్వానికి షాక్ ఇచ్చిన సుప్రీంకోర్టు**

తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎమ్‌కే ప్రభుత్వానికి భారత అత్యున్నత న్యాయస్థానం షాక్ ఇచ్చింది. ప్రభుత్వ ప్రతిపాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. విగ్రహాల ఏర్పాటు కోసం ప్రజల సొమ్మువాడొద్దని ఆదేశించింది. 'మీ మాజీ నాయకులను కీర్తించటం కోసం ప్రజా ధనాన్ని ఎందుకు వాడుతున్నారు. ఇందుకు అనుమతి లేదు' అని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, ప్రశాంత్ కుమార్ మిశ్రా స్పష్టం చేశారు. తమిళనాడు ప్రభుత్వం తిరునెల్వేలి జిల్లా వల్లియూర్ కూరగాయల మార్కెట్ ప్రవేశ ద్వారం ముందు దివంగత నేత కరుణానిధి విగ్రహం ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం 30 లక్షల దాకా ఖర్చు పెట్టింది. దీనిని వ్యతిరేకిస్తూ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. పబ్లిక్ ప్రదేశాల్లో విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వకూడదని హైకోర్టు పేర్కొంది. కొన్ని సందర్భాల్లో విగ్రహాల కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపింది. విగ్రహ ఏర్పాటును ఆపాలని తీర్పు నిచ్చింది. అయితే ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయగా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పుకు బెంచ్ మద్దతు ఇచ్చింది. స్పెషల్ లీవ్ పిటిషన్‌ను వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఊరట కావాలనుకుంటే.. అవసరం అనుకుంటేనే హైకోర్టును ఆశ్రయించాలని సూచించారు.

### యువత నిరుద్యోగ సమస్యకు

# ఓటు చోరీనే కారణం: రాహుల్



న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ 'ఓటు చోరీ'కి పాల్పడుతోందంటూ పదేపదే విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తాజాగా దేశంలోని యువత నిరుద్యోగానికీ, ఓటు చోరీకి ముడిపెట్టి విమర్శలు చేశారు. బీజేపీ చేస్తున్న ఓటు చోరీ ఫలితంగానే దేశంలోని యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని అన్నారు. ప్రజ సమస్యలను కేంద్రం పట్టించు కోవడం లేదని, కేవలం సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని అధికారంలో కొనసాగుతోందని ఆరోపించారు. 'ఈ దేశంలోని యువత ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య నిరుద్యోగం. దీనికి ఓటుచోరీతో నేరుగా ప్రమేయం ఉంది. ఏ ప్రభుత్వమైనా ప్రజావిశ్వాసం పొంది గెలిచినట్లయితే యువతకు ఉపాధి, అవకాశాలు కల్పించేందుకు తొలి ప్రాధాన్యత ఇస్తుంది. కానీ బీజేపీ నిజాయితీగా ఎన్నికల్లో గెలువదు. ఓట్లు చోరీ చేస్తోందని 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. సంస్థలను బీజేపీ గుప్పిట్లో పెట్టుకోవడం వల్ల ఉద్యోగాలు తగ్గి రిక్రూట్‌మెంట్ ప్రక్రియ కుప్పకూలిందని, యువకుల భవిష్యత్‌ను చీకట్లోకి గెంటుతున్నారని ఆరోపించారు.

# రైల్వే సరికొత్త ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ




ఢిల్లీ: దేశవ్యాప్తంగా రోజూ లక్షలాది మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తోన్న రైల్వేశాఖ చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ పాత విధానంలోనే సిగ్నలింగ్ వ్యవస్థను అమలు చేస్తోంది. దీని వల్ల ఓ ట్రాక్‌పై ఓ రైలు స్టేషన్ నుంచి బయలు దేరి తర్వాతి స్టేషన్‌ను దాటే వరకు ఆ మార్గంలో మరో రైలును అనుమతించరు. దీంతో ప్రయాణి కులు అవస్థలు పడుతుంటారు. ఈ విధంగా రైలు ప్రయాణాల్లో ఆలస్యాన్ని నివారించడానికి రైల్వేశాఖ సరికొత్త ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తోంది. దీనిపై రైల్వే అధికారి నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. కొత్త సిగ్నలింగ్ వ్యవస్థలో ఒక స్టేషన్ నుంచి మరొక స్టేషన్కు క్రమం తప్పకుండా సిగ్నల్స్ చేరుతాయన్నారు. దీనివల్ల ఒక రైలు సిగ్నల్‌ను దాటగానే.. మరో రైలు సిగ్నల్‌ను అందుకుని ట్రాక్‌పైకి వస్తుందన్నారు. గతంలో మొదటి రైలు బ్లాక్ సెక్షన్‌ను దాటే వరకు మరొక రైలును అనుమతించే అవకాశం ఉండేది కాదన్నారు. కొత్త వ్యవస్థతో తక్కువ సమయంలో ప్రయాణికులకు ఎక్కువ రైళ్లను అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు. ఆటోమేటిక్ వ్యవస్థ వల్ల రైలు ప్రమాదాలు కూడా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు. ఇటీవల ప్రయోగపూర్వకంగా తూర్పు కోస్ట్ రైల్వే తాల్చేర్-పరదీప్ ఫ్రైట్ కారిడార్‌లోని కటక్-పరదీప్ ప్రాంతాల మధ్య ఈ అత్యాధునిక సిగ్నలింగ్ వ్యవస్థను విజయవంతంగా ప్రారంభించింది. ఈ ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ వల్ల రైల్వే సేవల కోసం మానవులపై ఆధారపడడం తగ్గడమే కాకుండా.. ప్రయాణికుల భద్రత, రైలు ప్రమాదాల తగ్గుదల, రైళ్లు ఆలస్యం కాకుండా సరైన సమయానికి గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం వంటి లాభాలు ఉంటాయని రైల్వే అధికారి నవీన్‌కుమార్ తెలిపారు. వాణిజ్యానికి సంబంధించిన ఎగుమతులు, దిగుమతులు త్వరితగతిన జరగడంతో దేశ ఆర్థిక పరిస్థితి సైతం మెరుగవుతుందన్నారు.

# చైనాతో జాగ్రత్త..టిబెట్ మాజీ ప్రధాని హెచ్చరిక



న్యూఢిల్లీ: ప్రవాసంలో ఉన్న టిబెటన్ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ లోబ్సాంగ్ సంగే సంచలన విషయం వెల్లడించారు. చైనాతో భారత్ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయం భారతీయ రాజకీయ నేతలను ప్రభావితం చేసేందుకు చురుకుగా ప్రయత్నిస్తుంటుందని, చివరకు ప్రభుత్వ మార్పుకు సైతం ప్రణాళిక వేస్తుందని అన్నారు. 'ఎలైట్ - ఆప్చర్ అనేది చైనా అనాదిగా అనుసరిస్తున్న వ్యూహం' అని ఎన్డీటీవీకి ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. 'దేశంలోని ప్రముఖ నేతలు, మేధావులు, వాణిజ్యవేత్తలు, పాత్రికేయులను, యూట్యూబర్లను కూడా వాళ్లు కొంటారు. ఆ విధంగానే వాళ్లు టిబెట్, జింజియాగ్, మంగోలియాలో చొరబడ్డారు. ఇండియాలోనూ అదే తరహాలో ప్రయత్నాలు సాగిస్తారు' అని లోబ్సాంగ్ సంగే అప్రమత్తం చేశారు. బీజింగ్ రాజకీయ వ్యూహాలకు చిక్కవ ద్దని భారత్‌ను హెచ్చరించారు. ఢిల్లీలో ఇటీవల జరిగిన చైనా ఎంబసీ నేషనల్ డే సెలబ్రేషన్లలో ఎవరెవరు పాల్గొన్నారో చెక్ చేసుకోవాలని సూచించారు. రాజకీయ నేతలు, వాణిజ్యవేత్తలు, ఇతరుల ఫోటోలన్నీ పరిశీలించాలన్నారు. హాజరైన అందరీ వాళ్లు కొనుగోలు చేయలేకపోవచ్చని, అయితే ప్రయత్నాలు మాత్రం చేస్తూనే ఉంటారని హెచ్చరించారు. ఇండియాకు పొరుగున ఉన్న దేశాల్లో చైనాకు తెలిగ్గా లొంగిపోయే పాలనా వ్యవస్థలు ఉండటాన్ని ఆయన ప్రస్తావించారు. నేపాల్‌లో ఒక పార్టీ చైనాకు బహిరంగంగానే అనుకూలంగా వ్యవహరించే పార్టీ, మరొకటి ఇండియాకు అనుకూలమైన పార్టీ ఉన్నాయని, శ్రీలంక, బంగ్లాదేశ్, మాల్దీవుల్లో పాలకవర్గ ప్రముఖులను చైనా ప్రభావితం చేస్తుంటుందని, పాకిస్తాన్‌లో అన్ని రాజకీయ పార్టీలు చైనాకు మద్దతు నిస్తుంటాయని చెప్పారు. చైనా అనుసరించే ఎలైట్ క్యాప్చర్ వ్యూహం ఇదేనని చెప్పారు. చైనా వ్యూహం దక్షిణాసియా దాటి విస్తరించి ఉందని సంగే తెలిపారు. చైనాను పొగిడిన వారు ఆ తర్వాత చైనా కంపెనీల్లో లక్ష డాలర్లు, అంతకు మించిన వేతనాలతో డైరెక్టర్లు అయ్యారని చెప్పారు.

# గాజాపై ట్రంప్ వ్యూహాత్మక ప్రణాళిక

## - ముస్లిం దేశాలతో లోతైన చర్చలు



అరబ్, ముస్లిం దేశాధినేతలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గాజా యుద్ధం ముగింపునకు అవసరమైన ప్రణాళికను తెలియజేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తర్వాత అక్కడ పాలన ఎలా ఉండాలన్న అంశాలు కూడా దీనిలో ఉన్నట్లు యాక్సియోస్ కథనంలో పేర్కొంది. సౌదీ, యూఏఈ, ఖతార్, ఈజిప్ట్, జోర్డాన్, తుర్కియే, ఇండోనేసియా, పాకిస్థాన్ నేతలతో ట్రంప్ మంగళవారం చర్చలు జరపనున్నారు. అర్జెంటుగా గాజా యుద్ధాన్ని ఆపేందుకు ట్రంప్ ఈ ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. శాంతికి అవసరమైన ప్రతి అంశాన్ని కచ్చితంగా పరిశీలించాలని ఆయన సోమవారం వ్యాఖ్యానించారు. ప్రాంతీయ భాగస్వాములతో కలిసి వాషింగ్టన్ పనిచేస్తోందన్నారు.

**ఆ ప్లాన్ ఏమిటీ..?**

ట్రంప్ కార్యవర్గ ప్రణాళిక ముఖ్యంగా మూడు అంశాలు కేంద్రంగా తయారుచేశారు. బందీలను విడిచిపెట్టడం, గాజానుంచి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణపై చర్చించడం, హమాస్ పాత్ర లేకుండా యుద్ధానంతరం గాజా నిర్వహణ వ్యవస్థను. ఏర్పాటుచేయడం ప్రధానమైనవి. అరబ్, ముస్లిం దేశాలు గాజాలో శాంతికోసం దళాలను, పునర్నిర్మాణం కోసం నిధులు సమకూర్చాలని అమెరికా కోరుకుంటోంది.

ఈ ప్రణాళికలో చేరేందుకు ఇప్పటికే ఇండోనేసియా సుముఖత వ్యక్తంచేసింది. అంతర్జాతీయ దళాలతో కలిసి తమ సేనలు పనిచేసేందుకు పంపుతామని ఆ దేశం పేర్కొన్నట్టు కథనాలు వస్తున్నాయి. మరోవైపు అల్‌రంటిస్సి ఆస్పత్రి, మరో నేత్ర వైద్యశాలలో సేవలు సస్పెండ్ చేయాలని ఇజ్రాయెల్ ఒత్తిడి చేస్తోందని గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. నగరంలోని ఏ ఆసుపత్రి సురక్షితంగా లేదని పేర్కొంది. మరోవైపు ఇజ్రాయెల్ ట్యాంకులు ఉత్తర, దక్షిణ గాజాలోకి చొచ్చుకొస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. చాలాచోట్ల ఇళ్లను ఇవి ధ్వంసం చేస్తున్నట్టు పేర్కొన్నారు. మరోవైపు జోర్డాన్ తమ ఫీల్డ్ హాస్పిటల్‌ను గాజా నుంచి ఖాన్ యూనిస్కు తరలిస్తున్నట్టుపేర్కొంది. ఇప్పటికే ఇజ్రాయెల్ దాడుల్లో పరికరాలు దెబ్బతిన్నట్లు పేర్కొంది. మరోవైపు పాలస్తీనా ప్రత్యేక దేశంగా ఏర్పడటానికి మద్దతునిస్తూ ఐరాసలో పలువురు దేశాధినేతలు ప్రకటనలు చేశారు. ఫ్రాన్స్ అధినేత మేక్రాన్ మాట్లాడుతూ తమ దేశం పాలస్తీనాను అధికారికంగా గుర్తిస్తుందని ప్రకటించారు. శాంతికి కచ్చితంగా అవసరమైన మార్గం సిద్ధం చేయాలన్నారు.

ఇజ్రాయెల్‌తో కుమ్మక్కు అయ్యారని ఆరోపిస్తూ ముగ్గురు పాలస్తీనావాసులను హమాస్ దళాలు బహిరంగంగా కాల్చి చంపాయి. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకుంది. మాస్కులు ధరించిన హమాస్ సభ్యులు దుశ్చర్యకు పాల్పడ్డారు. ఇది షిఫా హాస్పిటల్ బయట చోటుచేసుకొంది. ముందు ఆ ముగ్గురు పౌరుల కళ్లకు గంతలు కట్టి.. ప్రజలు చూస్తుండగానే వారిపై పలుమార్లు కాల్పులు జరిపారు. ఇజ్రాయెల్‌తో కుమ్మక్కైన వారికి మృత్యుదండన విధిస్తామని బెదిరించారు.

# భారత్‌తో బంధం కీలకం

## జైశంకర్‌తో భేటీ అనంతరం రూబియో వ్యాఖ్య



భారత దిగుమతులపై అమెరికా విధించిన భారీ సుంకాల నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా, భారత విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, జై శంకర్‌లు భేటీ అయ్యారు. న్యూయార్క్ ప్యాలెస్‌లో 80వ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం నేపథ్యంలో వీరి భేటీ జరిగింది. 'యూఎన్జీఏలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమయ్యాను. వాణిజ్యం, రక్షణ, ఔషధాలువంటి కీలకమైన అంశాలపై మేము ద్వైపాక్షిక చర్చలు జరిపాం' అని రూబియో ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇక, భారత్‌తో సంబంధాలు యూఎస్‌కు కీలకమని రూబియో పేర్కొన్నారని ఆ దేశ విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిసింది. క్వాడ్‌తోసహా ఇండో– పసిఫిక్ ప్రాంతాలను ప్రోత్సహించేందుకు కలిసి పనిచేసేందుకు రూబియో, జైశంకర్లు అంగీకరించారని వెల్లడించింది. రూబియోతో భేటీ కావడం ఆనందంగా ఉందంటూ జైశంకర్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. అనేక అంతర్జాతీయ, ద్వైపాక్షిక అంశాలపై తమ మధ్య సంభాషణలు జరిగినట్టు తెలిపారు. ప్రాధాన్యరంగాల్లో పురోగతి సాధించేందుకు నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని తాము నిర్ణయించుకున్నామని వెల్లడించారు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మండిపడ్డారు. దీంతో భారత దిగుమతులపై పెద్దఎత్తున సుంకాలు విధించారు. ఈ సుంకాల విధింపు నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం వాణిజ్య ఒప్పందం కోసం ఇరుదేశాల ప్రతినిధులు చర్చలు జరుగుతున్నాయి. ఈక్రమంలో జైశంకర్, రూబియోలు సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# చైనా టాప్ సైంటిస్ట్ అరెస్ట్

## అవినీతి ఆరోపణలు కారణమంటూ కథనాలు



చైనాలో కీలక వ్యక్తుల అరెస్టులు కొనసాగుతు న్నాయి. తాజాగా ఆ దేశ ఆయుధ వ్యవస్థల కోసం సెమీకండె క్టర్లను తయారు చేసిన అత్యున్నత శాస్త్రవేత్త యూ ఫాక్సిన్ అవినీతి ఆరోపణలపై అరెస్ట య్యారు. ఆయనకు చెందిన ఝిజియాంగ్ మైక్రోవేవ్ టెక్నాలజీ కంపెనీ ఈ విషయాన్ని వెల్లడించింది. సెప్టెంబర్ 21న తమ చైర్మన్ పాక్సిన్‌ను ది సూపర్‌వైజరీ కమిషన్ ఆఫ్ హవాంగ్హా అదుపులోకి తీసుకొన్నట్టు ఝిజియాంగ్ సంస్థ పేర్కొంది. ఈ విషయాన్ని సౌత్‌చైనా మార్నింగ్ పోస్టు కథనంలో వెల్లడించింది. ఫాక్సిన్ రీజియాంగ్ యూనివర్శిటీలోని ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్ స్కూల్లో ప్రొఫెసర్‌గా కూడా పనిచేస్తున్నారు. ఆయన మైక్రోవేవ్ అండ్ మిల్లీమీటర్ వేవ్ రేడియో ఫ్రీక్వెన్సీ టెక్నాలజీలో నిపుణుడు. కమ్యూనికేషన్, నేవిగేషన్, రాడార్ టెక్నాలజీలో ఆయన ఎన్నో పరిశోధనలు చేశారు. దీంతోపాటు గాలియం నైట్రేడ్, గాలియమ్ ఆర్సెనైడ్ సెమీకండెక్టర్లకు అవసరమైన మెటీరియల్‌ను ప్రాసెస్ చేయడంపై కూడా పాక్సిన్ పనిచేశారు. తాత్కాలికంగా ఆయన తన విధులకు అందుబాటులో ఉండరని సదరు సంస్థ పేర్కొంది. డైరెక్టర్లు, సీనియర్ మేనేజ్మెంట్ రోజువారీ విధులు నిర్వహిస్తుందని చెప్పింది. కమ్యూనికేషన్లు, ఉపగ్రహాలకు సర్క్యూట్లు, రాడార్లవంటి వాటిని ఈ సంస్థ తయారు చేస్తుంది. దీని చిప్స్‌ను చైనా సైన్యం విస్తృతంగా వినియోగిస్తోంది. మరోవైపు 2012లో చైనా అధ్యక్ష పదవి చేపట్టిన నాటినుంచి జిన్ పింగ్ వరుసగా అవినీతిపై నియంత్రణచర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మంత్రులు, సీనియర్ జనరల్స్‌ను అరెస్టు చేయించారు.

# కార్గో నౌకనుంచి పడి భారతీయుడి గల్లంతు



సముద్రంలో ప్రయాణిస్తున్న కార్గో నౌకనుంచి పడిపోయి ఓ భారతీయుడు గల్లంతైనట్టు తెలుస్తోంది. మాల్దీవులు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్టు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. భారతీయ జెండాతోవున్న ఎంఎస్సీ దౌలా నౌక సోమవారం మాల్దీవుల సమీపంలో ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో ఆ నౌకలో పనిచేస్తున్న సిబ్బంది ఒకరు ప్రమాదవశాత్తూ సముద్రంలో పడిపోయారు. మాల్దీవుల జాతీయ రక్షణ దళానికి సమాచారం అందిన వెంటనే సిబ్బంది అక్కడికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. గల్లంతైన వ్యక్తి కోసం కోస్ట్‌గార్డ్ అధికారులు గాలింపు చర్యలు ప్రారంభించారు. దాదాపు 8 గంటలనుంచి గాలిస్తున్నా.. ఆ వ్యక్తి ఆచూకీ తెలియలేదని అధికారులు పేర్కొన్నారు. పడిపోయిన వ్యక్తికి సంబంధించిన వివరాలు ఏమీ వెల్లడించలేదు. అతడు ఎలా పడిపోయాడనే విషయాన్నీ తెలపలేదు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు.

# రష్యా.. మరింత దూకుడు!

## - దొనెట్స్క్ ఆక్రమణ దిశగా మాస్కో సేనలు

అమెరికా శాంతి ప్రయత్నాలు చేస్తుంటే.. రష్యా దూకుడు పెంచుతోంది. ఉక్రెయిన్ తూర్పు ప్రాంతమైన దొనెట్స్క్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవడానికి మాస్కో ప్రయత్నాలు వేగవంతం చేసింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 70శాతం భూభాగంపై క్రెమ్లిన్ పట్టు సాధించింది. మిగిలిన 30శాతం కలిపేసుకోవాలని భావిస్తోంది. పారిశ్రామికరంగానికి గుండెకాయ వంటి దొనెట్స్క్‌ను ఉక్రెయిన్ కోల్పోతే ఇబ్బందులు తప్పవు. యుద్ధం మొదలైన నాటినుంచి దీనికోసమే పోరాటం జరుగుతోంది. ఇక్కడ ఫోర్ట్రెస్ బెల్ట్‌గా పిలిచే నాలుగు నగరాలకే ఇన్నాళ్లూ ఉక్రెయిన్ దళాలను రష్యా పరిమితం చేసింది. ఇక్కడ చాలా రోజులనుంచి మాస్కో దళాలను కీవ్ సేనలు నిలువరిస్తున్నాయి. కానీ, దళాల సరఫరా కొరత.. ఇతర గందరగోళ పరిస్థితులు రష్యా సేనలకు అనువుగా మారాయి. ఫలితంగా వీటి నుంచి ఉక్రెయిన్ సేనలను వెనక్కి నెట్టే యత్నాలను రష్యా తీవ్రతరం చేసింది.

భఖ్ముత్, ఛాసివ్యార్‌వంటి చోట్ల జరిగిన యుద్ధాల్లో తీవ్రంగా నష్టపోవడంతో రష్యా.. తాజాగా వ్యూహాలను మార్చింది. ఇప్పుడు లక్ష్యానికి చుట్టుపక్కల ఒత్తిడి పెంచడంతో పాటు.. చిన్న బృందాలుగా ఉక్రెయిన్



సైనిక యూనిట్ల మధ్య గ్యాప్‌లో చొరబడుతున్నారు. వీటిల్లో కొన్ని బృందాలు విజయం సాధిస్తున్నాయి. ఖాళీగా ఉన్న ఇళ్లు, బేస్మెంట్లను ఆక్రమించడం, ఉక్రెయిన్ సేనలకు వెళ్లే సరఫరాలను అడ్డుకోవడం వంటివి చేస్తున్నారు. అయితే వీటిల్లో మాస్కో సేనలు అధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారని ఉక్రెయిన్కు చెందిన సైనిక నిపుణులు చెబుతున్నారు. మరోవైపు రష్యా డ్రోన్లు, గ్లైడ్ బాంబుల సాయంతో ఉక్రెయిన్ సప్లై మార్గాలను దెబ్బతీస్తోంది. దీంతో సరిహద్దులకు సరకులు, ఆయుధాలు చేరకపోవడంతో కీవ్ సేనలు బలహీనపడుతన్నాయి.

ఈ ఏడాది వేసవిలో రష్యా దళాలు దొనెట్స్క్ ఉత్తర, దక్షిణ సరిహద్దులపై దాడులు తీవ్రతరం చేశాయి. సప్లై లైన్లను దెబ్బతీసి.. ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టాలన్నదే మాస్కో దళాల లక్ష్యమని సైనిక నిపుణులు పేర్కొంటున్నారు. ఉత్తర దొనెట్స్క్ లేమన్ పట్టణం చాలా కీలకమైంది. ముఖ్యమైన రైల్వే లింకులు ఇక్కడినుంచే ఉన్నాయి. దీనికి తోడు పట్టణంలో డజన్లకొద్దీ బాంబు షెల్టర్లు, బేస్మెంట్లు ఉన్నాయి. దీనిని రష్యా స్వాధీనం చేసుకొంటే ఇక్కడ బలగాలను సిద్ధంచేసి.. సివెరెస్కీ దొనెట్స్క్ నదిని దాటేందుకు యత్నిస్తుందని ఉక్రెయిన్ అనుమానిస్తోంది. మరోవైపు పోక్రోవస్క్ నగరాన్ని స్వాధీనం చేసుకొనేందుకు మాస్కో సేనలు ముందుకు కదులుతున్నాయి. ఇది వారి స్వాధీనమైతే.. చాలావరకు దొనెట్స్క్ ప్రాంతం రష్యా కిందకు వెళ్లిపోయే అవకాశం ఉందని ఉక్రెయిన్ నిపుణులు అంటున్నారు.

## ఆసియా కప్ సూపర్-4లో

# నేడు బంగ్లాతో భారత్ ఢీ

ఆసియాకప్ -2025లో టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన టీమిండియా బుధవారం సూపర్-4 మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. భారీ అంచనాలతో టోర్నీలో అడుగుపెట్టిన భారత్ అందుకు తగినట్లుగానే అదరగొడుతోంది. సూపర్- 4లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టీమిండియా తన రెండో మ్యాచ్‌లో దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో ఆడనుంది. ఈ నేపథ్యంలో గతంలో జరిగిన ఆసియా కప్ టోర్నీల్లో ఈ రెండు జట్లు తలపడిన సందర్భాల్లో టీమిండియాదే పైచేయిగా ఉంది. ఇప్పటి వరకు భారత్ అత్యధికంగా ఎనిమిది సార్లు ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో టోర్నీ విజేతగా నిలిస్తే.. ఒకసారి టీ20 ఫార్మాట్లో కప్పు గెలుచుకుంది. ఇక బంగ్లాదేశ్ విషయానికొస్తే.. ఇప్పటి వరకు మూడు సార్లు ఫైనల్ కు చేరుకుంది. కానీ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. ఆసియా కప్ వేదికగా ఇప్పటి వరకు ఇండియా, బంగ్లాదేశ్ 15 సార్లు ముఖాముఖి పోటీ పడ్డాయి. వీటిలో ఏకంగా 13 మ్యాచుల్లో ఇండియా విజయం సాధిస్తే.. కేవలం 2 మ్యాచుల్లోనే బంగ్లాదేశ్ గెలుపొందింది. ఈ రెండు కూడా వన్డే ఫార్మాట్లో జరిగిన మ్యాచ్‌లే కావటం



గమనార్హం. ఆసియా కప్ మొదట్లో వన్డే ఫార్మాట్లోనే జరిగింది. కానీ 2016లో మొదటిసారిగా టీ20 ఫార్మాట్‌లో నిర్వహించారు. అప్పుడు ఆసియా కప్‌లో ఇండియా, బంగ్లాదేశ్ రెండుసార్లు తలపడ్డాయి. రెండుసార్లూ టీమిండియానే విజేతగా నిలిచింది. తర్వాత 2022లో మరోసారి టీ20 ఫార్మాట్లో జరిగింది. అయితే అప్పుడు టీమిండియా, బంగ్లాదేశ్ మధ్య పోరు జరగలేదు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే (2025) టీ20 ఫార్మాట్‌లో మ్యాచులు జరుగుతున్నాయి. అంటే ఆసియా కప్‌లో టీ20 ఫార్మాట్లో ఇప్పటి వరకు ఈ రెండు జట్లు రెండు సార్లు తలపడగా రెండు సార్లూ భారత విజయం సాధించటం గమనార్హం.

**తక్కువగా అంచనా వేయలేం..**

గత రికార్డుల ప్రకారం ఇండియానే ఫేవరెట్.. అయినప్పటికీ టీ20ల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. దానికి ఈ ఆసియా కప్‌లో ఇండియా, ఒమన్ కు మధ్య జరిగిన మ్యాచే ఉదాహరణ. ఆ మ్యాచ్లో ఒమన్.. ఇండియా బౌలర్లను దీటుగా ఎదుర్కొని గట్టి పోటీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌ను తక్కువ అంచనా వేయడానికి లేదు. అయితే సూపర్ 4లో టీమిండియా.. పాకిస్థాన్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి.. మంచి జోష్ మీద కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ మీద కూడా భారత జట్టు ఘన విజయం సాధించాలని ఇండియా అభిమానులు కోరుకుంటున్నారు.

# మ్యాచ్‌కు ముందే జట్టునుంచి వైదొలగిన శ్రేయస్

### సిరాజ్, ప్రసిద్ధ్ విఫలం - ఆస్ట్రేలియా -ఏ 350/9

భారత-ఏ జట్టుతో మంగళవారం లక్నోలోని ఏకానా స్టేడియంలో మొదలైన రెండో అనధికార టెస్ట్‌లో తొలి రోజు ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా-ఏ జట్టు తొమ్మిది వికెట్ల నష్టానికి 350 పరుగులు చేసింది. టాడ్ మర్ఫీ 29 (45 బంతులు), హెన్రీ థార్న్‌టన్ 10 (10 బంతులు) పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. %ఇదిలా ఉంటే త్వరలో వెస్టిండీస్‌తో స్వదేశంలో టెస్టు సిరీస్ నేపథ్యంలో టీమిండియా సీనియర్లు కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ కూడా ఆసీస్-'ఏ'తో మ్యాచ్‌లో బరిలోకి దిగారు. ఈ టెస్టులో టాస్ గెలిచిన ఆతిథ్య భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. భారత -ఏ జట్టులో జాతీయ జట్టు బౌలర్లు మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఆడినప్పటికీ ఏ మాత్రం ప్రభావం చూపించలేకపోయారు. ఆస్ట్రేలియా -ఏ బ్యాటర్లలో సామ్ కొన్‌స్టాస్ 74(91 బంతులు), నాథన్ మెక్‌స్వీనీ 74(162 బంతులు), ఒలివర్ పీక్ 29(39 బంతులు), జోష్ ఫిలిప్ 39(33 బంతులు), జాక్ ఎడ్వర్డ్స్ 88 (78 బంతులు) పరుగులు చేశారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్ ఐదు వికెట్లు తీయగా, సిరాజ్ 1, ప్రసిద్ధ్ 1. గుర్నూర్ బ్రార్ 2 వికెట్లు తీశారు.



తప్పుకున్న శ్రేయస్

టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఇండియా- ఏ జట్టు నుంచి వైదొలిగాడు. అతడు ఈ జట్టుకు కెప్టెన్‌గానూ వ్యవహరిస్తున్నాడు. ఆస్ట్రేలియా- ఏతో రెండో అనధికార టెస్టు ప్రారంభానికి ముందే అనూహ్యంగా అతడు జట్టు నుంచి వైదొలిగాడు. లక్నో నుంచి హడావడిగా ముంబయి వెళ్లినట్లు తెలుస్తోంది. వ్యక్తిగత కారణాలతో అతడు రెండో అనధికారిక టెస్టుకు దూరమైనట్లు సమాచారం. అతడి గైర్హాజరీలో ధ్రువ్ జురేల్ కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.

ఆస్ట్రేలియా-ఏతో ఇటీవల జరిగిన మొదటి అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. 13 బంతులు ఎదుర్కొన్న అతడు కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఆస్ట్రేలియన్ ఆఫ్ స్పిన్నర్ కోరి రోకిసియోలి బౌలింగ్లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అయితే బంతి లెగ్‌స్టంప్ అవతలకు వెళ్తున్నట్లు కనిపించింది. అయినప్పటికీ అంపైర్ ఔట్ అని ప్రకటించాడు.

అలాగే ఈ నెల ప్రారంభంలో బెంగళూరు వేదికగా జరిగిన దులీప్ ట్రోఫీ సెమీ ఫైనల్లో వెస్ట్ జోన్ తరఫున ఆడిన అయ్యర్.. సెంట్రల్ జోన్‌పై రెండు ఇన్నింగ్స్‌లో 25, 12 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరాడు. ఇటీవల కాలంలో శ్రేయస్ అయ్యర్ చెప్పుకోదగ్గ ప్రదర్శనలు చేయలేదు. అయినప్పటికీ అక్టోబర్ 2 నుంచి వెస్టిండీస్‌తో టీమ్ ఇండియా ఆడనున్న రెండు టెస్ట్‌ల హోమ్ సిరీస్‌లో మిడిల్ ఆర్డర్ స్థానం కోసం పోటీలో ఉన్నాడు.

## ఈడీ విచారణకు యువరాజ్



టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ మంగళవారం ఈడీ విచారణకు హాజరయ్యాడు. ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి వచ్చిన యువరాజ్ సింగ్‌ను విచారించిన అధికారులు అతడి వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసినందుకు అతడు ఈ విచారణను ఎదుర్కోవాల్సి వచ్చింది. అంతకుముందు అన్వేషిజైన్ అనే ఇన్‌ఫ్లూయెన్సర్ కూడా ఈడీ ఎదుట హాజరయ్యారు. ఇదే కేసులో ఈడీ అధికారులు.. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్, రాబిన్ ఉతప్పను ఇటీవలే విచారించారు. అలాగే.. నటి, టీఎంసీ ఎంపీ అయిన మిమి చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా కూడా ఈడీ ముందు హాజరయ్యారు. వీరి వాంగ్మూలాలను దర్యాప్తు సంస్థ నమోదు చేసింది. బాలీవుడ్ నటుడు సోనూ సూద్‌కు సైతం ఈడీ ఇటీవల సమన్లు జారీ చేసింది. అతడు బుధవారం (సెప్టెంబర్ 24) ఈడీ ఎదుట హాజరయ్యే అవకాశం ఉంది..

వీరంతా 1xBet బెట్టింగ్ యాప్‌నకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల పార్లమెంట్ వేదికగా ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లను నిషేదిస్తూ చట్టం చేసిన విషయం తెలిసిందే.

## సీపీఎల్ విజేత ట్రిన్‌బాగో నైట్‌రైడర్స్

కరీబియన్ ప్రీమియర్ లీగ్ (సీపీఎల్)-2025 విజేతగా ట్రిన్‌బాగో నైట్‌రైడర్స్ నిలిచింది. నైట్‌రైడర్స్ ఐదోసారి టైటిల్‌ను ఎగరేసుకుపోవటం విశేషం. ఫైనల్‌లో అమెజాన్ వారియర్స్‌పై నైట్ రైడర్స్ 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన వారియర్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 130 పరుగులు మాత్రమే చేయగా.. నైట్‌రైడర్స్ మరో 2 ఓవర్లు మిగిలుండగానే లక్ష్యాన్ని



ఛేదించింది. ఫీల్డింగ్లో నాలుగు క్యాచ్‌లు పట్టి వారియర్స్‌ను దెబ్బకొట్టిన పోలార్డ్.. బ్యాటింగ్లో మెరుపు ఇన్నింగ్స్ (12 బంతుల్లో 21: 3 సిక్సర్లు) ఆడి నైట్‌రైడర్స్ గెలుపును ఖరారు చేశాడు. ఈ ఎడిషన్ మొత్తం అదిరే ప్రదర్శన చేసినందుకు పోలార్డ్‌కి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు లభించింది. ఈ సీజన్‌లో అతను 11 ఇన్నింగ్స్ ల్లో 175 స్ట్రయిక్‌రేట్‌తో 383 పరుగులు చేశాడు. ఇందులో 36 సిక్సర్లు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో నాలుగు క్యాచ్‌లతో పొట్టి క్రికెట్లో 400 క్యాచ్‌లు అందుకున్న తొలి ఆటగాడిగా పోలార్డ్ రికార్డు నెలకొల్పాడు. 321 క్యాచ్‌లతో డేవిడ్ మిల్లర్ రెండో స్థానంలో ఉన్నాడు. విండీస్ తరఫున అంతర్జాతీయ టీ20లతో పాటు ఐపీఎల్, సీపీఎల్ తదితర టీ20 లీగ్‌లు కలిపి పోలార్డ్ ఈ అరుదైన ఘనత సాధించాడు. నైట్‌రైడర్స్ గెలుపుతో పోలార్డ్ ఖాతాలో మరో రికార్డు చేరింది. పొట్టి క్రికెట్ చరిత్రలో అత్యధిక టైటిల్స్ (18) గెలిచిన ఆటగాడిగా సహచరుడు డ్వేన్ బ్రావో (17) రికార్డును అధిగమించాడు. టైటిల్ గెలిచిన నైట్‌రైడర్స్‌కు బ్రావో కోచ్ కావడం విశేషం.

### హాంకాంగ్ సిక్సెస్‌లో..

## టీమిండియా కెప్టెన్‌గా దినేష్ కార్తీక్



భారత మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్.. హాంకాంగ్ సిక్సెస్ టోర్నమెంట్లో టీమిండియాకు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. ఈ విషయాన్ని నిర్వాహకులు మంగళవారం ధ్రువీకరించారు. ఈ టోర్నమెంట్ నవంబర్ 7న ప్రారంభం కానుంది. ఈ విషయమై దినేశ్ కార్తిక్ తన స్పందనను తెలుపుతూ.. హాంకాంగ్ సిక్సెస్ టోర్నమెంట్లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరించనుండటం.. నిజంగా నాకు దక్కిన అరుదైన గౌరవం. ఈ టోర్నీకి ఎంతో ఘనమైన చరిత్ర, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నాడు. అద్భుతమైన రికార్డులు కలిగిన ఆటగాళ్ల బృందానికి నాయకత్వం వహించడానికి నేను ఎదురుచూస్తున్నా. అభిమానులకు ఆనందం, వినోదం అందించేలా ఫియర్ లెస్ క్రికెట్ ఆడటం మనమందరం కలిసి లక్ష్యంగా పెట్టుకుందామన్నాడు. దీనిపై క్రికెట్ హాంకాంగ్ చైనా చైర్‌పర్సన్ బర్జీ ష్రాఫ్ స్పందిస్తూ.. హాంకాంగ్ సిక్సెస్- 2025 కోసం టీమ్ ఇండియా కెప్టెన్‌గా దినేశ్ కార్తీక్‌ను స్వాగతిస్తున్నందుకు మేం సంతోషిస్తున్నామన్నారు. ఇటీవలే ఐపీఎల్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన రవిచంద్రన్ అశ్విన్ సైతం టీమ్ ఇండియా తరఫున హాంకాంగ్ సిక్సెస్‌లో ఆడనున్నాడు. ఈ విషయాన్ని క్రికెట్ హాంకాంగ్ ధ్రువీకరించింది.

కాగా 1992 నుంచి నిర్వహిస్తున్న హాంకాంగ్ క్రికెట్ సిక్సెస్‌లో భారత్ ఇప్పటికి ఒకే ఒక్కసారి చాంపియన్‌గా నిలిచింది. ఇరవై ఏళ్ల క్రితం భారత జట్టు ఫైనల్లో వెస్టిండీస్ను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఇక గతేడాది రాబిన్ ఉతప్ప కెప్టెన్సీలో భారత్ కనీసం ఫైనల్ కూడా చేరలేదు. ఈ క్రమంలో తాజా ఎడిషన్‌లో కెప్టెన్‌ను మార్చడం గమనార్హం. ఇక ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన దినేశ్ కార్తిక్.. ఈ ఏడాది రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) బ్యాటింగ్ కోచ్, మెంటార్‌గా వ్యవహరించాడు. పదిహేడేళ్ల కలకు తెరదించుతూ ఆర్సీబీ ఈ ఏడాది ట్రోఫీని ముద్దాడిన విషయం తెలిసిందే.

# జుబీన్‌గార్గ్.. ఓ సంచలనం!

ప్రముఖ అస్సామీ గాయకుడు జుబీన్ గార్గ్ (52) కడపటి చూపుకోసం లక్షలాది అభిమానులు గువహటికి పోటెత్తారు. స్థానిక అర్జున్ భోగేశ్వర్ బారువా స్పోర్ట్స్ కాంప్లెక్స్ జనసంద్రమైంది. భారీగా తరలివచ్చిన అభిమానులు ఎండా వాన లెక్క చేయకుండా జుబీన్ చిత్రాలు, కటౌట్లు పట్టుకుని, ఆయన పాడిన పాటలు పాడుతూ నివాళులర్పించారు. మరోవైపు జుబీన్ గార్గ్ అంతిమయాత్ర రికార్డు సృష్టించింది. మైఖేల్ జాక్సన్, పోప్ ఫ్రాన్సిస్, క్వీన్ ఎలిజబెత్-2ల అంతిమయాత్రల తర్వాత అత్యధికమంది పాల్గొన్న ఉత్తర క్రియగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లోకి ఎక్కింది. జుబీన్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో మంగళ వారం ఉదయం పూర్తి చేశారు. గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య సహా పలువురు ప్రముఖులు జుబీన్ భౌతికకాయానికి నివాళుర్పించారు. సెప్టెంబరు 19న సింగపూర్‌లో స్కూబా డైవింగ్ చేస్తుండగా



జుబీన్ మరణించినట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. వీటిని నార్త్ ఈస్ట్ ఫెస్టివల్ నిర్వాహకులు ఖండించారు. విహార నౌకలో ప్రమాదానికి గురైన జుబీన్‌ను సింగపూర్ హాస్పిటల్‌కు తరలించారని, అక్కడే ఆయన మృతి చెందినట్టు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం భౌతికకాయాన్ని అస్సాంకు తీసుకొచ్చారు. అనంతరం గువాహటిలోని అర్జున్ భోగేశ్వర్ బారువా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అభిమానుల సందర్శనార్థం ఉంచి, అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

# చావునుంచి బయటపడ్డాను..



'కాంతార చాప్టర్-1 షూటింగ్ సమయంలో నాలుగుసార్లు తాను చనిపోయేంత ప్రమాదం జరిగిందని.. ఆ దేవుడే కాపాడాడని రిషబ్‌శెట్టి అన్నారు. స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్-1' అక్టోబర్ 2న ఆడియన్స్ ముందుకురానుంది. తాజాగా దీని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అందులో రిషబ్, రుక్మిణి వసంత్ పాల్గొన్నారు. కాంతార షూటింగ్‌లో జరిగిన ప్రమాదాల గురించి రిషబ్ స్పందించారు. 'దేవుడి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే సినిమా పూర్తైంది. ఈ సినిమా కోసం టీమ్ అంతా మూడు నెలలు నిరంతరం పని చేసింది. విశ్రాంతి కూడా తీసుకోలేదు. ప్రతిఒక్కరూ దీన్ని వారి సొంత సినిమాగా భావించారు. ఎన్నో సవాళ్లు ఎదురైనా మేం వాటిని అధిగమించగలిగాం. సెట్లో ఎన్నో ప్రమాదాలు జరిగాయి. నేనైతే నాలుగుసార్లు చావునుంచి బయటపడ్డాను' అన్నారు. ఈ సినిమా ప్రారంభంలో చిత్రబృందంలోని వారంతా కొన్ని ప్రతిజ్ఞలు చేశారంటూ షేర్ అయిన పోస్టర్లపై రిషబ్‌శెట్టి స్పందించారు. అవన్నీ ఫేక్ అన్నారు. "కాంతార చాప్టర్-1' టీంలోని వారు ధూమపానం, మద్యపానం, మాంసాహారానికి దూరంగా ఉన్నారని, ఈమేరకు వాళ్లు ప్రతిజ్ఞ చేసినట్టు కొన్ని వార్తలు వచ్చాయి. నేను ప్రొడక్షన్ వారిని అడిగితే అలాంటిదేం లేదన్నారు. ఆ పోస్టర్లు అన్నీ ఫేక్. ఉద్దేశపూర్వకంగా అలాంటివి సృష్టించారంతే. వాటితో మా టీంకు ఎలాంటి సంబంధం లేదు" అని రిషబ్ తెలిపారు. 'కాంతార చాప్టర్-1'లో రిషబ్‌శెట్టి సరసన రుక్మిణి వసంత్ నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో ఆమె రాణి పాత్రలో ఆకట్టుకున్నారు. "నా కెరీర్ ప్రారంభదశలోనే ఇలాంటి గొప్ప ప్రాజెక్టులో అవకాశం రావడం ఆనందంగా ఉంది. టీమ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. రిషబ్ గొప్ప నటుడు. కొన్ని సన్నివేశాల్లో ఆయన నటన చూసి ఆశ్చర్యపోయాను. ఈ సినిమా నా ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చింది. నా జీవితాన్ని మార్చేసింది" అని రుక్మిణి ఎమోషనల్ అయ్యారు.

# రికార్డుల వేటకు రెడీ..



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్‌కి ఒక్క సరైన సినిమా పడితే.. దాని తాలూకా యుఫోరియా ఎలా ఉంటుందో నేడు విడుదలయ్యే చిత్రం "ఓజి" ఒక ఎగ్జాంపుల్. భారీ హైప్‌ని సెట్ చేసుకున్న సినిమా గ్రాండ్‌గా రిలీజ్‌కి రాబోతుండగా.. సినిమా కోసం చూస్తున్న ఫ్యాన్స్‌కి లేటెస్ట్ ట్రైలర్ మంచి ఫీస్ట్ ఇచ్చింది. ఇక దీనికి ముందే వరల్డ్ వైడ్‌గా ఓజి చిత్రం రికార్డు బుకింగ్స్ మొదలు పెట్టుకోగా.. లేటెస్ట్‌గా ఈ బుకింగ్స్‌తోనే ఆల్రెడీ ఓజి రూ.50 కోట్ల మార్క్ దగ్గరకి వచ్చేసినట్టు ట్రేడ్ సర్కిల్స్‌లో టాక్ నడుస్తుంది. యూఎస్ సహా ఇతర దేశాలు ఇంకా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్స్, ఇతర బుకింగ్స్ కలిపి ఈ మార్క్‌కి రీచైందట. ఇక ఫుల్ ఫ్లెడ్జ్‌డ్‌గా అయితే ఓజి రికార్డు బ్రేకింగ్ ఓపెనింగ్స్ సొంతం చేసుకుంటుందని చెప్పొచ్చు. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తే.. సుజీత్ దర్శకత్వం వహించాడు. అలాగే డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ చిత్రాన్ని నిర్మించింది. నెక్స్ట్ లెవెల్ హైప్‌ని సొంతం చేసుకున్న సినిమా రికార్డుల వేట షురూ చేయడానికి రిలీజ్‌కి ముందు ఓ పవర్‌ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. కటానా పట్టుకొని ఓజాస్ సృష్టించిన రక్తపాతంలో పవర్‌స్టార్ బీస్ట్ మోడ్‌లో కనిపిస్తున్నాడు. యాక్షన్ సీక్వెన్స్ ఊహించని లెవెల్లో ఉంటాయని చెప్పదగ్గ పోస్టర్ ఇది.

# 'వైబ్'నిచ్చిన మిరాయ్

తేజ సజ్జ, రితికా నాయక్ జోడీగా దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన సూపర్ హిట్ చిత్రమే "మిరాయ్". భారీ వసూళ్లతో అదరగొట్టిన సినిమా -ఇప్పటికే థియేటర్లను అల్లల్లాడించింది. తేజ సజ్జ కెరీర్‌లో మరో హయ్యెస్ట్ గ్రాసర్‌గా నిలిచిన సినిమా ఇది. కాని -రిలీజ్‌రోజు



ఆడియెన్స్‌ని కొంచెం డిజప్పాయింట్ చేసిన సినిమా కూడా. ఎందుకంటే రిలీజ్‌కి ముందు సూపర్ హిట్టయిన చార్ట్ బస్టర్ సాంగ్ 'వైబ్ ఉంది బేబీ' పాట సినిమాలో వినిపించలేదు. దీనితో చాలామంది ఈ సాంగ్‌పరంగా నిరాశ చెందారు. కానీ ఫైనల్‌గా డిమాండ్ మేరకు సాంగ్ నేటినుంచి థియేటర్స్‌లో కలిపి ప్రదర్శిస్తున్నారట. సో మిరాయ్‌లో ఈ సాంగ్ కోసం ఎదురు చూసినవారికి ఇది గుడ్ న్యూస్ అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి గౌర హరి సంగీతం అందించగా మంచు మనోజ్ పవర్ఫుల్ రోల్‌లో నటించాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని నిర్మించింది.

# ఆ వాల్మీకి.. ఫేక్ వీడియో



ఏది నిజం? ఏది అబద్ధం? అర్థంకాకుండా చేస్తోంది ఏఐ. తాజాగా బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్షయ్ కుమార్‌కు సంబంధించిన ఓ సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై ఆయన స్వయంగా స్పందించారు. ఆ ట్రైలర్‌ను నమ్మొద్దంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "నేను మహర్షి వాల్మీకి పాత్రలో సినిమా చేస్తున్నట్టు వార్తలు వచ్చాయి. ఈమేరకు ట్రైలర్ కూడా యూట్యూబ్‌లో వైరల్‌గా మారింది. అది ఏఐతో చేసిన ఫేక్ వీడియో. అలాంటి వాటిని నమ్మకండి. అన్నిటికంటే దారుణమైన విషయం ఏంటంటే.. కొన్ని వార్తా ఛానల్స్ కూడా ఆ వీడియోలు నిజమనుకొని ఆ ప్రాజెక్ట్ గురించి వార్తలు రాసేశారు. కనీసం రాసేముందు అవి నిజమా, మార్ఫింగ్ చేసినవా? అని చూసుకోలేదు. ప్రస్తుతం ఏఐ వీడియోలు తప్పుదోవ పట్టిస్తున్నాయి. నిజమైన వాటికంటే అవే ఎక్కువ వేగంగా వైరల్ అవుతున్నాయి. దీన్ని అందరూ గమనించాలని అభ్యర్థిస్తున్నాను. ఏదైనా సమాచారాన్ని షేర్ చేసే ముందు దాన్ని పరిశీలించాలని కోరుతున్నా. వాస్తవాన్ని మాత్రమే ప్రజలకు అందించాలని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నా" అని ఎక్స్ వేదికగా అక్షయ్ పోస్ట్ పెట్టారు. తాజాగా అక్షయ్ 'జాలీ ఎల్ఎల్బీ 3'తో పలకరించారు. సినీప్రియుల్ని విశేషంగా ఆకట్టుకున్న 'జాలీ ఎల్ఎల్‌బీ ఫ్రాంచైజీలో వచ్చిన మూడో చిత్రమిది. ఈ కోర్టురూం డ్రామాకు సుభాశ్ కపూర్ దర్శకత్వం వహించగా అక్షయకుమార్, అర్షద్ వార్షి ప్రధాన పాత్రల్లో నటించారు.

# రౌడీ సినిమాలో రాజశేఖర్



విజయ్ దేవరకొండ ఇటీవల గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో 'కింగ్డమ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఐతే, ఇప్పుడు విజయ్ చేతిలో మరో రెండు సినిమాలున్నాయి. వాటిలో రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ఒకటి. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే మొదలైంది. ఇక ఈ సినిమాతోపాటు యువ దర్శకుడు రవికిరణ్ కోలా తెరకెక్కించనున్న 'రౌడీ జనార్దన' సినిమా కూడా పట్టాలెక్కేందుకు రెడీ అవుతుంది. స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు నిర్మిస్తున్న సినిమా అక్టోబరునుంచి షూటింగ్ మొదలు కానున్నట్టు తెలుస్తోంది. అయితే, తాజాగా ఈ సినిమాలో నటించే ప్రతినాయకుడి పాత్ర గురించి ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ తెలుస్తోంది. సీనియర్ హీరో రాజశేఖర్ ఈ సినిమాలో విజయ్ దేవరకొండకు విలన్‌గా కనువిందు చేయనున్నట్టు టాక్. పైగా సినిమాలో ఆయన పాత్ర చాలా శక్తివంతంగా ఉంటుందట. అలాగే, రాజశేఖర్ లుక్ కూడా మునుపెన్నడూ చూడని రీతిలో ఉంటుందట. ఇప్పటికే లుక్ టెస్ట్ కూడా పూర్తయినట్టు తెలుస్తోంది. ఈ సినిమా కథ గ్రామీణ నేపథ్యంలో సాగనుంది. ఇక ఈ సినిమాలో విజయ్‌కు జోడీగా కీర్తిసురేశ్ నటించనుంది.

# బేబీ బంప్‌తో కత్రినా..



బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కైఫ్, విక్కీ కౌశల్.. తల్లిదండ్రులు అవుతున్నామన్న శుభవార్త చెబుతూ ఫొటో పంచుకున్నారు. వారి జీవితంలో అత్యంత అందమైన దశకు స్వాగతం పలుకుతున్నట్టు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కొత్త అధ్యాయం ప్రారంభం కానుందంటూ కత్రినా బేబీ బంప్‌తో ఉన్న ఫొటోను పంచుకున్నారు. దీంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కొన్నేళ్ల ప్రేమ ప్రయాణం అనంతరం కత్రినా కైఫ్ విక్కీ కౌశల్ 2021లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. అప్పటి నుంచి కత్రినా తల్లి కానున్నట్టు ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. ఆమె వదులుగా ఉండే దుస్తులు ధరించిన ప్రతిసారీ సోషల్ మీడియాలో ఈ వార్తపై ప్రచారం జరిగేది. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అంటూ ఈ జంట పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఇప్పుడు వారు అధికారికంగా ఈ శుభవార్త పంచుకోవడంతో అభిమానులు, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు.